వెన్నెల వేసవి
రూ॥60/-
పేజీలు:54




నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్),
హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(ఆబిడ్స్),హిమాయత్‌నగర్,
బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్
హన్మకొండ.

www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★★★

ఈళవ ఓట్లపై అందరి కన్ను
**కేరళలో అన్ని వర్గాలు ఎల్‌డిఎఫ్‌కే మొగ్గు**

**యూరియా దిగుమతికి కేంద్రం కసరత్తు**

05

సంపుటి 09, సంచిక: 127 | మంగళవారం | 07-04-2026 | ఖమ్మం | Published from: Khammam, Hyderabad, Karimnagar, Mahabubnagar | పేజీలు: 12+8 | వెల రూ. 5.00

# ఆరేళ్ళ... ఐదు కుటుంబాలు

'భారతదేశంలో అసమానతలు సామాన్యుడు ఊహించలేని, అంచనా వేయలేని స్థాయికి చేరుకున్నాయి. మన దేశంలో బిలియనీర్ల(శతకోటీశ్వర్ల) సంఖ్య 1991లో ఒకే ఒక్క వ్యక్తి నుండి 2025 నాటికి 358 మందికి పైగా పెరిగింది. వీరు జాతీయ సంపద (జిడిపి)లో 40 శాతం కంటే ఎక్కువ భాగాన్ని నియంత్రిస్తున్నారు.

- 400 శాతం పెరిగిన ఐదు కుటుంబాల సంపద
- 625 శాతం పెరుగుదలతో అగ్రగామిగా అదానీ
- 153 శాతంతో తరువాతి స్థానంలో అంబానీ
- అదే రీతిలో పెరిగిన సావిత్రి, జిందాల్, సునీల్ మిత్తల్, శివ నాడార్‌ల సంపద

- 2019-2025 మధ్యకాలంలో లెక్కలు వెల్లడించిన సిఎఫ్‌ఎ, 'ట్యాక్స్ ది టాప్' సంస్థలు
- 1,688 మందిపై సంపద పన్ను విధిస్తే ఏటా రూ.10.63 లక్షల కోట్లు
- దాంతో అందరికీ ఉచిత వైద్యం, వృద్ధాప్య పెన్షన్ నెలకు రూ.12వేలు
- పదవ తరగతి విద్యార్థులకు ఉచిత ల్యాప్‌టాప్‌లు

**న్యూఢిల్లీ :**భారతదేశంలో పెరుగుతోన్న సంపద అసమానతలకు సంబంధించి కొన్ని ఆశ్చర్యకరమైన వాస్తవాలను 'వెల్త్ ట్రాకర్ ఇండియా 2026' అనే ఇటీవల విడుదలైన నివేదిక వెల్లడించింది. 2019 నుండి 2025 మధ్యకాలంలో అత్యంత సంపన్నమైన 5 ధనిక కుటుంబాలు తమ సంపదను 400 శాతం మేరకు పెంచుకున్నాయి. ఆ కుటుంబాలలో ముఖేశ్ అంబానీ, గౌతమ్ అదానీలతో పాటు సావిత్రి జిందాల్, సునీల్ మిత్తల్, శివ్ నాడార్‌ల కుటుంబాలు ఉన్నాయి. 2019-24 నాటికి సంపదలో దిగువ 50 శాతం జనాభా వాటా 6.4 శాతం వద్ద స్తంభించిపోయింది. ఇదే కాలంలో అంబానీ సంపద 153 శాతం పెరగగా, అదానీ సంపద ఏకంగా 625 శాతానికి ఎగబాకింది. సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ అకౌంటబిలిటీ, 'టాక్స్ ది టాప్ క్యాంపెయిన్' అనే ప్రచారోద్యమ సంస్థ ప్రచురించిన ఈ నివేదిక ప్రకారం తరువాయి 2లో



## భారీగా పెరిగిన గృహ రుణాలు

సాధారణ భారతీయులు రుణాలు తీసుకోవడంతో, ఇదే కాలంలో గృహ రుణాలు (హౌజ్ హోల్డ్ డెట్) కూడా భారీగా పెరిగాయని గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఈ రుణాలలో అధిక భాగం ఉత్పాదక ప్రయోజనాల కోసం గానీ లేదా ఆస్తులను కొనుగోలు చేయడానికి గానీ కాకుండా, కేవలం దైనందిన జీవన అవసరాలను తీర్చుకోవడానికి మాత్రమే తీసుకున్నారని ఈ నివేదిక సూచిస్తోంది. గృహ రుణాల మొత్తం 2019-20లో రూ.69.9 లక్షల కోట్ల నుండి 2024-25 నాటికి రూ.136.6 లక్షల కోట్లకు పెరిగింది. అంటే కేవలం ఐదేళ్ల కాలంలోనే ఇది దాదాపు రెట్టింపు అయ్యింది.

## వారిపై పన్ను వేస్తే ఏటా రూ.10.63 లక్షల కోట్లు..

రూ.1000 కోట్లకు పైగా సంపద కలిగిన 1,688 అత్యంత ధనిక కుటుంబాలపై 2 శాతం నుంచి 6శాతం వృద్ధిక్రమానుగత సంపద పన్ను, మూడింట ఒక వంతు వారసత్వ పన్ను విధించడం ద్వారా ప్రజలపై ఏటా రూ.10.63 లక్షల కోట్లు ఖర్చు చేయడానికి సరిపడా నిధులను సమకూర్చుకోవచ్చని ఆ నివేదిక వివరించింది. అందులో సంపద పన్ను కింద రూ. 4.67 లక్షల కోట్లు, వారసత్వ పన్ను కింద రూ.2.77 లక్షల కోట్లు, ఈ మొత్తం ఖర్చు చేయడం ద్వారా కింద స్థాయిలో నగదు పంపిణీ జరిగి 15 శాతం వివిధ పన్నుల రూపంలో సమకూరే మొత్తం కలిపితే రూ.10.63 లక్షల కోట్లు అవుతాయని నివేదిక వివరించింది. ఈ నిధులతో జిడిపిలో 1 శాతం వరకు ఆరోగ్య వ్యయాన్ని తక్షణమే పెంచడం, జిడిపిలో 1 శాతం తరువాయి 2లో

# 45 రోజులు కాల్పుల విరమణ యత్నాలు ?

- ప్రతిపాదనలు పరిశీలిస్తున్న అమెరికా-ఇరాన్
- పాక్ సూత్రధారిగా టర్కీ, ఈజిప్టులతో మధ్యవర్తిత్వ ప్రతిపాదన
- దూతలతో జె.డి.వాన్స్ ముమ్మర సంప్రదింపులు
- తాత్కాలిక సంధిని తోసిపుచ్చిన ఇరాన్



**ఇస్లామాబాద్:** పశ్చిమాసియా పరిస్థితులు ప్రపంచ యుద్ధానికి చేరువ అవుతున్న దశలో ఆకస్మికంగా పరిణామాల్లో మార్పులు చోటుచేసుకుంటున్నాయి. పాకిస్థాన్,టర్కీ,ఈజిప్టు మధ్యవర్తి దేశాలు కొనసాగిస్తున్న ప్రయత్నాల్లో భాగంగా 45 రోజుల కాల్పుల విరమణ ప్రతిపాదనలు తెరమీదకు వచ్చాయి. ఒకవైపు యుద్ధం కొనసాగుతుంటే మరోవైపు ట్రంప్ ఈ విధంగా మళ్ళీ శాంతి ప్రణాళిక ఆట కొనసాగిస్తున్నారు. ఈ కాల్పుల విరమణ ప్రతిపాదనలను అమెరికా-ఇరాన్‌లకు పంపించారని, వారు పరిశీస్తున్నట్లు రాయిటర్స్ న్యూస్ ఏజన్సీ, యాక్సియస్‌లు ప్రకటించాయి. 45 రోజులు కాల్పుల విరమణ, హోర్ముజ్ అంశాలు ఈ ప్రతిపాదనల్లో ఉన్నాయన్నది ప్రధాన సమాచారం. రాయిటర్స్ సమాచారం ప్రకారం ఈ యుద్ధం ముగించేందుకు ప్రతిపాదనలు తయారు చేయడంలో పాకిస్థాన్ కీలకపాత్ర వహిస్తోంది. గతంలో అమెరికా ప్రతిపాదించిన 15 అంశాలకు, ఈ ప్రతిపాదనలకు దగ్గర పోలికలున్నాయన్న అంశం బయటకు పొక్కింది. పాకిస్థాన్, టర్కీ, ఈజిప్టు దేశాలు ఈ మధ్యవర్తిత్వంలో భాగం పంచుకున్నాయి. ఐతే తాత్కాలిక సంధి మార్గాలను ఇరాన్ తోసిపుచ్చినప్పటికీ మధ్యవర్తి దేశాలు చేసిన ప్రతిపాదనలను ఇరాన్ నాయకత్వగణం నిశితంగా పరిశీస్తోంది. మరోవైపు అసలు అమెరికా కాల్పుల విరమణకు సిద్ధంగా ఉందా? అనే సందేహాలు కూడా ఇరాన్ వైపు నుండి వ్యక్తం అయినట్లు సమాచారం. హోర్ముజ్ జలసంధిని గడువులోపు తెరవకపోతే మంగళవారం ఉదయం నాటికి ఇరాన్‌లోని కీలక వ్యవస్థలపై ఘోరమైన దాడులు చేస్తామని, నరకం చూస్తారని ట్రంప్ తీవ్ర హెచ్చరికలు చేసిన తర్వాత దాడులు మొదలు కాకముందే ఈ మధ్యవర్తిత్వ చర్చల ప్రతిపాదనల అంశం తెరమీదకు రావడం విశేషం. ఈ విధంగా శాంతి ప్రతిపాదనలు చేయడం ఇదే మొదటిసారి కాదు. పాకిస్థాన్ మధ్యవర్తిగా మార్చి 24వ తేదీన 15 అంశాల శాంతి ప్రణాళికను ట్రంప్ ఇరాన్‌కు పంపించారని వార్తలు వచ్చాయి. అదేసమయంలో ఇరాన్ కొత్త నాయకత్వం చర్చలు కోరుకుటోందని, చర్చలు ముమ్మరంగా ముందుకు సాగుతున్నాయని, ఒక ఒప్పందానికి చేరువలో ఉన్నామని ట్రంప్ ప్రకటించారు. ఈ వార్తలను ఇరాన్ పదే పదే తిరస్కరించింది. అవన్నీ బూటకపు వార్తలుగా కొట్టిపారేసింది. కీలకమైన అణుస్థావరాలను ధ్వంసంచేయాలని, పశ్చిమాసియాలో ఉగ్రవాద సంస్థలను పెంచిపోషించకూడదని, వారికి నిధులు ఇవ్వకూడదని, హోర్ముజ్‌ను తెరవాలని, అందుకు ప్రతిగా ఇరాన్‌పై అమెరికా ఆంక్షలు ఎత్తివేస్తుందని ఈ 15 అంశాలలో ఉన్నట్లు వార్తలు వచ్చాయి. ట్రంప్ ఇప్పటికే మూడు విడతలుగా మొత్తం 16 రోజులు ఇరాన్‌కు గడువు ఇచ్చారు. ఇదే తుది విడత హెచ్చరిక అని బెదిరించారు. ఇరాన్‌ను లొంగదీసేయత్నం చేశారు. ఆ తర్వాత మార్చి 31న చైనా-పాకిస్థాన్ కలిసి ఐదు అంశాల ప్రణాళికను తెరమీదకు తెచ్చాయి. ఈ చర్చల గేమ్ మధ్య గల్ఫ్ దేశాలు ఇరాన్ చేతల్లో, దాడుల్లో ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయాయి. మరోవైపు ఇప్పుడు మంగళవారం తాజా అమెరికా ఉపాధ్యక్షుడు జెడి.వాన్స్ కూడా దూతలతో ముమ్మరంగా సంప్రదింపులు తరువాయి 2లో

## సైకిల్‌పై ఎవరెస్ట్ బేస్ క్యాంప్

**భారతీయ వనిత సరికొత్త రికార్డు !**

**న్యూఢిల్లీ:** కృషి, పట్టుదల, అచంచలమైన ఆత్మవిశ్వాసం, అంకిత భావం ఉంటే ఎలాంటి లక్ష్యాన్నైనా సాధించవచ్చు అని ఓ మహిళ నిరూపించింది. పురుషులకు తాము ఏమాత్రం తీసిపోమని రుజువు చేసింది ఉత్తర ప్రదేశ్‌కు చెందిన దివ్య సింగ్. ఖాఠ్మండు నుంచి ఎవరెస్ట్ బేస్ క్యాంప్ వరకు 14 రోజుల్లో సైకిల్‌పై ప్రయాణించి సరికొత్త రికార్డు సృష్టించింది. ఈ ఘనత సాధించిన తొలి భారతీయ మహిళగా ఆమె చరిత్ర సృష్టించింది. దివ్య సింగ్ సాధించిన ఈ స్ఫూర్తిదాయకమైన ఘనతకు యావత్ దేశ ప్రజల నుంచి ప్రశంసలు లభించాయి. దివ్య సింగ్... నేపాల్ రాజధాని ఖాఠ్మండు నుంచి ఎవరెస్ట్ బేస్ క్యాంప్ వరకూ సైకిల్‌పై ప్రయాణించింది. కేవలం 14 రోజుల్లో ఆమె ఈ లక్ష్యాన్ని చేరుకుంది. గడ్డకట్టే చలి, నిటారుగా ఉండే భూభాగం, తక్కువ ఆక్సిజన్ స్థాయిలను ఎదుర్కొంటూ... ఆమె రోజూ గంటల తరబడి తరువాయి 12లో







# ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు త్వరలోనే శంకుస్థాపన

- జిల్లాను పారిశ్రామికంగా, పర్యాటకంగా అభివృద్ధి చేస్తాం
- వేలాది ఎకరాల్లో దేశంలోనే అతిపెద్ద పారిశ్రామికవాడను మంజూరు చేస్తాం
- ప్రతిపక్ష ఎమ్మెల్యేలను శత్రువులుగా చూసే ప్రభుత్వం మాది కాదు
- 'పిప్పిరి' బహిరంగసభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటన

ప్రజాపక్షం/ఆదిలాబాద్/బాసర

గత ప్రభుత్వం తుమ్మిడిహట్టి ప్రాజెక్టును పక్కనపెట్టి ఆదిలాబాద్ జిల్లాకు తీవ్ర అన్యాయం చేసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ సర్కారు తుమ్మిడిహట్టి ప్రాజెక్టును నిర్మించి జిల్లాలో గోదావరి నీళ్లు పారిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు త్వరలోనే శంకుస్థాపన చేస్తామని వెల్లడించారు. ఈ జిల్లాను పారిశ్రామికంగా, పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. త్వరలోనే ఆదిలాబాద్‌కు యూనివర్సిటీ మంజూరు చేసి శంకుస్థాపన చేస్తామని రేవంత్ రెడ్డి వెల్లడించారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలో ఉన్నటువంటి ఆలయాలన్నింటిని అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. ఆదిలాబాద్ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి శంకుస్థాపన చేసిన రేవంత్ రెడ్డి పిప్పిరిలో నిర్వహించిన బహిరంగ సభలో తరువాయి 2లో

# భారత్‌ను చీకట్లో ఉంచారు

**'డేటా సార్వభౌమత్వం'పై ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ విమర్శలు**



**న్యూఢిల్లీ :** భారతదేశ డేటా సార్వభౌమత్వంపై కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ ఆందోళన వ్యక్తంచేశారు. ప్రపంచ టెక్నాలజీ పోటీలో దేశం ముందుండాలని, కానీ దానికి బదులుగా తన డేటాకు ఎలా రక్షణ కల్పిస్తారనే దానిపై దేశానికి స్పష్టత లేకపోవడం శోచనీయమన్నారు. భారతదేశపు డేటా దాని ప్రజలకు సంబంధించినదని, ఆర్థిక వ్యవస్థలో ఎఐని నిర్మించడం, కంపెనీలను వృద్ధి చేయడం, ఉద్యోగాలను సృష్టించడం వంటివి భారతదేశపు అతిపెద్ద బలాలలో ఒకటిగా నిలవగలదని సోమవారం లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ అన్నారు. అమెరికాతో ఇటీవల కుదిరిన వాణిజ్య ఒప్పందం గురించి ఇటీవల తాను ప్రభుత్వాన్ని కొన్ని ముఖ్యమైన ప్రశ్నలు అడిగానన్నారు. అమెరికాతో అడ్డంకులు తగ్గించడం అంటే మన డేటాకు ఏమిటి అర్థం అని రాహుల్‌గాంధీ ప్రశ్నించారు. మన ఆరోగ్య డేటా, ఆర్థిక డేటా, ప్రభుత్వ డేటా బేస్‌లు భారతదేశంలోనే ఉంటాయా? మన సొంత ఎఐని నిర్మించుకోవడానికి, డేటా ఇక్కడ నిల్వ చేయమని విదేశీ కంపెనీలను భారతదేశం ఇప్పటికి కోరగలదా? రాహుల్‌గాంధీ తన వాట్సాప్ చానెల్‌లో ఒక పోస్ట్‌లో పేర్కొన్నారు. మన డేటా సార్వభౌమత్వం, ఆరోగ్యడేటా, ఎఐ, స్థానిక డేటా నిల్వపై అడిగిన ప్రతీ ప్రశ్నకూ ఒకేరకమైన సమాధానం లభిస్తుందని, ఫ్రేమ్ వర్క్, బ్యాలెన్స్ అటానమీ పెద్ద పెద్ద పదాలు కానీ, నిర్దిష్టత ఏమీ లేదని పూర్వ కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ అన్నారు. ప్రభుత్వం చర్చల ద్వారా దేనిని వదులుకుంటుందో దేశానికి చెప్పడానికి నిరాకరిస్తోందని ఆయన ఆరోపించారు. 'మనం ప్రపంచ టెక్నాలజీ పోటీలో ముందుండాలి కానీ, దానికి బదులుగా మనం భారతదేశ డేటాకు ఎలా రక్షణ కల్పిస్తారనే విషయంలో ప్రజలను చీకట్లో ఉంచారు' అని రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తంచేశారు. దేశ డేటా విషయంలో ప్రజలకు పారదర్శకత, జవాబుదారీతనం తరువాయి 12లో

**తండ్రీకొడుకుల లాకప్‌డెత్ కేసు**

# 9 మంది పోలీసులకు ఉరిశిక్ష



**మధురై :** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 2020 నాటి సత్తాంకుళం తండ్రీకొడుకుల లాకప్ డెత్ కేసులో మధురైలోని ఒకటో అదనపు జిల్లా సెషన్స్ కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఈ కేసులో దోషులుగా తేల్చి 9 మంది పోలీసులకు మరణశిక్ష (డబుల్ డెత్ సెంటెన్స్) విధించింది. తమిళనాడు తూత్తుకుడి జిల్లా సత్తాంకుళంలో ఉండే జయరాజ్, అతని కుమారుడు బెనిక్స్ స్థానికంగా ఓ మొబైల్ షాపు నడుపుతుండేవారు. అయితే కొవిడ్19 లాక్‌డౌన్ నిబంధనలను ఉల్లంఘించి షాపు తెరిచారనే ఆరోపణలో 2020 జూన్ 19న సత్తాంకుళం పోలీసులు వారిద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. ఆ సమయంలో తన తండ్రిని పోలీసులు కొడుతుండటంతో బెనిక్స్ అడ్డుకున్నాడు. దీంతో అతడిని కూడా అరెస్టు చేశారు. అనంతరం ఇద్దరినీ రాత్రంతా పోలీసులు చిత్రహింసలకు గురిచేశారు. మరుసటి రోజు ఉదయం ఒక పారిశుద్ధ్య కార్మికుడితో రక్తాన్ని శుభ్రం చేయించి ఆధారాలను ధ్వంసం చేసే ప్రయత్నం చేశారు. ఆ తరువాత తండ్రీకొడుకులపై 5 సెక్షన్ల కింద కేసులు నమోదు చేసిన పోలీసులు, వారిద్దరినీ కోర్టులో హాజరుపరిచి కోవిల్‌పట్టి సబ్‌జైలుకు తరలించారు. అయితే అంతకు ముందు పోలీసులు తీవ్రంగా కొట్టడంతో తండ్రీకొడుకులు జూన్ 23న కేవలం కొన్ని గంటల వ్యవధిలోనే మరణించారు. పోలీసు కస్టడీలో ఈ మరణాలు సంభవించడంతో సత్తాంకుళం ప్రాంతంలో తీవ్ర తరువాయి 12లో

భూ సేకరణ అవార్డు వచ్చేవరకూ...

# రైతులను ఖాళీ చేయించొద్దు

**హైకోర్టు తాత్కాలిక ఆదేశాలు**



ప్రజాపక్షం/హైదరాబాద్

రంగారెడ్డి జిల్లాలో ప్రతిపాదిత గ్రీన్ ఫీల్ రేడియల్ రహదారి నిర్మాణానికి సంబంధించిన భూసేకరణ విషయంలో హైకోర్టు రైతులకు ఉపశమనం కల్పించింది. అమన్‌గల్ ప్రాంతంలో మీర్‌ఖాన్‌పేట ఔటర్ రింగు రోడ్ నుంచి రీజినల్ రింగు రోడ్ వరకు చేపట్టనున్న పనుల కోసం భూములు స్వాధీనం చేసుకునే ప్రక్రియలో అవార్డు ప్రకటించే దశ వచ్చే వరకు భూయజమానులను ఖాళీ చేయించరాదని కోర్టు స్పష్టం చేసింది. కోర్టును ఆశ్రయించిన 30 మంది రైతులకు చెందిన 61 ఎకరాల భూమిపై ఈ ఆదేశాలు వర్తిస్తాయని తెలిపింది. యాచారం, కడ్తాల్, అమన్‌గల్ మండలాల్లోని పలు గ్రామాల్లో మొత్తం 554.34 ఎకరాల భూసేకరణకు జారీ చేసిన నోటిఫికేషన్‌లను సవాలు చేస్తూ అన్నేపు జంగయ్యతో పాటు మరికొందరు పిటిషన్ దాఖలు చేశారు. విచారణలో పిటిషనర్ల తరఫు న్యాయవాది భూసేకరణ చట్ట ప్రక్రియలను పాటించలేదని, అభ్యంతరాలను తరువాయి 2లో



విమర్శనాత్మక ఆలోచనలకు ఆస్కారం లేకుండా

# జెఎన్‌యుపై దాడి

- జెఎన్‌యు ఉపాధ్యాయ సంఘం ప్రజా విచారణలో వెల్లడి
- నివేదికను విడుదల చేసిన డి.రాజా, అమ్రారామ్

**న్యూఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీలోని ప్రతిష్టాత్మక జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో పరిస్థితులపై ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది భాగస్వామ్యంతో కూడిన ప్రజా విచారణకు సంబంధించి జెన్‌యు టీచర్స్ అసోసియేషన్ రూపొందించిన సమగ్ర నివేదికను సిపిఐ ప్రధాన కార్యదర్శి డి. రాజా, సిపిఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యుడు, తరువాయి 2లో

## అమెరికా–ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ ఇంటెలిజెన్స్ ప్రధానాధిపతి మృతి



**టెహ్రాన్:** అమెరికా–ఇజ్రాయెల్ సోమవారం ఉదయం చేసిన దాడుల్లో ఇరాన్ ఇంటెలిజెన్స్ విభాగం ప్రధానాధిపతి మజిద్ ఖదెమి మరణించారు. ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్ (ఐఆర్‌జిసి) సోమవారం ఇరాన్ ప్రభుత్వటీవీకి ఈ సమాచారాన్ని తెలియజేసింది. మజిద్‌ను లక్ష్యంగా చేసుకుని వారు దాడులు చేశారని ఐఆర్‌జిసి పేర్కొంది. తగిన ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరించింది. ఐదే బ్రిటన్ ప్రధాన స్రవంతి మీడియా ఈ విషయంపై ఇజ్రాయెల్ రక్షణ దళాధికారులను ప్రశ్నించగా, ఈ విషయాన్ని తాము తనిఖీ చేస్తున్నామని చెప్పారు. 2025 జూన్ 15 వ తేదీన 12 రోజులపాటు ఇరాన్‌పై ఇజ్రాయెల్ చేసిన దాడుల్లో ఆనాటి ఇరాన్ ఇంటెలిజెన్స్ విభాగం ప్రధానాధిపతి మహ్మద్ ఖదెమి హతుడయ్యారు. ఆయన స్థానంలో మజిద్ ఖదెమి ప్రధానాధిపతిగా బాధ్యతలు తీసుకున్నారు. ఈ ఏడాది జనవరిలో ఇరాన్‌లో జరిగిన అల్లర్లలో విదేశీ పాత్ర ఉందని మజిద్ ఖదెమి ఆరోపించారు. ప్రధానంగా అల్లర్లలో మరణాల సంఖ్య విపరీతంగా పెరిగిపోవడానికి విదేశీ గూఢచారిశక్తులే ప్రధాన కారణమని, వారి జోక్యం ఉందని ఆయన ఆరోపించారు. ఒక పథకం ప్రకారం వీధుల్లో హత్యలకు ట్రంప్ ఆజ్యం పోశారని ఆయన తప్పుపట్టారు. ఇజ్రాయెలీ సైబర్ వార్‌ఫేర్, ఇంటెలిజెన్స్ యూనిట్ 8200 సహా దాదాపు 10కి పైగా విదేశీ గూఢచారిశక్తులు ఈ అల్లర్లకు ఆజ్యం పోసేందుకు భాగం పంచుకున్నాయని ఖదెమి ఆనాడు చెప్పారు. జనవరిలో ప్రభుత్వం తీసుకున్న అణచివేత చర్యల్లో ఏడువేలమంది మరణించారని అమెరికా మానవ హక్కుల సంఘం ప్రకటించింది.

# భూమితో బంధం తెగి 40 నిమిషాలు చీకట్లో...

## చంద్రుడి వెనుకభాగంవైపు వ్యోమగాములు * గరిష్ఠదూరం వెళ్ళి రికార్డు సృష్టించిన 'ఆ



**కెన్నడీస్పేస్ సెంటర్:** ప్రతిష్ఠాత్మకమైన 'ఓరియన్ స్పేస్ హ్యూమన్ క్యాప్స్యూల్' సోమవారం అధికారికంగా చంద్రుడి కక్ష్యలోకి ప్రవేశించింది. 1972 తర్వాత మొదటిసారి మళ్ళీ వ్యోమగాములు చంద్రుడికక్ష్యలోకి వెళ్ళి చరిత్ర సృష్టించారు. చంద్రుడిచుట్టూ పరిభ్రమించే క్రమంలో హ్యూమన్ క్యాప్స్యూల్ చంద్రుడి వెనుకభాగంవైపు వెళుతుంది. ఆ సమయంలో దాదాపు 40 నిమిషాల సేపు భూతల కేంద్రంతో హ్యూమన్ క్యాప్స్యూల్‌కు సంబంధాలు తెగిపోతాయి. 53 సంవత్సరాల క్రితం కూడా అపోలో–11 వ్యోమగాములు చంద్రుడి కక్ష్యలోకి వెళ్ళినప్పుడు కూడా భూతల కేంద్రం నుండి సిగ్నల్స్‌ను కోల్పోయి భయంకరమైన ఒంటరితనాన్ని అనుభవించారు. చంద్రుడి వెనుక నుండి వారు బయటకు వచ్చిన తర్వాతే మళ్ళీ సంబంధాల పునరుద్ధరణ జరుగుతుంది. చంద్రుడు అడ్డంగా ఉండటంవల్ల వ్యోమగాములు ప్రయాణించే నౌకకు, భూమి మీద ఉన్న కేంద్రానికి మధ్య రేడియో, లేజర్ సంకేతాలు అందుకోవడం సాధ్యం కాదు. ఈ 40 నిమిషాల సేపూ నలుగురు వ్యోమగాములూ మానవ ప్రపంచంతో సంబంధాలు కోల్పోయి, గాంధాంధకారంలో ఎవరి మనోభావాలకు అనుగుణంగా వారు తమ తమ అంతరంగాలలోకి ప్రవేశించి నిశ్చల ఏకాంతవాసం గడుపుతారు. వ్యోమగాములు భూమ్మీదకు తిరిగి వచ్చాక ఆ క్షణాలలో వారి అనుభవాలు ఎలా ఉన్నాయో మానవ ప్రపంచం పుంఖాను పుంఖాలుగా సమాచారాన్ని తెలుసుకుంటుంది. రాబోయే కాలంలో చంద్రుడి నుండి భూమ్మీదకు మానవాళి రాకపోకలతోపాటు చంద్రుడి మీద నుండి అంగారక గ్రహం మీదకు ప్రయోగాలు చేయడానికి భవిష్యత్ ప్రణాళికలను నాసా రూపొందించింది. ఇందులో భాగంగా ఆర్టెమిస్–2 ప్రయోగం చేశారు.మానవ చరిత్రలో వ్యోమగాములు ఇప్పటివరకూ భూమికి ఇంతదూరంగా వ్యోమగాములు ప్రయాణించి వెళ్ళలేదని, ఇప్పటివరకూ అత్యంత గరిష్ఠ దూరానికి వెళ్ళిన రికార్డును నలుగురు వ్యోమగాములు సాధించారని నాసా ప్రకటించింది. కాకపోతే భూగోళం గతంలో ఎన్నడూలేనంత చిన్న పరిమాణంలో ఉండటాన్ని తాము చూస్తున్నామని వ్యోమగాములు తమ అనుభవాలను భూతల కేంద్రంతో పంచుకుంటున్నారు. హ్యూస్టన్‌లో ఉన్న భూతలకేంద్రంతో నలుగురు వ్యోమగాములు ఎప్పటికప్పుడు అందుబాటులోనే ఉంటూ తమ తమ అనుభవాలు పంచుకుంటున్నారు. వ్యోమగాములు ముందుకు వెళ్ళేకొద్దీ వారికి కనిపించే అద్దంలో భూగోళం మరింత చిన్నదిగా మారిపోతున్నప్పటికీ కూడా వారు భూతలకేంద్రంతో సంబంధాలు కొనసాగిస్తున్నారు.

**మేం వచ్చేలోపు ప్రపంచం ఏకం కావాలి: గ్రోవర్**

మేం నలుగురం భూమి మీదకు తిరిగి వచ్చేలోపు ఘర్షణాత్మకమైన ప్రపంచం ఏకం కావాలని కోరుకుంటున్నానని ఆర్టెమిస్–2 ద్వారా వెళ్ళి ఓరియన్ స్పేస్ క్యాప్స్యూల్‌లో చంద్ర ప్రదక్షిణ చేసిన ఆర్టెమిస్ పైలెట్ విక్టర్ గ్రోవర్ ఆశాభావం వ్యక్తం చేశారు.''మేం చంద్రుడి వెనుకభాగంవైపు వెళ్ళినప్పుడు యావత్ మానవ ప్రపంచంతో, భూగోళంతో సంబంధాలు కోల్పోతాం, గాంధాధకారంలో కూరుకుపోతాం, భూగోళంమీద మానవాళి మేం తిరిగి వచ్చేలోపు ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి'' అని అంతరిక్షంలోకి వెళ్ళేముందుగా బిబిసికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో గ్రోవర్ చెప్పారు. మేం తిరిగి వచ్చేలోపు మీ సద్బుద్ధులను ఆవిష్కరించండి అని ఆయన అన్నారు.



అటు పశ్చిమాసియాలో, ఇటు యూరప్‌లో ఘర్షణలు చెలరేగుతున్నాయి, మరోవైపు ఆఫ్రికా దేశాలలో అంతర్గత సంఘర్షణలు, కుట్రలు,కూహకాలు, నరవధ కొనసాగుతున్నాయి. సంపద, ప్రకృతి వనరుల స్వాధీనం కోసం ఈ ఘర్షణలన్నీ వెచ్చటి వెలుగులో జరుగుతుంటే, ఆ నలుగురు వ్యోమగాములు మాత్రం గాంధాంధకారంలో మానవ ప్రపంచానికి ఇప్పటివరకూ తెలియని చంద్రుడి మరో పార్శ్వాన్ని తాకిచూసి సరికొత్త నిజాలను ఆవిష్కరించేందుకు వెళ్ళారు. ఘర్షణలు, యుద్ధాలు,హింసతో కూడిన భూగోళంతో వ్యోమగాములు కొద్ది నిమిషాలు సంబంధాలు కోల్పోయి భౌతిక దేహాలతో, సజీవంగా గాంధాంధకారంలో ఒక అలౌకిక ప్రపంచంలోకి ప్రవేశించి, ఎంత చెప్పినా లిఖితపూర్వకంగా కూడా ఆవిష్కరింపసాధ్యంకాని మానసిక అనుభవాలను సంపాదించారు.

# హోర్ముజ్ ఇక ఎప్పటికీ అమెరికాకు దక్కదు

## ఇరాన్ నావికాదళం ప్రకటన

**టెహ్రాన్:** హోర్ముజ్ జలసంధి ఇక ఎప్పటికీ అమెరికాకు దక్కదని ఇరాన్ నావికాదళం స్పష్టం చేసింది. ఈ మేర కు నావికాదళాధిపతులను ఉటంకిస్తూ ఇ రాన్ ప్రభుత్వ బ్రాడ్‌కాస్టర్ ప్రెస్‌టివి ఒక ప్రకటనలో పేర్కొంది. ఇక దీనిని ఎ వ్వరూ మార్చలేరని స్పష్టం చేసింది. హోర్ముజ్ జలసంధిని దాటాలంటే టోల్ వసూళ్ళు చేస్తామని కూ డా ఇరాన్ గతంలో ప్రకటించింది. దీనికి ఇరాన్ పార్లమెంటు ఒక తీర్మానం చేయాల్సి ఉంటుంది. ఈ విషయంపై పార్లమెంటు చర్చిస్తుందని కూడా వార్తలు ఇంతకుముందే వెలువడ్డాయి. ఐతే అలీ ఖమేనీ కుమారుడు, కొత్త రాజ్యాధినేత మొజ్తాబా ఖమేనీ పూర్తిగా బహిరంగ జీవితంలోకి వచ్చాక మొదటి చర్చల్లో ఈ వసూళ్ళ తీర్మానాలు ఉంటాయని భావిస్తున్నారు. ఇరాన్ ప్రజలపైన, విద్యుత్ వ్యవస్థలపైన, ఇంధన వ్యవస్థలపైనా అమెరికా చెప్పినవిధంగా దాడులు చేస్తే అతి ఘోరమైన విధ్వంసాన్ని చవిచూస్తారని కూ డా ఇరాన్ తన తాజా హెచ్చరికల్లో ప్రకటించింది. యుద్ధం తమకు అనుకూల ంగా ముగుస్తుందని కూడా ప్రకటించింది. అమెరి కా,ఇజ్రాయెల్ నౌకలపై తీవ్ర ఆంక్షలు అమలు చేస్తామ ని కూడా ప్రకటించింది. కాగా అదే సమయంలో ఇరాన్ విదేశీమంత్రిత్వశాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయీ మాట్లాడుతూ, యుద్ధ నేరాలకు పాల్పడతామని హెచ్చరికలు చేయడం, చర్చల ప్రతిపాదనలు చేయడం వంటి రెండు అంశాలకు ఎంత మాత్రం పొంతన లేదని అన్నారు. ఇరాన్‌కు కొన్ని జాతీయ ప్రయోజనాలు ఉన్నాయని, ఈ ప్రయోజనాలకు అనుగుణంగా తాము స్పందించి ఎప్పుడో తాము తమ అంశాలను తెలియజేశామన్నారు. ఇరాన్ తన జాతీయ ప్రయోజనాలను పణంగా పెట్టబోదన్నారు. అమెరికా ఇంతకుముందు ప్రతిపాదించిన 15 అంశాల



ప్రణాళికను ''అతి..'' గా ఆయన అభివర్ణించారు. ఇరాన్ తన చట్టబద్ధమైన డిమాండ్లను చెప్పడానికి వెనుకాడదు, అలాగని దానిని రాజీ మార్గంగా భావించకూడదు, ఇరాన్ వాదన తన ఆత్మవిశ్వాసానికి ప్రతీక అని చెప్పారు.

**శాంతియత్నాలపై వ్యాఖ్యకు పాకిస్థాన్ తిరస్కృతి**

ఇరాన్–అమెరికా మధ్య శాంతి యత్నాలపై వ్యాఖ్యానించేందుకు పాకిస్థాన్ విదేశీమంత్రిత్వశాఖ కార్యాలయం సోమవారం తిరస్కరించింది. శాంతి చర్చలకు పాకిస్థాన్ ఒక చర్చల చట్రాన్ని త యారు చేసిందని, 45 రోజుల కాల్పుల విరమణ ప్రతిపాదన ము ందుకు తెచ్చిందని విస్తారంగా వస్తున్న వార్తలపై స్పందించాలని కోరినప్పుడు పాకిస్థాన్ విదేశీ కార్యాలయ ప్రతినిధి తహిర్ అ ంద్రాబీ ఆ వార్తలను తోసిపుచ్చలేదు. వ్యాఖ్యానించేందుకు తిరస్కరించారు. ఇరాన్,అమెరికా మధ్య శత్రుత్వాలను వదిలిపెట్టేందుకు ఒక ప్రణాళికా ప్రతిపాదనలను రెండు దేశాలకు చేరాయని, ఈ రెండు దేశాలు వాటిని పరిశీలిస్తున్నాయని వార్తలు వెలువడ్డాయి.

# అల్లర్ల అణచివేత చర్యలు

## ఇరాన్‌లో మరొకరికి ఉరిశిక్ష

**టెహ్రాన్:** ఇరాన్‌లో మరొకరికి ఉరిశిక్ష విధించారు. రెండు రోజుల క్రితమే ఇద్దరిని ఇరాన్ ప్రభుత్వం ఉరితీసింది. అలీ ఫాతిమ్ అనేక వ్యక్తి సైనిక నియంత్రణ ప్రదేశంలోకి చొరబడ్డాడన్న ఆరోపణలపై అరెస్టు చేసి ఉరితీసినట్లు ఐఆర్‌జిసి తస్నిమ్ న్యూస్ ఏజన్సీ ప్రకటించింది. కుర్దిష్ ఉగ్రవాదుల ద్వారా ఇరాన్‌లో అల్లరి మూకలకు భారీ సంఖ్యలో తుపాకులను ట్రంప్ పంపించారని ఐఆర్‌జిసి పేర్కొంది. ఇరాన్‌లో యుద్ధం మొదలైన తర్వాత ఇప్పటివరకూ 14 మంది రాజకీయ ఖైదీలను ఇరాన్ ఉరితీసింది. దేశంలో అల్లర్లు చెలరేగకుండా ప్రదర్శకులను నియంత్రించేందుకు తీసుకునే చర్యల్లో భాగంగా ఇరాన్ పాలకులు ఈ ఉరిశిక్షలు అమలు చేస్తున్నారని పాశ్చాత్యమీడియా చెబుతోంది. దేశంలో ప్రభుత్వాన్ని కూల్చివేసేందుకు అమెరికా–ఇజ్రాయెల్ కుట్ర చేశాయని ఇరాన్ ప్రభుత్వం ఇప్పటికే విమర్శిస్తోంది. ఫిబ్రవరి 28న ఇరాన్‌పై ప్రత్యక్ష యుద్ధం ప్రారంభమైన తర్వాత ఇరాన్‌లో ప్రజలు జనరేషన్ జెడ్ తరహాలో ఉద్యమిస్తారని, ప్రభుత్వాన్ని కూల్చివేస్తారని ట్రంప్–నెతన్యాహూ ప్రగాఢంగా వాంఛించారు. కానీ అణచివేత చర్యల కారణంగా ప్రజలు వీధుల్లోకి రావడం లేదు. ప్రభుత్వాన్ని కూల్చివేయాలని ట్రంప్,నెతన్యాహూ ఇప్పటికే అనేకసార్లు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఇరాన్ ప్రజలకు పిలుపు ఇచ్చారు. కానీ యుద్ధం మొదలైన తర్వాత దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాలలో నుండి ఇరాన్ రోజువారీ లక్ష్యాల ప్రాతిపదికపై వేలాదిమంది అరెస్టులు చేస్తూ వస్తోంది. ప్రతిపక్ష మీడియా, ఫారిన్ ఇంటెలిజెన్స్ సేవలపైనా ఇరాన్ ఉక్కుపాదం మోపింది. ఈ ఏడాది జనవరినెలలో ఉద్యమించిన తరహాలో దేశంలో ఎక్కడా తిరుగుబాటు లక్షణాలు, వ్యతిరేక వాతావరణం కనిపించడంలేదు. ఒక్క జనవరిలోనే 7000 మందిని ప్రభుత్వం కాల్చి చంపింది. మరో 53,000 మందిని అరెస్టు చేసి జైలులో బంధించింది. దేశంలో భయంకరమైన అణచివేత చర్యల కారణంగానే ప్రజలు వీధుల్లోకి రావడంలేదని మీడియా అంచనా వేసింది.

## దాడి (మొదటి పేజీ తరువాయి)

ఎంపి అమ్రా రామ్‌తో కలిసి విడుదల చేశారు. జెఎన్‌యుటిఎ అధ్యక్షుడు సయ్యద్ అక్తర్ హుస్సేన్, కార్యదర్శి అవినాష్ కుమార్, కోశాధికారి కాళీ చిట్టి బాబు, విద్యావేత్త ల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమానికి జెఎన్‌యుటిఎ ఉపాధ్యక్షుడు అజయ్ గుడవర్తి అధ్యక్షత వహించారు. ప్రముఖ మేధావి, జెఎన్‌యుటిఎ ప్రజా విచారణ జ్యూరీ సభ్యుడు ఎస్.ఎన్. సాహు హాజరై, నివేదికలోని ముఖ్యాంశాలను చదివి వినిపించారు. నిరంతర నిధుల కోతలు, శిథిలమవుతున్న మౌలిక సదుపాయాలు, కుల, లింగ ప్రాతిపదికన వివక్షను వ్యవస్థీకృతంగా పటిష్టం చేయడాన్ని ఎత్తి చూపుతూ, ఈ నివేదిక ఒక లోతైన, తీవ్రమవుతున్న సంక్షోభాన్ని బహిర్గతం చేసింది. ఇది కేవలం పరిపాలనా వైఫల్యం కాదని, ప్రభుత్వ విద్య పట్ల బిజెపికి ఉన్న వ్యతిరేకతతో ఉద్దేశపూర్వకంగా రూపొందించిన రాజకీయ దిశానిర్దేశమని ఈ నివేదిక స్పష్టం చేసింది. నియామకాలు, పదోన్నతులలో జాప్యం, ఏకపక్ష జోక్యాలు, వివక్షాపూరిత పద్ధతుల ద్వారా విమర్శనాత్మక స్వరాలను అణచివేయడానికి సంస్థాగత ప్రక్రియలను దుర్వినియోగం చేస్తున్నారు. జెఎన్‌యు వంటి విశ్వవిద్యాలయాలను వాటి ప్రజాస్వామ్య, సమ్మిళిత స్వభావం నుండి దూరం చేస్తున్నారు. జెఎన్‌యుపై జరిగిన దాడి, ప్రభుత్వ సంస్థలను బలహీనపరిచి, విమర్శనాత్మక ఆలోచనలకు ఆస్కారం లేకుండా చేసే ఒక విస్తృత ప్రయత్నాన్ని ప్రతిబింబిస్తుందని నివేదిక పేర్కొంది.

## ఖాళీ చేయించొద్దు (మొదటి పేజీ తరువాయి)

పరిగణనలోకి తీసుకోలేదని వాదించారు. భూయజమానులకు వినికిడి అవకాశం ఇవ్వకుండా చర్యలు తీసుకున్నారని తెలిపారు. ప్రభుత్వ తరఫున అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ మొత్తం భూసేకరణలో కొంత భాగంపైనే వివాదం ఉందని, కొంత భూమికి ఇప్పటికే పరిహారం చెల్లించినట్లు పేర్కొన్నారు. పరిహారం చెల్లించిన తరువాతే స్వాధీనం చేపడతామని హామీ ఇచ్చారు. ఈ వాదనలు పరిశీలించిన జస్టిస్ ఎన్.వి. శ్రవణ్‌కుమార్ పరిహారం చెల్లించే వరకు భూముల నుంచి రైతులను పంపకూడదని తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేశారు. పూర్తి వివరాలతో కౌంటర్లు సమర్పించాలని ప్రభుత్వానికి సూచిస్తూ విచారణను జూన్ 8కు వాయిదా వేశారు.

## విరమణ యత్నాలు? (మొదటి పేజీ తరువాయి)

జరుపుతున్నట్లు బలమైన వార్తలు వెలువడ్డాయి. పశ్చిమాసియాలో ము ఖ్యంగా ఇరాన్‌పై యుద్ధానికి మొదటినుండీ జె.డి. వాన్స్ విముఖంగా ఉన్నారని వార్తలు వచ్చాయి. రోజువారీ యుద్ధ వార్తల్లో ఆయన ఊసు ఎక్కడా లే దు. ఆయనను ఒక ప్రత్యామ్నాయంగా అమెరికా నాయకత్వం ఇలాంటి సమయంకోసమే సిద్ధంగా ఉంచింది. గతంలో పుంఖాను పుంఖాలుగా వెలువడిన వార్తల ప్రకారం, ఇరాన్ నాయకత్వం తరపున పార్లమెంటు స్పీకర్ ఘాలిబాఫ్ కూడా వాన్స్ తరహాలోనే తెరమీదకు వచ్చే అవకాశాలు ఉంటాయి. ఈ పరిస్థితుల్లో పాకిస్థాన్, టర్కీ,ఈజిప్టు దేశాలు తెరవెనుక వదలకుండాతమ ప్రయత్నాలు కొనసాగించినట్లు తాజా పరిణామాలతో వెల్లడైంది. పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితి ఏర్పడగానే చైనా కూ డా స్వతంత్రంగా ఒక ప్రత్యేక దూతను యుద్ధ విరమణ చర్చల ప్రక్రియ కోసం పశ్చిమాసియాకు పం పింది. ఈ నేపథ్యంలో కొద్దిరోజుల క్రితం చైనాతో కూడా పాకిస్థాన్ ముమ్మరంగా సంభాషణలు చే సింది. ఇస్లామాబాద్‌లో విదేశీ వ్యవహారాల మం త్రులు (పాకిస్థాన్,టర్కీ,ఈజిప్టు, సౌదీఅరేబియా) తలపెట్టిన సమావేశం అర్థాంతరంగా ఆగిపోయింది. అంతర్జాతీయ వేదికపై విశ్వసనీయత లేని పాకిస్థాన్ క్రియాశీల నాయకత్వపాత్రను ఇరాన్ రెండు రోజుల క్రితం (ఏప్రిల్ 4) నిర్ద్వంద్వంగా తోసిపుచ్చింది. ఇరాన్ నాయకత్వానికి చైనాపై పూర్తి విశ్వాసం ఉండటంవల్ల అంతకుముందు పాకిస్థాన్ ఉప ప్రధానమంత్రి, విదేశీమంత్రి ఇషాక్ దార్, ప్రాంతీయ పరిణామాలపై చర్చించేందుకు ఏప్రిల్ రెండో తేదీన చైనాలో ఒకరోజు పర్యటన జరిపారు. చైనా విదేశీవ్యవహారాలమంత్రి వాంగ్ యీతో సంభాషణల సందర్భంగా టర్కీ,ఈజిప్టు,సౌదీ అరేబియా విదేశీవ్యవహారాల మంత్రులతో గతంలో చర్చల సారాంశాన్ని కూడా వాంగ్‌తో పంచుకున్నారు. తర్వాత వారిద్దరూ హోర్ముజ్‌లో సాఫీగా నౌకల రాకపోకలకు, గల్ఫ్ ప్రాంతంలో శాంతి,స్థిరత్వ సాధనకు వీలుగా ఐదు అంశాల ప్రణాళికను ముందుకు తెచ్చారు. తక్షణం యుద్ధ విరమణ, వీలైనంత త్వరగా శాంతి చర్చలు ప్రారంభించడం, సేనలు వెనక్కు మళ్ళడం,సైనికేతర లక్ష్యాల భద్రత, నౌకల భద్రతలను నిర్దేశించడం, ఐక్యరాజ్యసమితి ఛార్టర్‌ను కాపాడటం వంటివన్నీ ఉన్నాయి.

యుద్ధం వ్యాప్తి చెందకుండా గరిష్ఠ యత్నా లు చేయాలని, యుద్ధ ప్రభావిత ప్రాంతాలకు మానవతా సహాయం చేయాలని పాకిస్థాన్– చైనా ఇంతకుముందు పిలుపు ఇచ్చాయి. ఇరాన్, గల్ఫ్ దేశాల సార్వభౌమత్వం, జాతీయ స్వాతంత్ర్యం,భద్రలను కాపాడాలని పిలుపు ఇచ్చాయి. పౌరులు,సైనికేతర లక్ష్యాలపై దాడులు ఆపాలని, అంతర్జాతీయ మానవతా చట్టాన్ని (ఐహెచ్‌ఎల్) పూర్తిగా పాటించాలని, ఇంధనం,ఉప్పునీటి శుద్ధి, అణు విద్యుత్ మౌలిక సదుపాయాలు వంటి శాంతియుత అణు మౌలిక సదుపాయాలపై దాడులు ఆపాలని పాకిస్థాన్–చైనా ఇంతకుముందు పిలుపు ఇచ్చాయి.

## ఐదు కుటుంబాలు (మొదటి పేజీ తరువాయి)

భారతదేశంలో అసమానతలు సామాన్యుడు ఊహించలేని, అంచనా వేయలేని స్థాయికి చేరుకున్నాయి. మన దేశంలో బిలియనీర్ల(శతకోటీశ్వర్ల) సంఖ్య 1991లో ఒకే ఒక్క వ్యక్తి నుండి 2025 నాటికి 358 మందికి పైగా పెరిగింది. వీరు జాతీయ సంపద (జిడిపి)లో 40 శాతం కంటే ఎక్కువ భాగాన్ని నియంత్రిస్తున్నారు. హురున్ సంస్థ ప్రకటించిన ధనికుల జాబితా ప్రకారం భారతదేశంలో 1,688 మంది వ్యక్తులు రూ.1,000 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ నికర సంపదను కలిగి ఉన్నారు. వారి సంపద మొత్తం కలిపి లెక్కిస్తే రూ.166 లక్షల కోట్లను దాటింది, ఇది భారత దేశ జిడిపి(స్థూల జాతీయోత్పత్తి)లో దాదాపు 50 శాతానికి సమానం! ఈ నివేదిక ప్రకారం, రూ. 1000 కోట్లకు పైగా నికర ఆస్తి కలిగిన వ్యక్తుల సంఖ్య 2019 నుండి 77 శాతం పెరిగింది.

**అంబానీ, అదానీలపై 2 శాతం పన్ను వేస్తే...**

2019 నుండి 2025 వరకు ముఖేష్ అంబానీ సంపదపై కేవలం 2 శాతం సంపద పన్ను విధించి ఉంటే, ఆ నిధులతో 10వ తరగతి విద్యార్థులందరికీ మూడేళ్ళ పాటు ఉచితంగా ల్యాప్‌టాప్‌లు అందించడానికి సరిపడా వనరులు సమకూరి ఉండేవి. అంతే కాకుండా రెండు సంవత్సరాల పాటు సార్వత్రిక ప్రసూతి హక్కు కింది 2.85 కోట్ల మంది మహిళలకు రూ.18,000 ఆర్థిక సహాయం అందించేందుకు ఏటా అవసరమయ్యే సుమారు రూ.51,300 కోట్లు సమకూరేవి. ఇదే కాలంలో అదానీ సంపదపై 2 శాతం పన్ను విధించడం ద్వారా దేశం మొత్తానికి రెండు పూర్తి సంవత్సరాల ప్రాథమిక ఆరోగ్య సంరక్షణకు నిధులు సమకూర్చవచ్చు లేదా 87 కోట్ల ఉచిత ఎల్‌పిజి సిలిండర్లను అందించవచ్చని నివేదిక పేర్కొంది. లేదంటే కలుషిత గాలి కారణంగా ఎక్కువగా ప్రభావితమైన దాదాపు 8 కోట్ల కుటుంబాలకు ఉచితంగా ఎయిర్ ప్యూరిఫైయర్లను అందించవచ్చు. సావిత్రి జిందాల్‌పై ఇలాంటి పన్ను విధించడం ద్వారా దాదాపు ఒక దశాబ్దం పాటు ఎస్‌టి ప్రీమెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లకు నిధులు సమకూర్చవచ్చు. ప్రత్యామ్నాయంగా, పాఠశాలలో విద్యార్థినుల అభ్యసన నాణ్యతను పెంచడానికి 2.5 కోట్ల మంది బాలికా విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పునఅందించవచ్చు.

**సంపద పన్నును తక్షణ అవసరం**

సంపద కేంద్రీకరణను ఎదుర్కోవాలనే భారతదేశ రాజ్యాంగ బాధ్యతల నుండి మనం మరింత దూరమవుతున్నప్పటికీ, భారతదేశంలోని విధాన వర్గాలలో ఇటువంటి చర్చలు కొరవడడం ఆందోళనకరమని సిఎఫ్‌ఎ పేర్కొంది. మరోవైపు సంపద వికేంద్రీకరణకు విరుద్ధంగా 2016లో సంపద పన్నును రద్దు చేశారు.సంపద అసమానతపై వెలువడిన కొత్త పరిశోధనల నేపథ్యంలో, అత్యంత సంపన్నులకు, పేదలకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించేందుకు, సంక్షేమ చర్యల ద్వారా పౌరుల ప్రాథమిక అవసరాలను తీర్చేందుకు సంపద పన్నును అమలు చేయాలని సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ అకౌంటబిలిటీ , 'టాక్స్ ది టాప్ క్యాంపెయిన్' డిమాండ్ చేస్తోంది.

# త్వరలోనే శంకుస్థాపన

(మొదటి పేజీ తరువాయి)

ప్రసంగించారు. ఆదిలాబాద్ జిల్లా ప్రజలు అమాయకులే కాదు, నిరంకుశత్వంపై పోరాడినటువంటి వీరులు, కుమురంభీం లాంటి ఆదివాసీ వీరులు నిజాం నిరంకుశత్వంపై పోరాటం చేశారని రేవంత్ రెడ్డి అన్నారు. ఆదిలాబాద్ జిల్వాకు ఆధునిక విద్య, వైద్యం లాంటి సదుపాయాలు ఇంకా దక్కలేదని వివరించారు. ఎన్నో ఒత్తిళ్లు, బెదిరింపులు తట్టుకుని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పోరాడారని సిఎం తెలిపారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలను శత్రువులుగా చూసే ప్రభుత్వం తమది కాదని వివరించారు. గతంలో సిఎం వస్తుంటే ప్రతిపక్ష నేతలను అరెస్టులు, గృహనిర్బంధాలు చేశారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే లు లేకపోయినప్పటికీ, అన్ని నియోజకవర్గాలకు నిధులు ఇస్తున్నామని చెప్పారు. అభివృద్ధి పనుల కార్యక్రమానికి విపక్ష ఎమ్మెల్యేలను కూడా పిలిచామన్నారు. బిఆర్‌ఎస్, బిజెపి నేతలు తమకు రాజకీయ ప్రత్యర్థులు మాత్రమే తప్ప శత్రువులు కాదని తెలిపారు. 'జూన్ రెండో తేదీలోగా ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవానికి శిలాఫలకం వేసే బాధ్యతను మేమంతా తీసుకుంటాం. ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగానే కాకుండా, ఒక పారిశ్రామిక కేంద్రంగా మారుస్తాం. ఆదిలాబాద్ ప్రాంతంలో వేలాది ఎకరాల్లో దేశంలోనే అతిపెద్ద పారిశ్రామికవాడను మంజూరుచేసి ఇక్కడ ఉండే ఆదివాసీ బిడ్డలకు, చదువుకున్న యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఇప్పించేందుకు కృషిచేస్తున్నా రు. ఇందుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ వేగంగా సాగుతోంది. ఆదిలాబాద్‌కు యూనివర్సిటీ ఇవ్వడమే కాకుండా, ప్రారంభోత్సవ కార్యక్రమానికి త్వరలోనే నేను వస్తా' అని సిఎం ప్రకటించారు.



**మండలాలు, జిల్లాల హద్దులు మార్చేది అప్పుడే :** 2029 వరకు జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల హద్దులు మార్చవద్దని కేంద్రం చెప్పిందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కేంద్రం ఆంక్షలు ఎత్తివేయగానే ప్రజల ఆకాంక్షల మేరకు హద్దులు మారుస్తామని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం ఇప్పటికే రూ.5,400 కోట్లను పేదల ఖాతాల్లో జమచేశామన్న ఆయన సన్నబియ్యంతో పేదల కడుపు నింపాలనే ఆలోచన గత పాలకులకు వచ్చిందా? అని ప్రశ్నించారు. రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం ఇస్తున్న రాష్ట్రం దేశంలో మరొకటి లేదని అన్నారు. యువత మత్తుబాట వదిలి మైదానాల బాట పట్టాలని ప్రయత్నం చేస్తున్నట్లుగా తెలిపారు. ఆదాయం పెంచాలి, పేదలకు పంచాలి అనే ఆశయంతో తమ ప్రభుత్వం పని చేస్తోందని రేవంత్‌రెడ్డి అన్నారు. బాసర ఆలయం అభివృద్ధికి రూ.220 కోట్లు మంజూరు చేశామని ఆయన పేర్కొన్నారు. దేశంలోనే గొప్ప సరస్వతి ఆలయంగా బాసరను అభివృద్ధి చేస్తామన్నారు. గూడెం సత్యనారాయణ ఆలయాన్ని కూడా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యేలు అనిల్ జాదవ్, పాయల్ శంకర్, రామారావు పటేల్, మహేశ్వర్‌రెడ్డి, వెడ్మ బొజ్జుపటేల్, నాయకులు ప్రేంసాగర్‌రావు, కంది శ్రీనివాస్‌రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**బాసర ఆలయానికి మహర్దశ :** నిర్మల్ జిల్లా బాసరలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన సాగింది. ఆయన కుటుంబంతో కలిసి బాసరలోని శ్రీజ్ఞాన సరస్వతీ దేవి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు, ఆలయ అధికారులు సిఎంకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా సిఎం దంపతులు తమ మనవడు రియాన్ష్‌కు అక్షరాభ్యాసం చేయించారు. బాసర ఆలయ విస్తరణ అభివృద్ధి పనులకు భూమిపూజ చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి, కొండా సురేఖ, టిపిసిసి చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ ఎంపి వేం నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

**మాస్టర్ ప్లాన్‌ను రూపొందించిన అధికారులు :** బాసరలోని జ్ఞాన



సరస్వతి దేవాలయ విస్తరణ పనులను చేసేందుకు అధికారులు రూ.225 కోట్లతో మాస్టర్‌ప్లాన్ రూపొందించారు. ఈ ప్లాన్‌లో ఆలయ పునరాభివృద్ధి నమూనాలోని ఒక భాగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదివారమే విడుదల చేసింది. బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి గర్భాలయం, అర్ధ మండపం, రాజ గోపురం, ఇతర గోపురాలు, మాడ వీధులు, కోనేరు, ఉత్తర ద్వారాల అభివృద్ధి నిర్మాణాలకు సంబంధించి అనుమతులను శృంగేరి పీఠం నుంచి తీసుకున్నారు. వారి సూచనలకు అనుగుణంగా ఆలయ అభివృద్ధి కోసం మాస్టర్ ప్లాన్‌ను అధికారులు రూపొందించారు. ప్రస్తుతం 2 వేల చదరపు అడుగుల్లో ఉన్న గర్భాలయం, అర్ధ మండపాన్ని 5 వేల చదరపు అడుగులకు విస్తరించనున్నారు. ఉత్తరం వైపు 9 అంతస్తుల రాజగోపురం, మిగిలిన మూడు దిక్కుల్లో 7 అంతంస్తుల గోపురాలు, 33 అడుగుల వెడల్పుతో నాలుగు దిక్కుల మాడ వీధులు, ఉత్తర ద్వారాలను అభివృద్ధి చేయనున్నారు.

**గోదావరి పుష్కరాల నాటికి పూర్తి కావాలి : సిఎం ఆదేశం..** వచ్చే ఏడాది రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని,ఈ లోపే ప్రధాన అభివృద్ధి పనులన్నీ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టమైన గడువు విధించారు.''పుష్కరాల నాటికి బాసరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదు. ఆలయ పనుల్లో నాణ్యతతో పాటు వేగం స్థాయి పర్యవేక్షణకోసం ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని దేవాదాయ శాఖకు సూచించారు.అనంతరం అమ్మవారిని దర్శించుకున్న ముఖ్యమంత్రి దంపతులకు వేద పండితులు ఆశీర్వచనాలు అందజేస్తూ, రేవంత్‌రెడ్డి హయాంలో నే అమ్మవారికి ఇలాంటి గొప్ప సేవలు అందడం శుభపరిణామమని కొనియాడారు.

## రూ.10.63 లక్షల కోట్లు..

(మొదటి పేజీ తరువాయి)

విద్యా వ్యయాన్ని పెంచడం, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నెలకు రూ.200 మాత్రమే పొందుతున్న వృద్ధులందరికీ నెలకురూ.12,000 పింఛను అందించడం, ఇతర సంక్షేమ చర్యలు అందించడం సాధ్యమవుతుందని నివేదిక పేర్కొంది. సంక్షేమంపై పెట్టుబడులను పెంచడానికి వనరులు అందుబాటులో లేవన్న ప్రభుత్వ వాదనను ఈ పరిశోధనలు బట్టబయలు చేస్తున్నాయి. ప్రభుత్వం కార్పొరేట్‌లకు పన్నులు తగ్గిస్తున్నప్పటికీ, కష్టపడి పని చేసే వ్యక్తులు పెద్ద కార్పొరేట్‌ల కంటే ఎక్కువ పన్నులు చెల్లించ డం అత్యంత ఆందోళన కలిగిస్తోంది. దానికి తోడు, గత 11 ఏళ్లలో ప్రభుత్వం ఏకంగా రూ. 19.6లక్షల కోట్ల రుణాలను మాఫీ చేసిందని, సిఎఫ్‌ఎ సంస్థ విడుదల చేసిన పత్రికా ప్రకటనలో పేర్కొంది.



## నల్లమల గిరిప్రసాద్‌కు సిపిఐ నాయకులు నివాళి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** సిపిఐ అగ్ర నాయకులు, జాతీయ మాజీ ఉప ప్రధాన కార్యదర్శి నల్లమల గిరిప్రసాద్ జయంతి సందర్భంగా సోమవారం సిపిఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూంభవన్‌లో ఆయన చిత్రపటానికి సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ.టి.నరసింహ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ కోసం అనేక త్యాగాలు చేసిన నల్లమల గిరిప్రసాద్ ఆశయాల సాధన కోసం ప్రతి కమ్యూనిస్టు కృషి చేయాలన్నారు. గిరిప్రసాద్‌కు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.ఛాయాదేవి, ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర, నెర్లకంటి శ్రీకాంత్, ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ, సిపిఐ హైదరాబాద్ జిల్లా నాయకుడు చెట్టుకింది శ్రీనివాస్ నివాళులర్పించారు.



## బిసి సబ్సిడీ రుణాలు వెంటనే మంజూరు చేయాలి

### రాష్ట్ర బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్‌ని కోరిన విక్రమ్ గౌడ్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో బిసి వర్గాల ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం వెంటనే రూ.5లక్షల సబ్సిడీ రుణాలను మంజూరు చేయాలని బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్‌ను సోమవారం బిసి విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 60 శాతం జనాభా బిసిలదే అని, రాష్ట్ర అభివృద్ధికి ప్రధానంగా కృషి చేస్తున్నది కూడా బిసి వర్గాలేనని అన్నారు. పన్నుల రూపంలో ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చడంలోనూ, రాష్ట్రంలో ప్రజలందరికీ ఉత్పత్తి కులాల ద్వారా సేవ చేసేది కేవలం బిసి కులాలేనని, ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడిచినా, బిసి కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు సరైన విధంగా మంజూరు కాకపోవడం తీవ్ర నిరాశ కలిగించిందని విమర్శించారు. కులవృత్తులే ఆధారంగా బతికే కుటుంబాలకు ఉచిత మోటార్ సైకిళ్ళు ఇచ్చి వారి అభివృద్ధికి తోడ్పడాలని, కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. ఈ పరిస్థితి కొనసాగితే బిసి కుటుంబాలు ఆర్థికంగా వెనుకబడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. బిసి యువత స్వయం ఉపాధి అవకాశాలు పొందేందుకు ఈ రుణాలు కీలకమని, ప్రభుత్వం ఈ విషయంలో ఆలస్యం చేయకుండా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకుడు ఇంద్రం, కిరణ్ పాల్గొన్నారు.

## పూర్తయిన పర్యాటక సదుపాయాలు ప్రజలకు అందుబాటులోకి తేవాలి

### వాణి ప్రసాద్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** పూర్తయినప్పటికీ వినియోగంలో లేని పర్యాటక మౌలిక వసతులను తక్షణమే ప్రజలకు అందుబాటులోకి తేవాలని యువజన అభివృద్ధి, పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎ.వాణి ప్రసాద్ ఆదేశించారు.ఈ మేరకు ఆమె, తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ (టిజిటిడిసి) మేనేజింగ్ డైరెక్టర్ పి. గౌతమితో కలిసి డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంతో పాటు సంజీవయ్య పార్క్‌లోని మ్యూజికల్ ఫౌంటెన్‌ను సమగ్రంగా పరిశీలించారు. పర్యాటక శాఖ, టిజిటిడిసి ఉన్నతాధికారులు కూడా ఈ పరిశీలనలో పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో అభివృద్ధి పనులను సమీక్షించిన వాణి ప్రసాద్, లాన్ ప్రాంతాలను ఆకర్షణీయంగా అభివృద్ధి చేసి సందర్శకులకు మెరుగైన అనుభవం కల్పించాలని సూచించారు. అలాగే ఈ ప్రాంగణాన్ని పర్యాటక, సాంస్కృతిక, ప్రజా కార్యక్రమాలకు వినియోగించే అవకాశాలను పరిశీలించాలని అధికారులకు ఆదేశించారు. తదుపరి సంజీవయ్య పార్క్‌లో మ్యూజికల్ ఫౌంటెన్ ప్రాజెక్టును సమీక్షించిన ఆమె, ఇప్పటికే పూర్తయిన ఈ ప్రాజెక్టు ఇంకా ప్రజలకు అందుబాటులో లేకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. మ్యూజికల్ ఫౌంటెన్‌ను వెంటనే ప్రారంభించి ప్రజలకు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా టిజిటిడిసి ఎండి పి. గౌతమి మాట్లాడుతూ, మ్యూజికల్ ఫౌంటెన్ త్వరలోనే ప్రారంభించడంతో పాటు అంబేద్కర్ విగ్రహ ప్రాంగణ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## నిరంతరం అక్రిడిటేషన్ దరఖాస్తుల ప్రక్రియ

### అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ జారీ

### సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** జర్నలిస్టుల అక్రిడిటేషన్ దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్.ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుల ప్రక్రియపై ఇటీవల మీడియాలో వస్తున్న వార్తలపై జర్నలిస్టులు ఎటువంటి ఆందోళన చెందవద్దని కమిషనర్ స్పష్టం చేశారు. రాష్ట్ర స్థాయిలో ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులను ఈనెల 10వ తేదీన జరిగే రాష్ట్ర స్థాయి అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో స్క్రూటీనీ చేసి అర్హులైన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులను జారీచేయనున్నట్లు తెలిపారు. అర్హులైన జర్నలిస్టులు ఆన్‌లైన్‌లో తమ దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏప్రిల్ నెలలో అక్రడేషన్ జారీ ప్రక్రియ పూర్తిచేయనున్నట్లు కమిషనర్ వెల్లడించారు. జిల్లా స్థాయిలో కూడా ఈనెలలోనే జిల్లా కమిటీల సమావేశాలు ఏర్పాటు చేసి అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్‌లు జారీచేస్తామని, జిల్లాలో జిల్లా స్థాయిలో అర్హులైన జర్నలిస్టులు వెంటనే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు.

### రాష్ట్ర వ్యాప్తంగా ఆహార కల్తీ పదార్థాలపైన

## ఫుడ్ సేఫ్టీ, పోలీస్ శాఖల సమన్వయంతో నిరంతర తనిఖీలు




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్ర వ్యాప్తంగా ఆహార కల్తీ పదార్థాలపైన ఫుడ్ సేఫ్టీ, పోలీస్ శాఖల సమన్వయంతో నిరంతర తనిఖీలు, ఎన్ ఫోర్స్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహిస్తున్నామని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. నాసిరకం, కల్తీ ఆహార పదార్థాలను విక్రయిస్తున్న హోటళ్లు, రెస్టారెంట్లపైన చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నామని, భవిష్యత్తులో తనిఖీలను మరింత విస్తరించి, కఠినంగా వ్యవహరిస్తామని వెల్లడించారు. హైదరాబాద్‌లోని జలవిహార్ నుంచి ఐమ్యాక్స్ పక్కనే ఉన్న హెచ్‌ఎండిఎ మైదానం వరకు సోమవారం 'ఫుడ్ సేఫ్టీ అవేర్‌నెస్' వాక్‌థాన్ నిర్వహించారు. ఈ కార్య క్రమంలో మంత్రి దామోదర రాజనర్సింహ, ఆరోగ్య శాఖ ముఖ్యకార్యదర్శి క్రిస్టినా జడ్ చొంగ్తు, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్, ఫుడ్ సేఫ్టీ కమిషనర్ సంగీత సత్యనారాయణ, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా ప్రజల ఆహార అలవాట్లు, వారి జీవనశైలిలో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయన్నారు. హోటళ్లు, రెస్టారెంట్లలో తినడం, ప్రాసెస్డ్ ఫుడ్ వినియోగం విపరీతంగా పెరగడంతో రాష్ట్రంలో ఫుడ్ ఇండస్ట్రీ కూడా వేగంగా విస్తరించిందని వివరించారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా చిన్న, పెద్ద అన్నీ కలిపి సుమారు 1.41 లక్షల ఆహార వ్యాపార సంస్థలు ఉన్నాయని, ఇందులో దాదాపు 80 శాతం పట్టణ ప్రాంతాల్లోనే ఉన్నాయన్నారు. కొందరు ఆహార పదార్థాలలో కల్తీకి పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఇంకొంతమంది ఆహార పదార్థాలలో నాసిరకమైన నూనెలు, నాణ్యతలేని వస్తువులను ఉపయోగిస్తున్నారన్నారు. పదార్థాలతో ఆహార వస్తువులను ప్రజలకు విక్రయిస్తున్నారని తెలిపారు. కల్తీ, నాసిరకమైన ఆహారం తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంఇ ఆహారంతో జీర్ణకోశ సంబంధిత వ్యాధులు వస్తున్నాయన్నారు. హైదరాబాద్‌తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా నాన్‌కమ్యూనికబుల్ వ్యాధుల భారం పెరిగేందుకు అనారోగ్యకర ఆహార అలవాట్లు ఒక ప్రధాన కారణమని అన్నారు.

## పర్యాటక అభివృద్ధికి సమన్వయ కమిటీ ఏర్పాటు

### సిఎస్ రామకృష్ణ రావు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్రంలో పర్యాటక, సాంస్కృతిక రంగాల అభివృద్ధిని వేగవంతం చేయడానికి విభాగాల మధ్య సమన్వయం అత్యంత కీలకమని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ రావు అన్నారు. ఈ మేరకు సంబంధిత శాఖలతో సమన్వయ కమిటీని త్వరలో ఏర్పాటు చేసి, ప్రాజెక్టుల అమలును పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన ఎ.వాణిప్రసాద్ సోమవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో సిఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పర్యాటకశాఖలో కొనసాగుతున్న కార్యక్రమాలు, ప్రాధాన్యత ప్రాజెక్టులు, భవిష్యత్ కార్యాచరణపై సిఎస్‌కు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా పర్యాటక మౌలిక వసతుల అభివృద్ధి, వారసత్వ, సాంస్కృతిక సంపద ప్రోత్సాహం వంటి అంశాలపై చర్చలు జరిగాయి. ముఖ్య ప్రాజెక్టుల అమలులో సమయపాలనకు ప్రాధాన్యం ఇవ్వాలని సిఎస్ సూచించారు. ఈ సందర్భంగా వాణి ప్రసాద్ మాట్లాడుతూ, అన్ని శాఖలతో సమన్వయంగా పనిచేసి పర్యాటక, సాంస్కృతిక రంగాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నట్లు తెలిపారు.

## రైలు కార్యకలాపాల్లో భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం

### జిఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** జోన్ వ్యాప్తంగా రైలు కార్యకలాపాల నిర్వహణలో భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ అధికారులను ఆదేశించారు. సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో సోమవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన వివిధ శాఖల ప్రధానాధికారులతో కలిసి భద్రతా అంశాలను సవివరంగా పరిశీలించారు. విజయవాడ, గుంతకల్లు, గుంటూరు, సికింద్రాబాద్, హైదరాబాద్, నాందేడ డివిజన్ల డివిజనల్ రైల్వే మేనేజర్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.రైళ్ల రాకపోకలు సజావుగా కొనసాగేందుకు ట్రాక్‌ల నిర్వహణ, నిరంతర పర్యవేక్షణ అత్యవసరమని జీఎం స్పష్టం చేశారు. ట్రాక్ పెట్రోలింగ్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు కీమెన్‌లు, పెట్రోల్‌మెన్‌లకు జీపీఎస్ ట్రాకర్ల వినియోగాన్ని కూడా సమీక్షించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని స్టేషన్లు, ట్రాక్‌ల వద్ద ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భద్రతా పనుల సమయంలో పని ప్రదేశాల్లో రక్షణ చర్యలను కచ్చితంగా పాటించాలని, విభాగాల మధ్య సమన్వయం కీలకమని పునరుద్ఘాటించారురైలు భద్రతలో ఎలాంటి రాజీ లేకుండా చర్యలు కొనసాగించాలని జిఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ స్పష్టం చేశారు.

## భూసార పరిరక్షణతో సుస్థిర వ్యవసాయం

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** భూసారాన్ని పరిరక్షించడం ద్వారానే సుస్థిర వ్యవసాయం సాధ్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. వ్యవసాయ శాఖ, ఇక్రిశాట్ సంయుక్త ఆధ్వర్యంలో ఇక్రిశాట్ ప్రధాన కార్యాలయంలో సాయిల్ హెల్త్ వాలంటీర్ల రెండు రోజుల ప్రత్యేక శిక్షణా కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. కార్యక్రమం ప్రారంభోత్సవంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, నేల ఆరోగ్యం కేవలం పంటలకే పరిమితం కాకుండా పర్యావరణం, మానవ ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. మట్టి ఆరోగ్యాన్ని మెరుగుపరచడాన్ని ప్రతి ఒక్కరూ భాధ్యతగా తీసుకొని పూర్తి క్షేత్రస్థాయిలో అమలు చేసే ఉద్యమంగా మారాల్సిన అవసరముందన్నారు. నేల ఆరోగ్యంగా ఉంటేనే పౌష్టికాహారం, పర్యావరణ సమతుల్యత , మానవ శ్రేయస్సు సాధ్యమవుతుందని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న తెలంగాణ రైజింగ్ విజన్ 2047లో భాగంగా సాగు ఖర్చులను తగ్గిస్తూ రైతుల ఆదాయాన్ని పెంచడం ప్రధాన లక్ష్యమని మంత్రి తుమ్మల తెలిపారు. రైతులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకుని, అధిక మోతాదులో వాడే రసాయన ఎరువులపై ఆధారపడటాన్ని తగ్గించి, సేంద్రియ, శాస్త్రీయ మట్టి నిర్వహణ పద్ధతులను అవలంబించాలని ఆయన పిలుపునిచ్చారు. పిల్లి పెసర, జీలుగ, జనుము, మినుము, పెసర లాంటి లెగ్యూమీనస్ పంటలను వేసుకొని నేల సారాన్ని పెంచుకోవల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. పప్పు ధాన్యాలు, చిరు ధాన్యాలు నూనె గింజల పంటల సాగు విషయంలో ఇక్రిశాట్ ప్రపంచవ్యాప్తంగా కృషి చేస్తోందని, శాస్త్ర విజ్ఞానాన్ని రైతుల దరి చేరవేయడమే లక్ష్యంగా ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతేడాది రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2 లక్షల మట్టి నమూనాలు సేకరించి, పరీక్షలు నిర్వహించి, 100 శాతం రిపోర్టులు ఇవ్వడం జరిగింది. ఈ సంవత్సరంలో 4 లక్షల నమూనాలు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. రైతులు శాస్త్రీయ వ్యవసాయం చేసేలా, సరైన మోతాదులో ఎరువుల వినియోగించేలా, ప్రకృతి వ్యవసాయం, ఆధునిక సాంకేతికతను రైతులకు పరిచయం చేయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ శిక్షణ కార్యక్రమ ప్రారంభోత్సవంలో ఇక్రిశాట్ డైరెక్టర్ జనరల్ డా హిమాన్షు పాఠక్, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డా స్టాన్ఫోర్డ్ బ్లేయిడ్ , అగ్రికల్చర్ సెక్రెటరీ సురేంద్ర మోహన్, ఉద్యాన శాఖ డైరెక్టర్ యాస్మిన్, ఉద్యాన యూనివర్సిటీ ఉప కులపతి డాక్టర్ రాజి రెడ్డి, ఇక్రిశాట్, వ్యవసాయ ఉద్యాన శాఖ అధికారులు పాల్గొన్నారు.

## హరిసింగ్ ఠాకూర్ నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు

### సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ.టి.నరసింహ




**ప్రజాపక్షం/హైదరాబాద్:** సిపిఐ నాయకుడు హరిసింగ్ ఠాకూర్ (90) సోమవారం మృతి చెందారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచారు. సిపిఐ అగ్ర నాయకులు రాజ్‌బహదూర్ గౌర్, బ్రిజ్‌రాణిగౌర్, దంపతుల సంతానమైన హరిసింగ్ ఠాకూర్ చిన్న వయసులోనే తెలంగాణ సాయుధ పోరాటంలో కోరియర్‌గా పనిచేశారు. ఆ తరువాత బ్యాంకు ఉద్యోగంలో చేరినప్పటికీ వ్యక్తిగత జీవిత సౌకర్యాలకన్నా ప్రజా ఉద్యమాలు, వామపక్ష రాజకీయాల పట్ల ఉన్న నిబద్ధతతో ఆ ఉద్యోగాన్ని కూడా వదిలి ప్రజా జీవితాన్ని ఎంచుకున్నారు. తుది శ్వాసవరకు ఆయన కమ్యూనిస్టు పార్టీలన్నీ ఏకంగా కావాలని ఆకాంక్షించారు. కమ్యూనిస్టులు ఒక్కటైతేనే ఈ దేశంలో మతతత్వ, ఫాసిస్టు, రాజ్యాంగ వ్యతిరేక శక్తులను ఎదుర్కొనగలమనే నమ్మకంతో ఆయన చివరి వరకు పనిచేశారు. సిపిఐ నాయకులు హరిసింగ్ ఠాకూర్ మృతి పట్ల సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ.టి.నరసింహ సంతాపాన్ని ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. హరిసింగ్ ఠాకూర్ మరణంతో ఒక నిబద్ధత కలిగిన కమ్యూనిస్టును కోల్పోయామని ఆయన పేర్కొన్నారు. సిపిఐ నాయకులు హరిసింగ్ ఠాకూర్ భౌతికకాయాన్ని ఆప్ రాష్ట్ర నాయకులు దిడ్డి సుధాకర్ సందర్శించి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. హరిసింగ్ మృతితో ఒక రాజకీయ నిబద్ధత, ఉద్యమ పిలుపు, ఐక్యత స్వరం మూగబోయిందని పేర్కొన్నారు. హరిసింగ్ ఠాకూర్‌కు కమ్యూనిస్టు పార్టీ నాయకులు వెంకటస్వామి గౌడ్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు రాకేష్ సింగ్, సురేందర్, సతీష్ తదితరులు నివాళులర్పించారు.



## సమస్యల వలయంలో ఆర్‌టిసి ఉద్యోగులు ఆర్‌టిసి జెఎసి

### ఈ నెల 10న కార్మిక శాఖ కార్యాలయం వద్ద 'కార్మిక గర్జన'

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** టిజిఎస్ ఆర్‌టిసిలో గత 7 సంవత్సరాలుగా కార్మికుల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని, ఎన్నిసార్లు ప్రభుత్వానికి వినతిపత్రాలు ఇచ్చినా స్పందన లేదని ఆర్‌టిసి జెఎసి నాయకులు ఆరోపించారు. ఆర్‌టిసి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం సమ్మెలోకి వెళ్ళడంతో పాటు కార్మికుల ఆవేదనను 'కార్మిక గర్జన' రూపంలో వినిపిస్తామని వారు హెచ్చరించారు. ఆర్‌టిసి జెఎసి అత్యవసర సమావేశం ఎంప్లాయిస్ యూనియన్ కేంద్ర కార్యాలయంలో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా జెఎసి నాయకులు మాట్లాడుతూ ఇప్పటికైనా లేబర్ కమిషనర్ కన్సిలేషన్ ప్రక్రియ ప్రారంభించి, జెఎసి నాయకులతో సమావేశం నిర్వహించడంతో పాటు సమస్యల పరిష్కారం కోసం సహకరించాలని, సోమవారం జెఎసి నాయకత్వం మరొక లేఖ ద్వారా జాయింట్ లేబర్ కమిషనర్ సునీత గోపాల్ దాస్‌ని కోరడం జరిగిందని తెలిపారు. లేనియెడల 10వ తేదీన లేబర్ కమిషనర్ ఆఫీస్‌ను ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.
కార్మికుల హక్కులను హరించటానికి ప్రభుత్వ, యాజమాన్యాలు చీకటి బోనులో సింహాల్లా ఎదురు చూస్తున్నాయని అన్నారు. ఆర్‌టిసి జెఎసి ఇచ్చిన సమ్మె నోటీసు కారణంగా లేని సమస్యలను కార్మికుల ముందుకు తీసుకువచ్చి, కార్మికుల మనోస్థైర్యాన్ని దెబ్బ తీసేవిధంగా ప్రభుత్వం, యాజమాన్యం మైండ్ గేమ్ ఆడుతున్నాయని, కానీ వారు ఆడుతున్న గేమ్‌ని కార్మికవర్గం తిప్పికొట్టి గేమ్ ఛేంజర్ అవుతుందని జెఎసి చైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ చైర్మన్ ఎం. థామస్ రెడ్డి, కన్వీనర్ ఎండి. మౌలానా, కో కన్వీనర్లు కత్తుల యాదయ్య, సుద్దాల సురేష్, బి. యాదగిరి అన్నారు. అలాగే ఆర్‌టిసి జెఎసి తలపెట్టిన 'బస్ భవన్ బచావో' కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

## కమిషన్ల కోసమే పండ్ల మార్కెట్ తరలింపు

### మాజీ మంత్రి హరీష్ రావు



**ప్రజాపక్షం/తుర్కయంజాల్ :** కమిషన్ల కోసమే కోహెడలో పండ్ల మార్కెట్ కు కేటాయించిన 200 ఎకరాల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తుందని మాజీ మంత్రి,సిద్దిపేట నియోజకవర్గం ఎంఎల్ఏ తన్నీరు హరీష్ రావు ఆరోపించారు. సోమవారం ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని కోహెడలో పండ్ల మార్కెట్ కు కేటాయించిన స్థలంలో బిఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు,ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి,మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ లతో కలిసి కోహెడ పండ్ల మార్కెట్ పరిరక్షణ,భూ బాధితుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి,ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్బీ నగర్ లో గడ్డంన్నారం పండ్ల మార్కెట్లో ట్రాఫిక్ ఇబ్బందులను, పొల్యూషన్, ప్రజల ఆరోగ్యాలను,రైతుల శ్రేయస్సు కోసం, భవిష్యత్తులో అవసరాలను దృష్టిలో పెట్టుకొని కోహెడలో 200 ఎకరాలలో అంతర్జాతీయ ఫ్రూట్ మార్కెట్ నిర్మించాలని గతంలో కే సీ ఆర్ ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.ఈ భూమి సేకరణలో భాగంగా మార్కెటింగ్ శాఖ ద్వారా సాగులో ఉన్న రైతులకు 10 కోట్ల రూపాయల నష్ట పరిహారం అందజేయడం జరిగిందన్నారు.మార్కెట్ నిర్మాణానికి ఆ శాఖ ద్వారా 350 కోట్ల రూపాయలను బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందని పేర్కొన్నారు.కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మార్కెట్ నిర్మాణానికి టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాల్సింది పోయి మార్కెట్ భూమిని అడ్డ దారిన అమ్మేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు.మూడు వేల కోట్ల రూపాయల విలువ గల భూమిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టిజిఐఐసి కి ఇచ్చి అక్కడ నుంచి ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.
ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, మంచి రెడ్డి ప్రశాంత్ రెడ్డి, నాయకులు సత్తు వెంకటరమణారెడ్డి,దండెం రామ్ రెడ్డి,వంగేటి లక్ష్మారెడ్డి,తదితరులు పాల్గొన్నారు

## నరేంద్ర మోదీ హటావో, ఒబిసి బచావో

### మాజీ రాజ్యసభ సభ్యులు వి.హనుమంతరావు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** నరేంద్ర మోదీ హటావో, ఒబిసి బచావో అంటూ మాజీ రాజ్యసభ సభ్యులు వి.హనుమంతరావు పిలుపునిచ్చారు. గాంధీభవన్‌లో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆర్‌ఎస్ఎస్ చేతుల్లో రిమోట్ కంట్రోల్‌లా మోదీ ప్రభుత్వం నడుస్తోందని, దేశాన్ని విభజించే ఆలోచనలే ఆ సంస్థ లక్ష్యమని ఆరోపించారు.
బిసిలు కేవలం ఓట్లు వేసే యంత్రాలేనా? వారికి అధికారంలో భాగస్వామ్యం ఉండకూడదా? అని ప్రశ్నించారు. బిసిలు ఇంకా ఎంతకాలం వెనుకబడిన పరిస్థితుల్లో ఉండాలని ఆవేదన వ్యక్తం చేసిన విహెచ్, తమ హక్కుల కోసం పోరాటానికి సిద్ధమయ్యానన్నారు. పది ఉమ్మడి జిల్లాల్లో పర్యటిస్తూ మోదీ ప్రభుత్వ విధానాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఏప్రిల్ 13న మహబూబ్‌నగర్ నుంచి ప్రారంభిస్తానని వెల్లడించారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న జనగణనలో కులగణన చేయకపోతే బిసిలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జనగణనలో బిసిల ప్రస్తావన లేకపోవడాన్ని తప్పుబట్టారు. కులగణన తప్పనిసరిగా చేయాలని డిమాండ్ చేశారు. సామాజిక మార్పు కోసం చదువు ముఖ్యమని మహాత్మా జ్యోతిరావు పూలే చెప్పిన విషయాన్ని గుర్తుచేసిన విహెచ్, అదే మార్గంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ముందుకెళ్లారని తెలిపారు.
రాహుల్ గాంధీ ప్రధాని అయిన తర్వాత దేశవ్యాప్తంగా కులగణన చేపడతామని చెప్పారు. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగణన చేపట్టారని పేర్కొంటూ, కేంద్ర ప్రభుత్వ విధానాలను రాష్ట్రంలో బలంగా ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు విహెచ్ పిలుపునిచ్చారు.

తెలంగాణ ప్రభుత్వం
ప్రజా ఆరోగ్యం మరియు పురపాలక ఇంజనీరింగ్ శాఖ
నెం. 28/EE PH/SRD/MDK/2026-27 తేదీ: 04.04.2026
హైదరాబాద్, సంగారెడ్డి డివిజన్, ప్రజా ఆరోగ్య శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ కార్యాలయం నుండి మెదక్ మున్సిపాలిటీలో TUIFDC రుణ సహాయం కింద చేపట్టే అభివృద్ధి పనుల కోసం ఒక టెండర్ ప్రకటన ఆహ్వానించడమైనది. ఈ పని విలువ రూ. 42.50 లక్షలు. టెండర్ల ప్రక్రియ 06.04.2026న సాయంత్రం 5.00 గంటల నుండి 13.04.2026న సాయంత్రం 5.30 గంటల వరకు షెడ్యూల్ చేయబడింది. వివరాల కోసం https://tender.telangana.gov.in ను సందర్శించండి.
సం/- కార్యనిర్వాహక ఇంజనీర్ (PH), ప్రజా ఆరోగ్య శాఖ, డివిజన్ : సంగారెడ్డి.
DIPR R.O. No. : 162-PP/CL/ADVT/2026-27, Date: 06-04-2026

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ : గాజులరామారం సర్కిల్ - 57
NIT No. 05/DB/EE/Gajularamaram Circle-57/CMC/2025-26
పని పేరు: నిర్వహణ పనులు (2 నెం.లు), అంచనా విలువ: రూ.36.00 లక్షలు, ప్రారంభ తేది & సమయం: 07.04.2026న మ.3.00గం.ల నుండి, బిడ్స్ స్వీకరణకు ఆఖరి తేది & సమయం: 10.04.2026న మ.3.00గం.ల వరకు, టెండర్ ఆహ్వానించు అథారిటీ వివరాలు మరియు మొబైల్ నెం. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సెల్ నెం. 9701414306, హెడ్ డ్రాఫ్ట్స్‌మెన్, సెల్ నెం. 9063836115. మరిన్ని వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ @ www.tender.telangana.gov.in లో చూడవచ్చు.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, గాజులరామారం సర్కిల్-57, సిఎంసి.
DIPR R.O. No. : 177-PP/CL/ADVT/2026-27, Date: 06-04-2026



## పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత

రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్సీ

**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** చౌటుప్పల్ మండల కేంద్రంలో జరుగుతున్న బ్రిడ్జి, ఫ్లై ఓవర్ రోడ్డు విస్తరణ పనులను ఎమ్మెల్సీ నెల్లికంటి కంటి సత్యం సోమవారం పరిశీలించారు. ప్రధాన రహదారిపై జరుగుతున్న విస్తరణ పనులను ప్రత్యక్షంగా సందర్శించి పనుల పురోగతిపై అధికారులను ఆరా తీశారు. పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు సౌకర్యవంతమైన రాకపోకలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని సూచించారు. ముఖ్యంగా రవాణా ఇబ్బందులను గుర్తించి పనులు పూర్తయిన తర్వాత ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతో పాటు వ్యాపార కార్యకలాపాలు కూడా మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి, సీపీఐ మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, సహాయ కార్యదర్శి ఉడత రామలింగం, కొండూరు విప్లవకుమార్, బత్తుల సుధాకర్, టంగుటూరి రాములు దాసరి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారమే లక్ష్యం

నిర్లక్ష్యం సహించం: ప్రభుత్వ విప్



**ప్రజాపక్షం/నకిరేకల్:** నియోజకవర్గ పరిధిలోని విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించి వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే వేముల వీరేశం అధికారులను ఆదేశించారు.సోమవారం నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల విద్యుత్ అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. చిట్యాల, నార్కెట్‌పల్లి,కట్టంగూర్,నకిరేకల్,కేతేపల్లి మండలాల్లో విద్యుత్ సరఫరా ప్రస్తుత పరిస్థితి,క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సాంకేతిక ఇబ్బందులపై ఆయన సుదీర్ఘంగా చర్చించారు.వ్యవసాయ,గృహ అవసరాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సూచించారు.లోవోల్టేజ్ సమస్యలు ఉన్న ప్రాంతాల్లో అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.
వినియోగదారుల నుంచి వచ్చే ఫిర్యాదులపై అధికారులు బాధ్యతాయుతంగా స్పందించాలన్నారు.ప్రభుత్వ లక్ష్యం ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడటమేనని, నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత, మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజు మాధవ్ రెడ్డి విద్యుత్ శాఖ ఏడీ సురేష్ కుమార్, డీఈ, ఆనందరావు, వివిధ మండలాల ఏఈలు చంద్రశేఖర్ రంజిత్ కుమార్,శ్రీకాంత్, రవీందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## చెర్వుగట్టు దేవస్థానంలో అక్రమాలపై కఠిన చర్యలు

అధిక ధరలు,నకిలీ వాటర్ బాటిల్స్ విక్రయం - కూల్‌డ్రింక్స్ షాప్ సీజ్



**ప్రజాపక్షం/నల్లగొండ(నార్కట్‌పల్లి):** నార్కట్‌పల్లి మండలం చెర్వుగట్టు శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో భక్తుల ఫిర్యాదులపై ఆలయ అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. గుట్టపై నడుస్తున్న కూల్‌డ్రింక్స్ దుకాణాన్ని ఆలయ ఈఓ మోహన్ బాబు సీజ్ చేశారు.భక్తులు అధిక ధరలకు వాటర్ బాటిల్స్, కూల్‌డ్రింక్స్ విక్రయిస్తున్నారని ఫిర్యాదు చేయడంతో ఆలయ అధికారులు అకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో కొన్ని ప్రముఖ బ్రాండ్ల పేరుతో నకిలీ వాటర్ బాటిల్స్ విక్రయిస్తున్నట్లు గుర్తించారు. దీనిపై వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించారు.అలాగే,టెండర్ నిబంధనలకు విరుద్ధంగా అధిక ధరలకు ఉత్పత్తులు విక్రయిస్తున్నట్లు తేలడంతో టెండర్ దారునిపై చర్యలు తీసుకునేందుకు ఆలయ అధికారులు సిద్ధమవుతున్నారు. భక్తుల్ని మోసం చేసే విధంగా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఈఓ హెచ్చరించారు.దేవస్థానానికి వచ్చే భక్తులకు నాణ్యమైన వస్తువులు, నిర్ణీత ధరలకే అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. భక్తులు ఎక్కడైనా అక్రమాలు గమనిస్తే వెంటనే ఆలయ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.ఈ ఘటనతో దేవస్థాన పరిసరాల్లో తనిఖీలు మరింత కట్టుదిట్టం చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ ఉండొద్దు

**ప్రజాపక్షం/యాదాద్రి కలెక్టరేట్ :** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డితో కలిసి వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 57 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 35, జిల్లా గ్రామీణ అభివృద్ధి 8, ఉపాధి కల్పన 2, మున్సిపాలిటీ 2, పంచాయతీ 2, విద్య, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, దేవాదాయ, ఆర్.టి.సి, చేనేత, నేషనల్ హైవే, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శాఖలకు ఒక్కటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, జెడ్పీ సిఈఓ శోభారాణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# నాణ్యత పరిశీలించి... ఆహారం కొనాలి

నల్లగొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

ఈట్ రైట్-స్టేహెల్తీ వాక్‌థాన్ ప్రారంభం



**ప్రజాపక్షం/నల్లగొండ :** ఆహార భద్రతలో భాగంగా ప్రజలు ఆహార పదార్థాలు కొనుగోలు చేసే సమయంలో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ సూచించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సోమవారం జిల్లా ఆహార భద్రత నియంత్రణ శాఖ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సంయుక్త ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని క్లాక్ టవర్ నుంచి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం వరకు ఈట్ రైట్‌స్టే హెల్తీ పేరుతో వాక్‌థాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని క్లాక్ టవర్ వద్ద కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కలెక్టర్ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు వ్యక్తిగత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.దైనందిన జీవితంలో సమతుల్య ఆహారంతో పాటు వ్యాయామం కూడా అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రజలు, వ్యాపారులకు అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనప్రగతి ప్రణాళికలో భాగంగా ఈనెల 6 నుంచి 11 వరకు "ఆరోగ్య వారోత్సవం" నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అందులో భాగంగానే ఈట్ రైట్‌స్టే హెల్తీ వాక్‌థాన్ నిర్వహించామని,అలాగే ప్రచార వాహనాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈవాహనం పది రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా పర్యటిస్తూ కల్తీ ఆహార పదార్థాల వల్ల కలిగే ప్రమాదాలు,తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తుందని తెలిపారు.ఈకార్యక్రమంలో ఆహార భద్రత జోనల్ అధికారి జ్యోతిర్మయి,ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ శివ శంకర్ రెడ్డి,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్,డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి,జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి,ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ నరసింహారావు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

**రైతుల సమస్యల పరిష్కారానికి 24 గంటల కంట్రోల్ రూమ్**

రబీ సీజన్ ధాన్యం సేకరణ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా తెలియజేయడానికి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ తెలిపారు.సోమవారం జిల్లా పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కంట్రోల్ రూమ్‌ను ఆయన ప్రారంభించారు.ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే 9963407064 ఫోన్ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని రైతులకు సూచించారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే బత్తుల

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం ఆయన ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా ఆయా మండలాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన రూ.2.55కోట్ల విలువైన సీఎంఆర్ఎఫ్, కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను ఆయన ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్, మున్సిపల్ చైర్‌పర్సన్ చిలుకూరి సుధాబాలకృష్ణలతో కలిసి అందించి మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా మిర్యాలగూడ నియోజకవర్గంలోని ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందడమే లక్ష్యంగా తాను పనిచేస్తున్నానని అన్నారు. సన్నబియ్యం పథకం ద్వారా సామాన్యుడికి నాణ్యమైన భోజనం అందుతుందన్నారు. రాబోయే రోజుల్లో మిర్యాలగూడను అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని అన్నారు. అనంతరం ప్రభుత్వం పేదలకు సన్నబియ్యం పంపిణిని ప్రారంభించి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఎమ్మెల్యే సన్నబియ్యంతో చేసిన భోజనాన్ని తన



కుటుంబసభ్యులతో కలిసి లబ్ధిదారులతో మధ్య కూర్చొని సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ గుడిపాటి శిరీషనవీన్, ఆయా శాఖల అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకోవాలి

సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ రాష్ట్రంలో ఆవిష్కరణలను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈనెల 11న నల్లగొండలో నిర్వహించనున్న ఇన్నోవేషన్ పంచాయితీ కార్యక్రమాన్ని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కోరారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఈనెల 11న నిర్వహించే ఇన్నోవేషన్ పంచాయితీ కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో నూతన ఆవిష్కరణలు అంకురాలను ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్న తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ చేపట్టిన ఇన్నోవేషన్



పంచాయితీ కార్యక్రమం ఈనెల 11న నల్లగొండ ఐటి టవర్‌లో నిర్వహిస్తున్నట్లు వివరించారు. నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి జిల్లాల నుండి ఆవిష్కర్తలను, వ్యవస్థాపకులను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఇన్నోవేషన్ పంచాయితీ కార్యక్రమం ఆవిష్కర్తలకు అవసరమైన తోడ్పాటును అందించేందుకు ఇన్నోవేషన్ పంచాయితీ ప్రత్యేక వేదికగా నిలుస్తుందన్నారు. పరిశ్రమల ఏర్పాటుపై సందేహాలు ఉన్న రాష్ట్రంలోని వ్యవస్థాపక నిపుణులతో సలహాలు అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర రాజధాని వెలుపల ఉన్న ఆవిష్కర్తలకు వనరులు ఉండేలా స్పష్టమైన సహాయాన్ని అందించడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే వారు నిపుణులతో చర్చించవచ్చని, వ్యాపారం సవాళ్ళను అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందని జిల్లా నుండి ఔత్సాహిక వ్యవస్థాపకులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, జిల్లా పరిషత్ సిఇఓ శిరీష, రెవెన్యూ డివిజన్ అధికారి వేణుమాధవరావు, సిపిఓ కిషన్, సిఎఫ్ఓ సతీష్, ఈడియం అమీద్, స్టేట్ ఇన్నోవేషన్ సెల్ ప్రణయ్ పాల్గొన్నారు.

## వాతావరణంలో మార్పులు, రైతులలో ఆందోళన

కోత దశలో వరిపంట

ధాన్యం రేటుపై ప్రభావం చూపిస్తున్న వాతావరణ మార్పులు



**ప్రజాపక్షం/మేళ్లచెరువు:** మేళ్లచెరువు మండల కేంద్రంలోని రైతులు ప్రస్తుత వాతావరణ పరిస్థితులను చూసి ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలో పలుచోట్ల ఆకాల వర్షాలతో పంటలు దెబ్బతింటున్నాయని, ప్రస్తువం వరి పొలాలు కోత దశలో ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో వాతావరణంలో వచ్చిన మార్పులు రైతులను ఆదోంళనకు గురి చేస్తున్నాయని, దీంతో వరి వల్ల పంటలు దెబ్బతినే అవకాశం ఉందని అన్నారు. దీంతో ధాన్యం రేటుపై ప్రభావం పడే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని యూరియా బస్తాల కోసం పడిగాపులు కాయాల్సిన పరిస్థితి దాపురించిందని, కష్టపడి పంటను పండిస్తే సరైన గిట్టుబాటు ధరలు లేక రైతులు అప్పుల బారీన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంట పొలాలు అన్ని ఒకేసారి రావడంలో రైతులకు కంటి మీద కునుకులేకుండ పోయిందన్నారు. ఈ అవకాశంతోదళారులకు వరంగా మారే అవకాశం ఉంటుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంట పొలాలు అన్ని ఒకేసారి రావడంతో దానికితోడు వాతావరణంలో మార్పులు, అకాల వర్షాభావ పరిస్థితులు, రైతుల పాలిట శాపంగా మారే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు కార్పొరేట్ క్రేజ్!

నల్లగొండ సర్కార్ స్కూల్‌లో సీట్ల కోసం పోటెత్తిన జనాలు

ప్రభుత్వ విప్లవానికి నాంది పలుకుతున్న ప్రతీక్ హైస్కూల్



**ప్రజాపక్షం/నల్లగొండ :** పట్టణంలోని బొట్టుగూడా కోమటిరెడ్డి ప్రతీక్ ఉన్నత పాఠశాలలో అడ్మిషన్ల కోసం సోమవారం తల్లిదండ్రులు భారీగా తరలి వచ్చి క్యూలైన్లు కట్టారు.తెల్లవారుజామునే పాఠశాల గేట్ల ముందు చేరుకుని తమ పిల్లలకు సీట్లు సంపాదించేందుకు పడిగాపులు కాశారు. దీంతో పాఠశాల పరిసరాలు సందడిగా మారాయి.కార్పొరేట్ పాఠశాలలకు గట్టి పోటీగా నిలుస్తున్న ఈప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించేందుకు తల్లిదండ్రులు ఆసక్తి చూపడంతో అడ్మిషన్లకు తీవ్ర పోటీ నెలకొంది.మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సొంత నిధులతో అభివృద్ధి చేసిన ఈఆధునిక పాఠశాలలో స్మార్ట్ క్లాసులు,ఏఐ ఆధారిత బోధన,డిజిటల్ ల్యాబ్స్ వంటి సదుపాయాలు విద్యార్థులకు ప్రత్యేక అనుభవాన్ని అందిస్తున్నాయి.పోషకాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం, అన్ని వసతులతో కూడిన వాతావరణం, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధనతో విద్యార్థుల భవిష్యత్తుకు ఈ పాఠశాల బలమైన పునాది వేస్తోందని తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు.విశాలమైన క్రీడా మైదానం,చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం ఇవ్వడం కూడా ఈ పాఠశాలకు ప్రత్యేక ఆకర్షణగా మారింది.నల్లగొండ జిల్లాతో పాటు ఇతర జిల్లాల నుంచి కూడా పెద్ద ఎత్తున దరఖాస్తులు రావడంతో సీట్ల కోసం పోటీ మరింత పెరిగింది.ఇది ప్రభుత్వ పాఠశాల కాదు,కార్పొరేట్ స్థాయి విద్యాలయం అంటూ తల్లిదండ్రులు ప్రశంసలు కురిపిస్తున్నారు.ప్రభుత్వ విద్యకు కొత్త దిశ చూపిస్తూ మోడల్ స్కూల్‌గా నిలిచిన కోమటిరెడ్డి ప్రతీక్ హైస్కూల్, నల్లగొండలో విద్యా విప్లవానికి నాంది పలుకుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## ప్రజావాణి ఫిర్యాదులపై అధికారులు స్పందించాలి : కలెక్టర్

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులపై అధికారులు స్పందించి నిర్లక్ష్యం చేయకుండా పరిష్కరించాలని, నిర్లక్ష్యం చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల వద్ద నుండి అర్జీలను స్వీకరించి ఆయన మాట్లాడారు. పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. రాష్ట్రస్థాయి గ్రీవెన్స్‌లకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఎప్పటికప్పుడు దరఖాస్తులను పరిష్కరించాలని తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కలెక్టరేట్‌లోని ప్రతి కార్యాలయం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఫైల్స్ అని సక్రమంగా ఉంచాలన్నారు. సరిగా ఉండని కార్యాలయాలపై చర్యలు తీసుకుంటామని ఆదేశించారు. ప్రజావాణిలో మొత్తం 58 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ కె సీతారామారావు, జడ్పి సిఈఓ శిరీష, ఆర్‌డిఓ వేణుమాధవ రావు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

**నిరుద్యోగ మైనార్టీ యువతకు విదేశీ ఉపాధి**

తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఆర్థిక సంస్థ, శిక్షణ, ఉపాధి ప్లేస్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా నిరుద్యోగ మైనార్టీ యువత విదేశాలలో ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి టి. నర్సింహులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆస్ట్రేలియా, ఓమాన్, జర్మనీ, కతార్ దోహా, గ్రీస్ లాంటి దేశాలలో వివిధ ఉద్యోగాల నందు ఉపాధి అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. అర్హత గల మైనార్టీ అభ్యర్థులు తమ యొక్క విద్యార్హత, ధృవీకరణ పత్రాలతో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ, సూర్యాపేట కార్యాలయం నందు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పనివేళలలోపు సంప్రదించాలన్నారు. సూర్యాపేట జిల్లాలోని మైనార్టీ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.






## కార్పొరేట్లకు దేశ సంపద

'ఇంటింటికీ సిపిఐ' కార్యక్రమంలో జిల్లా నాయకుల ధ్వజం

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, వివాదాస్పద మూడు రైతు చట్టాలను తక్షణమే రద్దు చేయాలని సిపిఐ డిమాండ్ చేసింది. 'ఇంటింటికి సిపిఐ' కార్యక్రమంలో భాగంగా సోమవారం యాదగిరిగుట్ట మండలం చొల్లేరు గ్రామంలో పార్టీ శ్రేణులు విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, కొల్లూరు రాజయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి సర్కార్ రైతుల హక్కులను కాలరాస్తూ, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టేలా చట్టాలను తెచ్చిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బండి జంగమ్మ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్, సిపిఐ మండల కార్యదర్శి కలేపల్లి మహేందర్, రైతు సంఘం నాయకులు పేరబోయిన బంగారు, సిపిఐ నాయకులు మీసాల దాసు, ఈదులకంటి బక్కయ్య, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

### ప్రజాపోరాటాల పార్టీ సిపిఐని ఆదరించండి




**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం నిర్వహిస్తున్న సిపిఐని ఆదరించి చేయూతనివ్వాలని, ప్రజాపోరాటాలను మరింత బలోపేతం చేయడానికి సిపిఐని అన్ని వర్గాల ప్రజల ఆర్థిక సహకారం అందించి ప్రజా ఉద్యమాల నిర్మాణానికి తోడ్పాటు ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ధూళిపాల ధనుంజయ నాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు బూర వెంకటేశ్వర్లు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో 21, 38 వార్డుల్లో ఇంటింటా సిపిఐ ప్రచార కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యవర్గ సభ్యులు రేగటి లింగయ్య, ఎండి పాషా, ఏఐవైఎఫ్ పట్టణ కార్యదర్శి ఎడెల్లి శ్రీకాంత్ పాల్గొన్నారు.

### పేదల కోసం పోరాటమే సిపిఐ లక్ష్యం: గురిజ



**ప్రజాపక్షం/మునుగోడు:** పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ పోరాడేది భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అని రైతు సంఘం జిల్లా కార్యదర్శి గురిజ రామచంద్రం అన్నారు.సోమవారం మండలంలోని చలిమెడ గ్రామంలో ఇంటింటికు సిపిఐ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించి విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తీర్పారి వెంకటేశ్వర్లు, బొలుగురి నరసింహ,జిల్లా సమితి సభ్యులు సురిగి చలపతి,బొమ్మరబోయిన లాలు,మండల కార్యదర్శి చాపల శ్రీను,చలిమెడ గ్రామ సర్పంచ్ బండమీది యాదయ్య,అశోక్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా ఇంటింటికి సిపిఐ కార్యక్రమంలో భాగంగా తుర్కపల్లిలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి సిల్వేరు దుర్గయ్య మాట్లాడుతూ ప్రజా పోరాటాలు నిర్వహించడానికి ఇంటింటికి సిపిఐ కార్యక్రమం నిర్వహిస్తున్నామని దీనికి పార్టీ అభిమానులు, వ్యాపార వర్గాలు, ఉద్యోగులు, రైతులు, సహకరించి విరాళాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు బొట్టు భూమయ్య, వల్లపు భగవంతు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ వేంకటేశ్వర స్వామి నిత్య కల్యాణోత్సవం



**ప్రజాపక్షం/భువనగిరి :** కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతఃకాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించారు. సుప్రభాత సేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించారు. వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు.

తెలంగాణ ప్రభుత్వము
రెవెన్యూ (ఎల్ఏ) శాఖ
జిల్లా కలెక్టర్ :: మహబూబ్‌నగర్

ప్రాథమిక నోటిఫికేషన్

ఫారం-VI

(నియమం 19లోని ఉప నియమం (1) మరియు యాక్ట్-30/2013 లోని సెక్షన్ -11 (1) చూడండి)

No.Rev/G1/LAG/0015/2026-G-Section తేదీ: 18-03-2026

మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కింద ఘన్‌పూర్ బ్రాంచ్ కెనాల్‌పై మైనర్ 12R తవ్వకం అనే ప్రజాప్రయోజనం కోసం మహబూబ్ నగర్ జిల్లా భూత్‌పూర్ మండలం మద్దిగట్ల గ్రామంలో మొత్తం **ఎ. 15.01 1/2 గుంటలు** భూమి అవసరం తెలంగాణ ప్రభుత్వానికి / జిల్లా కలెక్టర్ కనిపిస్తోంది. ప్రభుత్వం G.O.Ms.No.51 ఇరిగేషన్ & CAD (LA R & R /A2) డిపార్ట్‌మెంట్ తేదీ: 25.07.2017 ద్వారా 2013నాటి భూసేకరణ మరియు పునరావసం పునస్థాపనలో సముచితమైన పరిహారం మరియు పారదర్శకత హక్కు చట్టంలోని చాప్టర్ -II &III నిబంధనల వర్తింపు నుండి మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకాన్ని మినహాయించింది. అందువల్ల సదరు చట్టంలోని సెక్షన్ 4 (1) అవసరమైన సోషల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ స్టడీ నిర్వహించబడలేదు. భూసేకరణ కారణంగాఏ కుటుంబాలూ నిరాశ్రయులయ్యే అవకాశం లేదు. ప్రభావిత కుటుంబాల పునరావాసం మరియు పునఃస్థాపన నిమిత్తం అదనపు కలెక్టర్‌ను (రెవెన్యూ)ను ప్రాజెక్ట్ నిర్వాహకుడిగా నియమించడం జరిగింది.

అందువల్ల, మహబూబ్‌నగర్ జిల్లా భూత్‌పూర్ మండలం మద్దిగట్ల గ్రామంలో పైన పేర్కొన్న ప్రాజెక్ట్ నిమిత్తం, ప్రామాణిక కొలత ప్రకారం సుమారు **ఎ.15.01 1/2 గుంటలు** భూమి, దాని సవివరమైన వివరణ ఈ క్రింది విధంగా ఉండగా సేకటరణ కింద ఉందని తెలియజేయడమైనది.

గ్రామం: మద్దిగట్ల మండలం: భూత్‌పూర్ జిల్లా: మహబూబ్‌నగర్

| క్ర.సం. | సర్వే నెం. | మెట్ట/తరి/మాగాణి | భూమి రకం | [illegible] | ఆసక్తిగల వ్యక్తి పేరు & చిరునామా | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు | నిర్మాణములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
| 1 | 430 | మెట్ట | పట్టా | 0.20 | ఉప్పరి చెన్నమ్మ W/o చెన్నయ్య | | | | | బాదం చెట్లు | బోర్, పైప్‌లైన్ |
| 2 | 431 | మెట్ట | పట్టా | 0.25 | కావలి పెద్దమ్మ W/o కృష్ణయ్య | | | | | | |
| 3 | 431 | మెట్ట | పట్టా | 0.09 | కదిరె శేఖర్ రెడ్డి S/o గణపతి రెడ్డి | | | | | | |
| 4 | 463 | మెట్ట | పట్టా | 0.09 1/2 | కదిరె శేఖర్ రెడ్డి S/o గణపతి రెడ్డి | | | | | | |
| 5 | 462 | మెట్ట | పట్టా | 0.07 1/2 | కదిరె శేఖర్ రెడ్డి S/o గణపతి రెడ్డి | | | | | | |
| 6 | 462 | మెట్ట | పట్టా | 0.04 | రాజు S/o పెంటయ్య | | | | | | |
| 7 | 461 | మెట్ట | పట్టా | 0.02 | రాజు S/o పెంటయ్య | | | | | | |
| 8 | 469 | మెట్ట | పట్టా | 0.07 | కె. సత్యనారాయణ గౌడ్ S/o ఆంజనేయులు గౌడ్ | | | | | | |
| 9 | 469 | మెట్ట | పట్టా | 0.07 | గండికుంట కృష్ణయ్య S/o మాసయ్య | | | | | | |
| 10 | 469 | మెట్ట | పట్టా | 0.03 | సాతా పెద్ద మసాయిష్ S/o బాలయ్య | | | | | | |
| 11 | 469 | మెట్ట | పట్టా | 0.03 | సాతా చిన్న మసాయిష్ S/o బాలయ్య | | | | | | |
| 12 | 469 | మెట్ట | పట్టా | 0.03 | హరిజన నాగయ్య S/o బాలయ్య | | | | | | |
| 13 | 470 | మెట్ట | పట్టా | 0.37 | కుప్పిరెడ్డి వెంకట్ రెడ్డి S/o కృష్ణా రెడ్డి | | | | | | |
| 13 | 458 | మెట్ట | పట్టా | 0.06 | మేకల శ్రీనివాసులు S/o పురుషోత్తం | | | | | | బోర్, పైప్‌లైన్ |
| 14 | 458 | మెట్ట | పట్టా | 0.06 | మేకల వెంకటేష్ S/o పురుషోత్తం | | | | | | |
| 15 | 458 | మెట్ట | పట్టా | 0.06 | మేకల సుమలత W/o పురుషోత్తం | | | | | | |
| 16 | 457 | మెట్ట | పట్టా | 0.12 | టి.వెంకటేశ్వర్ రెడ్డి S/o నారాయణ రెడ్డి | | | | | | |
| 17 | 457 | మెట్ట | పట్టా | 0.12 | పెరి భాగ్య లక్ష్మి W/o తిరుపతి రెడ్డి | | | | | | |
| 18 | 456 | మెట్ట | పట్టా | 0.03 | కె. నర్సింహా రెడ్డి S/o మన్నెపు రెడ్డి | | | | | | |
| 19 | 455 | మెట్ట | పట్టా | 0.02 | మూసి వెంకటయ్య S/o రామయ్య | | | | | | |
| 20 | 455 | మెట్ట | పట్టా | 0.21 | కె. పవన్ కుమార్ రెడ్డి S/o నర్సింహా రెడ్డి | | | | | | |
| 21 | 455 | మెట్ట | పట్టా | 0.07 | కె. రజిత W/o వెంకటేశ్వర్ రెడ్డి | | | | | | |
| 22 | 493 | మెట్ట | పట్టా | 0.08 | K. ఆనంద్ రెడ్డి S/o కొండా రెడ్డి | | | | | | బోర్-1 |
| 23 | 493 | మెట్ట | పట్టా | 0.08 | K. అశోక్ రెడ్డి S/o కొండా రెడ్డి | | | | | | |
| 24 | 493 | మెట్ట | పట్టా | 0.12 | కె. వెంకటేశ్వర్ రెడ్డి S/o మన్నెపు రెడ్డి | | | | | | |
| 25 | 494 | మెట్ట | పట్టా | 0.26 | K. గోవర్ధన్ రెడ్డి S/o వెంకట రెడ్డి | | | | | వేప-1 | బోర్-1 |
| 26 | 494 | మెట్ట | పట్టా | 0.12 | కె. రాజేందర్ రెడ్డి S/o నర్సింహులు రెడ్డి | | | | | | |
| 27 | 495 | మెట్ట | పట్టా | 1.29 | కదిరె శేఖర్ రెడ్డి S/o గణపతి రెడ్డి | | | | | మామిడి (చిన్నవి 1-30), పాప్ చెట్లు పెద్దవి - 13, టేక్-6, కొబ్బరి-5 | |
| 28 | 499 | మెట్ట | పట్టా | 0.03 | వెంకటమ్మ W/o కావలి పెంటయ్య | | | | | | |
| 29 | 499 | మెట్ట | పట్టా | 0.10 | కదిరె శేఖర్ రెడ్డి S/o గణపతి రెడ్డి | | | | | | |
| 30 | 499 | మెట్ట | పట్టా | 0.10 | బాల్ నాగయ్య S/o నాగయ్య | | | | | | |
| 31 | 499 | మెట్ట | పట్టా | 0.01 | రోడ్డు | | | | | | |
| 32 | 524 | మెట్ట | పట్టా | 0.05 | జిల్లోలా బాల్ చందర్ S/o హన్మంతు | | | | | | |
| 33 | 523 | మెట్ట | పట్టా | 0.04 | H. రామచంద్రయ్య S/o హుస్సేనయ్య | | | | | | |
| 34 | 521 | మెట్ట | పట్టా | 0.15 | జక్కా శివ S/o నాగయ్య | | | | | చింత-1 | |
| 35 | 521 | మెట్ట | పట్టా | 0.05 | సుగ్గయ్య S/o చిన్న బీరయ్య | | | | | | |
| 36 | 521 | మెట్ట | పట్టా | 0.22 | సుగ్గయ్య S/o చిన్న బీరయ్య అంజిలమ్మ W/o చిన్న నాగయ్య | | | | | | |
| 37 | 521 | మెట్ట | పట్టా | 0.04 | లక్ష్మ మ్మ W/o నడిపినాగయ్య | | | | | | |
| 38 | 521 | మెట్ట | పట్టా | 0.10 | పెద్ద నాగయ్య S/o నడిపి నాగయ్య | | | | | | |
| 39 | 521 | మెట్ట | పట్టా | 0.06 | లక్ష్మ మ్మ W/o నడిపి నాగయ్య | | | | | | |
| 40 | 521 | మెట్ట | పట్టా | 0.05 1/2 | సుగ్గయ్య S/o చిన్న బీరయ్య అంజిలమ్మ W/o చిన్న నాగయ్య | | | | | | |
| 41 | 519 | మెట్ట | పట్టా | 0.07 | చెన్నమ్మ W/o మన్యం | | | | | | |
| 42 | 519 | మెట్ట | పట్టా | 0.14 | జి. బాల్ చెన్నయ్య S/o చెనయ్య | | | | | | |
| 43 | 518 | మెట్ట | పట్టా | 0.12 | కుమ్మరి దేవమ్మ W/o భద్రయ్య | | | | | | |
| 44 | 576 | మెట్ట | పట్టా | 0.28 | కె. వంశీ కుమార్ రెడ్డి S/o కె. రవీందర్ రెడ్డి | | | | | | |
| 45 | 576 | మెట్ట | పట్టా | 0.05 | J. నాగ మల్లేష్ S/o పెద్ద నాగయ్య | | | | | | |
| 46 | 576 | మెట్ట | పట్టా | 0.02 | బండ్ల బాట (రోడ్) | | | | | | |
| 47 | 577 | మెట్ట | పట్టా | 0.06 | K. ఆదిత్య రెడ్డి S/o రవీందర్ రెడ్డి | | | | | టేక్-10 | |
| 48 | 577 | మెట్ట | పట్టా | 0.01 | రోడ్డు (పార్సెస్) | | | | | | |
| 49 | 577 | మెట్ట | పట్టా | 0.15 | J. నాగ మల్లేష్ S/o జె.పెద్ద నాగయ్య | | | | | | |
| 50 | 578 | మెట్ట | పట్టా | 0.34 | 1. ఖాజా యినుద్దీన్ S/o మహబూబ్ అలీ 2. సలాం s/o మహబూబ్ అలీ 3. గోరిబీ S/o మహబూబ్ అలీ 4. అబ్దుల్ గని S/o మహబూబ్ అలీ | | | | | | |
| 51 | 578 | మెట్ట | పట్టా | 0.05 | కొత్తకాపు కుర్మారెడ్డి S/o కొత్తకాపు జంగారెడ్డి | | | | | | |
| 52 | 578 | మెట్ట | పట్టా | 0.01 | కుర్వ బీరయ్య S/o కాశన్న | | | | | | |
| 53 | 596 | మెట్ట | పట్టా | 0.12 | కొత్తకాపు జంగార్దర్ రెడ్డి S/o చిన్న చంద్రయ్య | | | | | | |
| 54 | 596 | మెట్ట | పట్టా | 0.01 | P. మల్లేష్ S/o B.బాబు | | | | | | |
| 55 | 596 | మెట్ట | పట్టా | 0.11 | కుర్వ పెద్ద బెకయ్య S/o సాయన్న | | | | | | |
| మొత్తం: 15.01 1/2 | | | | | | | | | | | |

ఈ నోటిఫికేషన్ భూసేకరణ, పునరావసం, పునఃస్థాపనలో న్యాయమైన పరిహారం మరియు పారదర్శకత హక్కు చట్టం 2013 (యాక్ట్ నెం.30 యొక్క 2013) యొక్క సెక్షన్ 11 (1) నిబంధనల ప్రకారం సంబంధిత వ్యక్తులు అందరికీ జారీ చేయబడింది.

భూమి యొక్క ప్లాన్‌ను మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ మరియు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ LA & R & R, యూనిట్-II ఇరిగేషన్ ప్రాజెక్ట్, మహబూబ్ నగర్ కార్యాలయంలో ఏదేని పనిదినాన పనివేళల్లో పరిశీలించవచ్చు. మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ కమ్ సంబంధిత ప్రభుత్వం, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ LA R& R, యూనిట్-II , ఇరిగేషన్ ప్రాజెక్ట్, మహబూబ్‌నగర్ మరియు అతని సిబ్బందికి సదరు చట్టంలోని సెక్షన్ (12)లో అందించిన మరియు నిర్దేశించిన వారి పనిని సక్రమంగా నిర్వహించడానికి అవసరమైన భూమిలోకి ప్రవేశించి సర్వే చేయడానికి, ఏదైనా భూమి యొక్క లెవల్స్ తీసుకోవడానికి, ఉపరితలం కింద తవ్వడానికి లేదా బోరు వేయడానికి మరియు ఇతర అన్ని పనులను చేయడానికి అధికారం ఇస్తున్నారు. చట్టంలోని సెక్షన్ 11 (4) ప్రకారం అటువంటి నోటిఫికేషన్ ప్రచురించబడిన తేదీ నుండి కలెక్టర్ యొక్క ముందస్తు అనుమతి లేకుండా ఏ వ్యక్తి కూడా భూమికి సంబంధించిన ఏవిధమైన కార్యకలాపాలు లేదా లావాదేవీలు అంటే అమ్మకం కొనుగోలు చేయకూడదు లేదా అటువంటి భూమిపై ఎలాంటి భారాలను సృష్టించకూడదు.

చట్టంలోని సెక్షన్ (15) ప్రకారం ఈ నోటిఫికేషన్ ప్రచురించిన తేదీ నుండి 60 (అరవై) రోజులు లోపు, ఆసక్తి కల వ్యక్తి భూసేకరణకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలను మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్‌కు దాఖలు చేయవచ్చు.

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ LA R&R యూనిట్-II, ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, మహబూబ్‌నగర్

సం/- అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) మహబూబ్‌నగర్

సం/- జిల్లా కలెక్టర్ మహబూబ్‌నగర్

DIPR RO NO. 19/LA/PP/Advt/Pub/2026-27


## ఈళవ ఓట్లపై అందరి కన్ను

# కేరళలో అన్ని వర్గాలు ఎల్‌డిఎఫ్‌కే మొగ్గు




**తిరువనంతపురం:** కేరళ అసెంబ్లీ ఎన్నికల వేళ ఎన్నికల ప్రచారం మరింత ఊపందుకుంది. మంగళవారంతో ప్రచారం ముగియనుండటంతో రాజకీయ పార్టీలన్నీ సుడిగాలి పర్యటనలు చేస్తున్నాయి. పరస్పర విమర్శలతో ముందుకు సాగుతున్నాయి. పదేళ్లుగా అధికారంలో కొనసాగుతున్న ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం తన పట్టును మరింత పెంచుకొని... గెలుపు దిశగా ముందుకు సాగుతోంది. యుడిఎఫ్ సైతం అధికారం కోసం తంటాలు పడుతోంది. ఇక బిజెపి ఎలాగైనా కేళలో అడుగుపెట్టాలని నానా అగచాట్లు పడుతోంది. రాష్ట్రంలో కులాల వారీగా అంచనాలు వేసుకుంటూ... ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఈళవ సామాజికవర్గం ఓట్లపై అన్ని పార్టీలూ కన్నేశాయి. ఆరు జిల్లాల్లో కనీసం 53 అసెంబ్లీ స్థానాల్లో వీరి ఓట్లు నిర్ణాయకంగా మారనున్నాయి. కేరళ జనాభాలో హిందువులు 54.73 శాతం. ముస్లింలు 26.56 శాతం, క్రైస్తవులు 18.38 శాతం ఉన్నారు. హిందూ జనాభాలో ఈళవ సామాజికవర్గం అత్యధికంగా 21.60 శాతం ఉంది. తర్వాత నాయర్లు 14.9 శాతం, ఎస్‌సిలు 9 శాతం, ధీవర 3 శాతం, ఒబిసి 3 శాతం, బ్రాహ్మణులు 2 శాతం, ఎస్‌టిలు ఒక శాతం చొప్పున ఉన్నారు. ట్రావెన్‌కోర్ ప్రాంతంలో ఈళవ సామాజికవర్గం ప్రాబల్యం ఎక్కువగా ఉంది. మొత్తం 6 జిల్లాల్లో 53 అసెంబ్లీ స్థానాల్లో 40 శాతం నుంచి 70 శాతం దాకా ఈళవ వర్గం ఓటర్లే ఉన్నారు. తిరువనంతపురం జిల్లాలో 14 స్థానాలు, కొల్లాంలో 11, కొట్టాయంలో 9, అలప్పుజలో 9, పతనంతిట్టలో 5, ఇడుక్కిలో 5 స్థానాల్లో ఫలితాలను వీరే నిర్ణయిస్తారు. అలాంటి ఈళవ ఓట్ల కోసం పార్టీలన్నీ పోటీ పడుతున్నాయి. కేరళలో అణగారిన వర్గాల కోసం వామపక్షాలు చారిత్రక పోరాటాలు చేశారు. ఒకప్పటి నంగేలి పోరాటాన్ని, చన్నార్ తిరుగుబాటును గుర్తు చేస్తున్నాయి. ఎన్‌సిఇఆర్‌టి 9వ తరగతి చరిత్ర పుస్తకం నుంచి ట్రావెన్‌కోర్ కుల పోరాటాల అధ్యాయాన్ని తొలగించడం వివాదంగా మారింది. దీన్ని బిజెపి కుట్రగా ముఖ్యమంత్రి పినరయి విజయన్ అభివర్ణించారు. ఆ పాఠాలను రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రత్యేకంగా బోధించేలా చర్యలు తీసుకున్నారు. ఈళవ ఓటుబ్యాంకును కొల్లగొట్టేందుకు బిజెపి గట్టి ప్రయత్నాలు చేస్తోంది. ఓటింగ్ సరళిని పరిశీలిస్తే కేరళ హిందూ ఓటర్లలో అత్యధికులు వామపక్ష కూటమి వైపే నిలుస్తున్నారు. 2016 అసెంబ్లీ ఎన్నికల్లో హిందూ ఓటర్లలో 48 శాతం ఎల్‌డీఎఫ్‌కు మద్దతిచ్చారు. 2021 అసెంబ్లీ ఎన్నికల నాటికి అది 50 శాతానికి పెరిగింది. 25 శాతం కాంగ్రెస్ వైపు నిలవగా 21 శాతం బిజెపికి మద్దతిచ్చారు. కులాలవారీగా సమీకరణాల్లో మార్పులు కనిపిస్తున్నాయి. ఈళవ వర్గానికి సంబంధించి 2016 అసెంబ్లీ ఎన్నికల్లో 49 శాతం వామపక్షాలకు, 28 శాతం కాంగ్రెస్‌కు, 18 శాతం బిజెపికి ఓటు వేశారు. 2021 నాటికి ఇది వామపక్షాలకు 53 శాతానికి, బిజెపికి 23 శాతానికి పెరగ్గా కాంగ్రెస్‌కు 21 శాతానికి పడిపోయింది. నాయర్ల విషయానికి వస్తే... 2016లో 45 శాతం వామపక్ష సంఘటనకే ఓటేశారు. 2021 నాటికి ఇది 32 శాతానికి తగ్గింది. కాంగ్రెస్‌కు 2016లో 20 శాతం మంది ఓటేయగా 2021కల్లా 38 శాతానికి పెరిగింది. నాయర్లలో బిజెపికి ఆదరణ 33 శాతం నుంచి 27 శాతానికి తగ్గింది. ఇక ఎస్సీలను పరిశీలిస్తే...ఎల్‌డీఎఫ్‌కు కంచుకోటలా మారారు. 2016 అసెంబ్లీ ఎన్నికల్లో 51 శాతం ఎల్‌డిఎఫ్‌కు ఓటేయగా 2021 నాటికి అది ఏకంగా 69 శాతానికి పెరిగింది.

# హిమంత అభ్యర్థిత్వాన్ని రద్దు చేయండి: కాంగ్రెస్

**గువహతి:** అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ అభ్యర్థిత్వాన్ని రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ సోమవారం ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసింది. ముఖ్యమంత్రి ఎన్నికల అఫిడవిట్‌లో తన భార్య ఆస్తి వివరాలు తెలియజేయలేదని ఆరోపించింది. హిమంత బిశ్వశర్మ భార్య, కుటుంబ సభ్యులు దుబాయ్, అమెరికాలోని షెల్ కంపెనీల్లో ఆస్తులు కలిగి ఉన్నారని ప్రతిపక్ష కాంగ్రెస్ తెలిపింది. హిమంత బిశ్వశర్మ జలుక్బరీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తుండగా... ఆయనకు పోటీగా బరిలోకి దిగిన బిదిషా నియోగ్ ఫిర్యాదు మేరకు సిఇసి జ్ఞానేశ్ కుమార్ కేసు నమోదు చేశారు. ఆస్తులపై విచారణ జరపాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది.



ముఖ్యమంత్రి భార్య రింకి భుయాన్ శర్మకు అమెరికా, దుబాయ్‌లో భూములు, విలువైన ఆస్తులు ఉన్నట్లు నియోగ్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫారమ్ 26లో తన భార్యకు విదేశాల్లో ఉన్న ఆస్తుల వివరాలు తెలియజేయలేదని, సెక్షన్ 36లోని 1951 ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం హిమంత బిశ్వశర్మ నామినేషన్ తిరస్కరించాలని కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నికల కమిషన్‌ను కోరారు. మనీలాండరింగ్ చట్టం 2002 ప్రకారం అతనిపై కేసు నమోదు చేయాలని ఇదిని కాంగ్రెస్ డిమాండ్ చేసింది.

# యూరియా దిగుమతికి కేంద్రం కసరత్తు



**న్యూఢిల్లీ:** పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ భయాలు భారత వ్యవసాయ రంగాన్ని కలవరపెడుతున్నాయి. ఇజ్రాయిల్‌ఇరాన్ ఉద్రిక్తల నేపథ్యంలో అంతర్జాతీయంగా ఎరువుల సరఫరా గొలుసు దెబ్బతినే ప్రమాదం పొంచి ఉండటంతో భారత్ అప్రమత్తమైంది. రాబోయే ఖరీఫ్ సీజన్‌లో ఎరువుల కొరత లేకుండా చూసేందుకు ప్రపంచంలోనే అతిపెద్ద యూరియా దిగుమతిదారు అయిన భారతదేశం సుమారు 2.5 మిలియన్ (25 లక్షల) టన్నుల యూరియా కొనుగోలు చేయాలని నిర్ణయించింది. ప్రభుత్వ పక్షాన ఎరువుల కొనుగోళ్లు జరిపే ఇండియన్ పొటాష్ లిమిటెడ్ (ఐపీఎల్) ఇటీవల భారీ అంతర్జాతీయ టెండర్ జారీ చేసింది. ఈ టెండర్ ద్వారా 1.5 మిలియన్ టన్నుల యూరియాను పశ్చిమ తీర నౌకాశ్రయాల ద్వారా దిగుమతి చేసుకోనున్నారు. మిగిలిన మొత్తాన్ని తూర్పు తీర ప్రాంతాల ద్వారా సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎరువుల రవాణా నౌకలు జూన్ 14వ తేదీ నాటికి సంబంధిత ఓడరేవుల నుంచి బయలుదేరాల్సి ఉంటుంది. టెండర్ల ప్రతిపాదన సమర్పణకు ఏప్రిల్ 15 చివరి తేదీ కాగా, ఇవి ఏప్రిల్ 23 వరకు చెల్లుబాటులో ఉంటాయి. భారతదేశ యూరియా ఉత్పత్తి ప్రధానంగా సహజ వాయువుపై ఆధారపడి ఉంటుంది. దేశీయంగా వినియోగించే సహజ వాయువులో మెజారిటీ భాగం పశ్చిమాసియా నుంచే దిగుమతి అవుతోంది. ప్రస్తుత ఉద్రిక్తతల వల్ల హోర్ముజ్ జలసంధి వద్ద రాకపోకలకు ఆటంకం కలగడంతో ఎల్‌ఎన్‌జీ కొరత ఏర్పడింది. ఈ ప్రభావంతో గత నెలలో దేశంలోని కొన్ని కీలక ఎరువుల ప్లాంట్లు ఉత్పత్తిని నిలిపివేయాల్సి వచ్చింది. అదే సమయంలో జూన్‌సెప్టెంబర్ వర్షాకాలంలో వరి, మొక్కజొన్న, సోయాబీన్ వంటి పంటల సాగు ప్రారంభం కానుంది. ఈ సీజన్‌కు దేశవ్యాప్తంగా సుమారు 39 మిలియన్ టన్నుల ఎరువులు అవసరమని ఎరువుల మంత్రిత్వ శాఖ అంచనా వేసింది. ప్రస్తుత నిల్వ 18 మిలియన్ టన్నులుగా ఉంది. మిగిలిన 21 మిలియన్ టన్నులను దేశీయ ఉత్పత్తి, ప్రస్తుత దిగుమతుల ద్వారా భర్తీ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

# ఆత్మనిర్భర భారత్ లక్ష్యం: మోదీ



**న్యూఢిల్లీ:** బిజెపికి కార్యకర్తలే బలమని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మోదీ మాట్లాడుతూ 'రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అనే విశాలమైన... పవిత్రమైన మర్రిచెట్టు నీడలో స్వచ్ఛమైన సంకల్పంతో, చిత్తశుద్ధితో రాజకీయాల్లోకి అడుగుపెట్టే స్ఫూర్తిని మేము పొందాం. కొన్ని దశాబ్దాల పాటు సంస్థ కోసం విధానాలు రూపొందించడానికే మేము మా శక్తిని అంకితం చేశాం. ఆ తర్వాత బిజెపి తనను తాను ఒక బలమైన, కార్యకర్తల ఆధారిత పార్టీగా తీర్చిదిద్దుకోవడంలో సర్వశక్తులూ ఒడ్డి కష్టి చేసిన సమయం ఆసన్నమైంది. సేవాభావంతో పనిచేయడానికి అంకితమైన పార్టీ సిద్ధాంతాలనే తమ జీవిత ఆదర్శాలుగా మలుచుకున్నాం. మరే పరిస్థితుల్లోనూ తమ విలువలతో రాజీపడని, అటువంటి విశాలమైన కార్యకర్తల సమూహాన్ని మేము నిర్మించాము' అని అన్నారు. 'మా ధ్యేయ సాధన ఇంకా కొనసాగుతూనే ఉంది. ఉమ్మడి పౌరస్మతి, ఒకే దేశంఒకే ఎన్నిక వంటి అంశాలపై దేశంలో తీవ్రమైన చర్చలు జరుగుతున్నాయి. ఈ దిశగా సానుకూల పురోగతి సాధిస్తాం. అభివద్ధి చెందిన భారతదేశాన్ని ఆత్మనిర్భర భారతదేశాన్ని నిర్మించడమే మా లక్ష్యం. ఈ లక్ష్యాన్ని సాధించడానికి మేము నిస్వార్థంగా పని చేస్తూనే ఉంటాం' అని మోదీ పేర్కొన్నారు. బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కోట్లాది మంది తమ కార్యకర్తలకు మరోసారి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని మోదీ అన్నారు.

# చిన్న సిలిండర్ల సరఫరా పెంపు




**న్యూఢిల్లీ:** ప్రపంచవ్యాప్తంగా చమురు, గ్యాస్ సంక్షోభం తీవ్రతరమవుతున్న వేళ భారత్‌లో ఎల్పీజీ కొరతపై ఆందోళనలు పెరిగాయి. ముఖ్యంగా హోర్ముజ్ జలసంధి ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరగడం, ఇరాన్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికలు జారీ చేయడంతో పరిస్థితి మరింత క్లిష్టమైంది. దీంతో దేశంలో ఎల్పీజీ సరఫరాను స్థిరంగా ఉంచేందుకు మోదీ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దేశంలో ఎల్పీజీ కొరతను ఎదుర్కొనేందుకు కేంద్ర ప్రభుత్వం ఐదు కిలోల చిన్న సిలిండర్ల (ఎఫ్‌టీఎల్ సిలిండర్లు) సరఫరాను పెంచింది. సాధారణంగా అందించే 14.2 కిలోల సబ్సిడీ సిలిండర్లకు భిన్నంగా... ఈ చిన్న సిలిండర్లు మార్కెట్ ధరలకు అందుబాటులో ఉంటాయి. వీటిని సమీప గ్యాస్ ఏజెన్సీల వద్ద నేరుగా కౌంటర్‌లో పొందవచ్చు. ఈ చిన్న సిలిండర్లకు డిమాండ్ పెరుగుతోంది. మార్చి 23 నుంచి ఇప్పటివరకు దేశవ్యాప్తంగా సుమారు 6.6 లక్షల సిలిండర్లు విక్రయమైనట్లు పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఎల్పీజీ కొరత సమయంలో ఈ సిలిండర్లు వినియోగదారులకు ఉపశమనం కలిగిస్తున్నాయి. ముఖ్యంగా, ఎఫ్‌టీఎల్ సిలిండర్లు కొనుగోలు చేయడానికి చిరునామా రుజువు అవసరం లేదు. కేవలం చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డు చూపిస్తే సరిపోతుంది. దీంతో ఎవరైనా సులభంగా ఈ సిలిండర్లు పొందడానికి వీలుంది. ఎల్పీజీ, పెట్రోల్, డీజిల్ నిల్వల విషయంలోనూ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. భయాందోళనలతో అధికంగా కొనుగోలు చేయవద్దని ప్రజలను కోరింది. బ్లాక్ మార్కెటింగ్, నిల్వలపై తనిఖీలు నిర్వహిస్తూ 3,700కు పైగా దాడులు చేసి, దాదాపు 1,000 షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఇప్పటివరకు 36 మంది డీలర్లపై సస్పెన్షన్ వేటు వేసింది. మరోవైపు, దేశంలోని రిఫైనరీలు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. గృహ అవసరాలు, రవాణా రంగాలకు సరఫరాకు ఎటువంటి అంతరాయం లేకుండా కొనసాగుతోందని తెలిపింది. రాబోయే రోజుల్లో ఎల్పీజీ సరఫరా పెరగడంతో పరిస్థితి మరింత మెరుగుపడే అవకాశాలు ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు.

# అరుణాచల్ సిఎం కుటుంబ సంస్థలపై విచారణ

## సుప్రీంకోర్టు ఆదేశం

**న్యూఢిల్లీ:** అరుణాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమా ఖండూ కుటుంబానికి చెందిన సంస్థలపై సుప్రీంకోర్టు సోమవారం సీబీఐ విచారణకు ఆదేశించింది. రెండువారాల్లోగా లిఖితపూర్వక నివేదిక సమర్పించాలని జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్‌వీ అంజారియాతో కూడిన ధర్మాసనం సిబిఐని ఆదేశించింది. 2015 జనవరి నుండి 2025 డిసెంబర్ మధ్య కాలానికి సంబంధించి ప్రజాపనులు, ఒప్పందాలు, కాంట్రాక్టుల అమలును ప్రాథమిక విచారణ పరిధిలోకి తీసుకోనుంది. సీబీఐకి పూర్తి సహకారం అందించాలని, ప్రత్యేక నోడల్ అధికారిని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. రికార్డులు ధ్వంసం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని స్పష్టం చేసింది. 16 వారాల్లోగా దర్యాప్తుపై స్టేటస్ రిపోర్టు సమర్పించాలని సీబీఐని కోరింది. ప్రభుత్వ కాంట్రాక్టులు, టెండర్లను ముఖ్యమంత్రి తన భార్య, తల్లి, మేనల్లుడికి చెందిన సంస్థలకు కేటాయించారంటూ 'సేవ్ మాన్ రీజియన్ ఫెడరేషన్', 'వలంటరీ అరుణాచల్ సేన' పిటిషన్లు దాఖలు చేశాయి. పేమా ఖండుకు సన్నిహితంగా ఉండే వ్యక్తులకు... ముఖ్యంగా భార్యతో సంబంధం ఉన్న నిర్మాణ సంస్థ మిసెస్ బ్రాండ్ ఈగల్స్‌కు పక్షపాతంగా కీలకమైన టెండర్లు కేటాయించారంటూ ఈ సంస్థలు 2024లో సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. తవాంగ్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యే, మిసెస్ అలయన్స్ ట్రేడింగ్ కో యజమాని అయిన పేమా మేనల్లుడు సెరింగ్ తాషికి నిబంధనలు ఉల్లంఘిస్తూ పనుల కాంట్రాక్టులు కేటాయించారని పిటిషన్‌లో పేర్కొన్నారు. విచారణ సందర్భంగా ఆ కాలంలో రాష్ట్రంలో కేటాయించిన మొత్తం కాంట్రాక్టుల్లో ఈ ఒప్పందాలు సుమారు మూడు శాతం మాత్రమే కలిగి ఉన్నాయని పిటిషనర్లు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి విచారణ నిష్పక్షపాతంగా ఉండకపోవచ్చని, స్వతంత్ర దర్యాప్తు చేపట్టాలని కోరారు. సుమారు రూ.1,245 కోట్ల విలువైన పనులు టెండర్ల ద్వారా కేటాయించారని, అదనంగా రూ.25 కోట్ల విలువైన పనులకు వర్క్ ఆర్డర్లు జారీ చేసినట్లు పిటిషనర్లు పేర్కొన్నారు.

## జాతీయ రహదారులపైకి పశువులు

# కేంద్రం, రాష్ట్రాలకు సుప్రీం నోటీసులు



**న్యూఢిల్లీ:** జాతీయరహదారుల పైకి పశువులు వస్తుండడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. జాతీయ రహదారులపై పశువులు తిరగడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ ప్రమాదాల్లో వాహనదారులతో పాటు మూగజీవాలు ప్రాణాలు కోల్పోతున్నాయని ఆవేదన వ్యక్తంచేసింది. ఆయా రహదారులపై వీధి పశువుల చొరబాటుపై నాలుగు వారాల్లోగా ప్రతిస్పందన తెలియజేయాలని కోరుతూ కేంద్రం, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ చేసింది. జాతీయరహదారికి పశువులను దూరంగా ఉంచాలంటూ దాఖలైన పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. రహదారుల పైకి పశువుల ప్రవేశాన్ని నివారించడానికి జాతీయ మార్గదర్శకాలు రూపొందించి... అమలుచేసేలా అధికారులను ఆదేశించాలని పిటిషనర్ కోరారు. పశువులు, ఇతర జంతువులు రాకుండా జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలలో ఫెన్సింగ్ ఏర్పాటుచేయాలని విజ్ఞప్తి చేశారు. పశువుల వల్ల జరిగే ప్రమాదాల బారినపడిన బాధితులకు పరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అత్యున్నత న్యాయస్థానాన్ని కోరారు.

## మదర్సాలో సోదాలు

# తుపాకులు, తూటాలు స్వాధీనం

**పాట్నా:** బిహార్‌లోని మోతిహారి జిల్లాలో పోలీసులు నిర్వహించిన ఆకస్మిక దాడులు సంచలనం సృష్టించాయి. నిఘా వర్గాల సమాచారంతో ఒక మదర్సా ప్రాంగణంపై పోలీసులు సోదా చేశారు. ఈ సోదాలో అక్రమ ఆయుధాలు, కీలక పత్రాలు లభ్యం కావడంతో స్థానికంగా కలకలం రేగింది. దీనిపై అధికారులు మాట్లాడుతూ ఈ దాడిలో ఒక పిస్టల్, తూటాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఏదైనా పెద్ద నేరానికి లేదా విధ్వంసానికి పాల్పడేందుకు ఇక్కడ కుట్ర జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఆయుధాలతో పాటు కీలక పత్రాలను కూడా స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. మోతిహరి ఎస్పీ స్వర్ణ ప్రభాత్ మాట్లాడుతూ ఈ మదర్సాలో ఆయుధాల క్రయవిక్రయాలు జరుగుతున్నాయని, పెద్ద నేరానికి ప్రణాళికలు రచిస్తున్నారని ముందస్తు సమాచారం అందింది. దీంతో చకియా డీఎస్పీ సంతోష్ కుమార్, ఎస్‌హెచ్‌ఓ మున్నా కుమార్ నేతృత్వంలో ప్రత్యేక బందం మదర్సాపై దాడులు నిర్వహించింది. ఈ ఆపరేషన్ సందర్భంగా ముగ్గురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. కేసు తీవ్రత దృష్ట్యా డాగ్ స్క్వాడ్, ఫోరెన్సిక్ బందాలను పిలిపించి సోదాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. మదర్సా ప్రాంగణాన్ని సీల్ చేసి, భారీ భద్రత ఏర్పాటు చేశామన్నారు.

# మాజీ ఆర్మీ ఉద్యోగి అమానుషం

## జామకాయ కోసినందుకు చిన్నారికి చిత్రహింసలు

**న్యూఢిల్లీ:** ఓ చిన్నారి (4)పై మాజీ ఆర్మీ ఉద్యోగి దారుణానికి ఒడిగట్టాడు. తన ఇంట్లో చెట్టునుంచి జామకాయ తెంచిందన్న కోపంతో చిన్నారి కాళ్లు, చేతులు కట్టేసి చిత్ర హింసలకు గురి చేశాడు. ఈ సంఘటన హిమాచల్ ప్రదేశ్‌లో ఆలస్యంగా వెలుగు చూసింది. నా జిల్లాలో ఓ గ్రామానికి చెందిన మాజీ ఆర్మీ ఉద్యోగి ఇంట్లో జామ చెట్టు ఉంది. దానికి పెద్ద సంఖ్యలో జామకాయలు కాశాయి. అదే గ్రామానికి చెందిన ఓ చిన్నారి చెట్టుకు ఉన్న జామకాయను తెంచింది. ఇది చూసిన మాజీ ఆర్మీ ఉద్యోగి బాలికపై రెచ్చిపోయాడు. బాలిక కాళ్లు, చేతులు కట్టేసి చిత్ర హింసలు పెట్టాడు. విడిచిపెట్టమని బాలిక ఎంత బతిమాలినా అతడి మనసు కరగలేదు. బాలిక అరుపులు విన్న ఓ వ్యక్తి అటువైపు వచ్చాడు. ఆ వ్యక్తిని చూడగానే 'అంకుల్, నన్ను కాపాడండి' అంటూ బాలిక వేడుకుంది. ఆ వ్యక్తి బాలికను విడిపించే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. కొద్దిసేపటి తర్వాత పెద్ద సంఖ్యలో జనం అక్కడికి వచ్చారు. బాలికను విడిపించి తీసుకెళ్లిపోయారు. ఇక, ఈ సంఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వైరల్ వీడియో జిల్లా అధికారులు, పోలీసుల దష్టికి వెళ్లింది. పోలీసులు విచారణ చేపట్టారు. బాలికను వైద్య పరీక్షల నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. స్థానిక పోలీసులు సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మాజీ ఆర్మీ ఉద్యోగిపై నెటిజన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అతడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఎంపిలుగా శరద్ పవార్, అథవాలే ప్రమాణం





**న్యూఢిల్లీ:** పశ్చిమ బెంగాల్, ఒడిశా, తమిళనాడు, మహారాష్ట్ర నుంచి ఎన్నికైన ఎంపిలు రాజ్యసభలో సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఎన్‌సిపి ఎస్‌సిపి అధ్యక్షుడు శరద్ పవార్, కేంద్రమంత్రి రాందాస్ అథవాలే, డిఎంకె నేత తిరుచ్చి శివ ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ఆయా పార్టీలకు చెందిన ప్రముఖ నేతలంతా హాజరయ్యారు. గత నెల ఆయా రాష్ట్రాల్లో రాజ్యసభ ఎన్నికలు జరిగాయి. బిహార్‌లో అనూహ్యంగా నితీశ్ కుమార్ రాజ్యసభకు పోటీ చేసి గెలుపొందారు. దీంతో ఆయన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయనున్నారు. ఆయన వారసుడిగా బిజెపి వ్యక్తి రానున్నారు. అయితే ఆ వారసుడి ఎవరన్నది అధిష్ఠానం ఇంకా తేల్చడం లేదు. ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత ఎంపిక జరగొచ్చని వార్తలు వినిపిస్తున్నాయి.

# సునేత్ర పవార్‌కు ఝలక్.. బారామతి బరిలో కాంగ్రెస్



**ముంబయి:** మహారాష్ట్ర రాజకీయాల్లో మరో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. బారామతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఉప ఎన్నిక నేపథ్యంలో అజిత్ పవార్ భార్య సునేత్ర పవార్‌కు ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. సునేత్ర పవార్ విజ్ఞప్తిని కాంగ్రెస్ అధిష్ఠానం తిరస్కరించింది. దీంతో, ఉప ఎన్నికను ఏకగ్రీవం చేయాలనుకున్న ఆమె ప్రయత్నం విఫలమైంది. మహారాష్ట్ర డిప్యూటీ సీఎంగా ఉన్న అజిత్ పవార్ ఇటీవలే విమాన ప్రమాదంలో మరణించిన విషయం తెలిసిందే. ఆయన మరణం కారణంగా బారామతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఉప ఎన్నికలు నిర్వహించాల్సిన పరిస్థితి వచ్చింది. ఈ స్థానం నుంచి ఆయన భార్య సునేత్ర పవార్ పోటీలో నిలబడ్డారు. బారామతి నుంచి సునేత్ర ఏకగ్రీవంగా ఎన్నిక కావాలని ఆకాంక్షించారు. ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీతో ఆమె చర్చలు జరిపారు. మహారాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు హర్షవర్ధన్ సప్కల్‌ను కలిశారు. పోటీలో కాంగ్రెస్ అభ్యర్థి దిగకుండా ఉండాలనే ప్రయత్నాలు చేశారు. కానీ, అభ్యర్థిని పోటీలో దింపాలని కాంగ్రెస్ నిర్ణయం తీసుకుంది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖడ్గే న్యాయవాది ఆకాష్ విశ్వనాథ్ మోర్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు. మరోవైపు, ఆమె ఉద్ధవ్ ఠాక్రేను కూడా సంప్రదించారు. ఇప్పటికీ శివసేన యూబీటీ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఆ పార్టీ నేత సంజయ్ రౌత్ అన్నారు. ఆమె బిజెపితో పొత్తులో ఉన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకుంటున్నట్లు చెప్పారు.



# 5 అసెంబ్లీ ఎన్నికలు బిజెపికి కఠిన పరీక్ష

2026 సంవత్సరం అసెంబ్లీ ఎన్నికల రౌండ్ అప్పుడే సమీపించింది. ఐదులో మూడింటి – కేరళ, అసోం, పుదుచ్చేరి (యుటి) – అసెంబ్లీలకు ఈనెల 9న పోలింగ్ జరుగుతుంది. కాగా తమిళనాడులో ఏప్రిల్ 23, పశ్చిమ బెంగాల్‌లో రెండు విడతల్లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో ఎన్నికల కమిషన్ పోలింగ్ నిర్వహిస్తుంది. మొత్తం ఐదు అసెంబ్లీల ఓట్ల లెక్కింపు మే 4. మొత్తంగా చూస్తే గణాంకాలు ఇలా ఉన్నాయి : అర్హులైన ఓటర్లు 17.4 కోట్లు, నియోజకవర్గాలు 824; పోలింగ్ కేంద్రాలు 2.19లక్షలు; ఎన్నికల నిర్వహణ సిబ్బంది 25 లక్షలు. ప్రస్తుత ఎన్నికల్లో అధికారంలోని పార్టీల పాలనతీరుపై ప్రతిపక్షాలు, ప్రజల స్క్రూటినీ కన్నా రెండు ఇతరేతర అంశాలు ఆలోచనలను ఆక్రమించాయి. ఒకటి, భారత ఎన్నికల కమిషన్ అమలు చేస్తున్న ఓటర్ల జాబితాల ప్రక్షాళన. ఎన్నికలకు ముందు ఈ ప్రక్రియను కమిషన్ ప్రారంభించటం, ఒక్కొక్క రాష్ట్రంలో పదుల లక్షల సంఖ్యలో పేర్లు తొలగించటం సర్వత్రా చర్చనీయాంశంగా ఉంది. బెంగాల్‌లో దీనిపై పెద్ద పోరాటమే జరుగుతోంది. రెండు, పశ్చిమాసియాలో యుద్ధం. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త దాడితో దేశవ్యాప్తంగా ఆయిలు, గ్యాస్ ధరలు, వస్తువుల ధరలు పెరిగి ప్రతి ఇంట్లో చర్చనీయాంశంగా ఉంది. ధరల పెరుగుదలకు యుద్ధం కారణం అని తెలుస్తున్నా, మోదీ ప్రభుత్వం ముందు జాగ్రత్తలు తీసుకోకపోవటాన్ని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ట్రంప్‌కు లొంగుబాటు ప్రదర్శించి మోదీ దేశ ఆత్మగౌరవానికి భంగం కలిగించారన్న భావన విద్యావంతుల్లో, మధ్యతరగతుల్లో ఉంది. ఓటు వేసేటప్పుడు, ముఖ్యంగా వంటింటి ఖర్చులు గుర్తుకురాకమానవు!

అస్సోం మినహా మిగతా మూడు రాష్ట్రాలు బిజెపి ఏకఛత్రాధిపత్యం ఆకాంక్షను నిరోధిస్తున్న ప్రతిపక్షపార్టీల పరిపాలనలో ఉన్నాయి. అయినా బెంగాల్ లాగా ఒంటరిగానో, తమిళనాడు, కేరళలాగా కూటముల ద్వారానో (డబుల్ ఇంజిన్ సర్కార్ తదితర ప్రలోభాల ప్రచారంతో) అధికారం కోసం బిజెపి వెంపర్లాడుతున్నది. కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరిలో స్థానిక పార్టీ రంగస్వామి కాంగ్రెస్‌తో కలిసి ఏలుబడి సాగిస్తున్నది. భౌగోళికంగా చూసినా అసోం, పశ్చిమ బెంగాల్‌లు దేశ ఈశాన్య, తూర్పు భాగంలో, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి దేశ దక్షిణ భాగంలో ఉన్నాయి. అందువల్ల రాజకీయంగానేకాక సాంస్కృతికంగా, జాతీయోద్యమ ప్రభావంలో ఈ రాష్ట్రాలమధ్య ఎంతో భిన్నత్వం ఉంది. కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు జాతీయోద్యమం, కమ్యూనిస్టు ఉద్యమం, నాస్తికవాదం, సంఘ సంస్కరణోద్యమాలు సనాతన ధర్మం పేరుతో సాగే దురాచారాలకు వ్యతిరేకంగా ప్రభావవంతమైన పోరాటాలు సాగించిన చరిత్ర కలవి. అందువల్లనే హిందువులు అత్యధిక మెజారిటీగా ఉన్నప్పటికీ హిందూత్వశక్తులకు ఈ రాష్ట్రాల్లో స్థానబలం దొరకలేదు. ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి ఇతర హిందూత్వ నాయకులు ఈ రాష్ట్రాల్లో బయట వ్యక్తులుగానే లేదా ఉత్తరాది వారుగానే పరిగణించబడుతున్నారు. అయినా కేంద్రప్రభుత్వాన్ని అడ్డంపెట్టుకుని హిందూత్వశక్తులు ఈ రాష్ట్రాల్లో కూడా ముస్లింలను బూచిగా చూపే తప్పుడు ప్రచారంతో విభజనవాద రాజకీయం సాగిస్తున్నారు. కేరళలో రాజకీయం రెండు కూటముల మధ్య (కమ్యూనిస్టుల ఎల్‌డిఎఫ్, కాంగ్రెస్ వారి యుడిఎఫ్) దీర్ఘకాలంగా విభజించబడి ఉన్నందున బిజెపికి అసెంబ్లీలో అడుగుపెట్టటమే కష్టంగా ఉంది. ఈ పర్యాయం వారి లక్ష్యం అధికారం కాదు – రెండు, మూడు సీట్లు సంపాదించటం. తమిళనాడులో మాజీ ముఖ్యమంత్రి జయలలిత మరణానంతరం ఎఐఎడిఎంకె గ్రూపులను ఐక్యం చేయటం ద్వారా, కేంద్రంలోని అధికారం ఉపయోగించి రాష్ట్ర ప్రభుత్వంపై ప్రభావం చూపి రాష్ట్రంలో బలపడటానికి బిజెపి నాలుగేళ్లపాటు చేసిన ప్రయత్నం ఫలించలేదు. గత ఐదేళ్లలో డిఎంకె పాలన కాలంలో ఎఐఎడిఎంకె అంతర్గత వ్యవహారాల్లో వేలుపెట్టేందుకు బిజెపి ప్రయత్నించింది. తమతో పొత్తు కావాలనుకుంటే రాష్ట్ర బిజెపి అధ్యక్ష పదవి నుంచి అన్నామలైని తొలగించాలన్న అన్నా డిఎంకె నేత ఇ.పళనిస్వామి డిమాండ్‌కు అమిత్ షా తలొగ్గక తప్పలేదు. ఇప్పుడు అన్నామలైకి పోటీ చేసేందుకు పార్టీ టిక్కెట్ కూడా లభించలేదు. ఎఐఎడిఎంకె షరతులపై సీట్ల కేటాయింపుకు అంగీకరించింది. మరో గమనార్హమైన అంశం – తమిళనాడులో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడుతుందని, బిజెపి అందులో భాగస్వామి అవుతుందని అమిత్ షా అంతటివాడు స్వయానా ప్రకటిస్తే ఎఐఎడిఎంకె మాత్రం తమ సొంత ప్రభుత్వమే ఏర్పడుతుందని, అందులో ఇతరులకు స్థానం ఉండదని తమిళనాడు సాంప్రదాయాన్ని వక్కాణిస్తున్నది. డిఎంకె – బలమైన కూటమి, సుపరిపాలన రికార్డును ప్రచారం చేస్తున్నది. అధికారంలో భాగస్వామ్యం కోరిన కాంగ్రెస్‌కు తిరస్కారం ఎదురైంది. సినీనటుడు విజయ్ సొంత పార్టీతో ఎన్నికల రంగంలో ప్రవేశించటం తమిళ రాజకీయాల్లో కొత్త పరిణామం. అతను అధికారం నాదే అంటుంటే, ఇలాంటివారు తమిళ రాజకీయాల్లో కొత్త కాదు అంటున్నాయి ద్రవిడ పార్టీలు. విజయ్‌తో పొత్తుకు బిజెపి తీవ్రంగా ప్రయత్నించి విఫలమైంది. అతని ఆఖరు సినిమా విడుదల కాకుండా అడ్డుకోగలిగింది.

పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ నాయకత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ వరుసగా నాల్గవసారి అధికారంకోసం బెంగాలీ సంస్కృతి ఆత్మగౌరవం పేరుతో అవిరామ పోరాటం చేస్తోంది. బిజెపి గత రెండు ఎన్నికల్లో వలె సర్వశక్తులు ఒడ్డుతూ, ఒకవైపు 'సర్' ద్వారా భారీగా ఓట్ల తొలగింపు, మరోవైపు 'ముస్లిం చొరబాటు దారుల' బూచిని చూపుతూ అధికారం మాదే అంటోంది. కాగా గత రెండు ఎన్నికల్లో (2016, 2021) సర్దుబాటుతో పోటీ చేసి నిష్ఫలమైన వామపక్ష సంఘటన, కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో విడివిడిగా పోటీ చేస్తున్నాయి. కాగా సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ లెఫ్ట్‌ఫ్రంట్‌తో పొత్తుతో 11 సీట్లలో పోటీ చేస్తున్నది.

అసోంలో బిజెపి సంకీర్ణ ప్రభుత్వం మూడవసారి అధికారం ఆశిస్తోంది. కాంగ్రెస్ పార్టీ కూటమి గట్టి పోటీ ఇస్తోంది. ఇక్కడ కూడా బిజెపిది పాతపాటే – ముస్లిం చొరబాటుదారుల ఏరివేత, కాంగ్రెస్‌పై దుష్ప్రచారం. కాంగ్రెస్‌ది గతించిన కాలం. వర్తమానం బిజెపిది. ఓటర్లు వర్తమానం నుంచే ప్రభావితం కావటం సహజం. ●



## పాకిస్థాన్ బెదిరింపులపైనా మోదీ స్పందించలేదు

కోల్‌కతాను లక్ష్యంగా చేసుకుంటామని పాకిస్థాన్ రక్షణ మంత్రి హెచ్చరిస్తుంటే, మోదీ మౌనం వహించడం దారుణం. పాకిస్థాన్ రక్షణ మంత్రి చేసిన ప్రేలాపనలను బంగాల్‌లో సభలో ప్రధాని ఎందుకు ప్రస్తావించలేదు? పాక్ కోల్‌కతాపై దాడి చేస్తామని చెప్పినప్పుడు, మేం కఠిన చర్యలు తీసుకుంటాం అని మోదీ ఎందుకు అనలేదు? దేశానికి వచ్చే ఏ బెదిరింపునైనా మనం ఎలాగైతే అంగీకరించమో, అలాగే కోల్‌కతాకు వచ్చే హెచ్చరికలను కూడా మేం చూస్తూ ఊరుకోం'.

– బంగాల్ ముఖ్యమంత్రి
మమతా బెనర్జీ

World Health Day



## ఆరోగ్యకర పౌర సమాజంతోనే సమగ్రాభివృద్ధి

ఆరోగ్యమే ప్రగతికి సోపానం. ఆరోగ్యమే మహాభాగ్యం. శారీరక మానసిక ఉల్లాసానికి ఊతం సంపూర్ణ ఆరోగ్యమే. దీర్ఘాయువు, మహదానంద హేతువు కేవలం మన ఆరోగ్యం మాత్రమే. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వచనం ప్రకారం శారీరక, మానసిక, సామాజిక, భావోద్వేగ సమతుల్యత మాత్రమే సంపూర్ణ ఆరోగ్యమని, కేవలం జ్వరం లేకపోవడం ఆరోగ్యం కాదని వివరించడం జరిగింది. ఏవీ లేకపోయినా ఆరోగ్యం వరంగా పొందిన వారు మాత్రమే భాగ్యవంతులని, అన్నీ ఉండి కూడా ఆరోగ్య సమస్యలు ఉన్న వారు నిరు పేదలుగానే పరిగణించాలి. నేటి అత్యాధునిక వేగవంతమైన డిజిటల్ యుగంలో పర్యావరణ కాలుష్యం, ఆహారపు అలవాట్లు, జీవనశైలిలో మార్పులు ఆరోగ్యాన్ని నిశ్శబ్దంగా హరిస్తూనే ఉన్నాయి, ఆసుపత్రుల గిరాకీలు పెరుగుతూనే ఉన్నాయి.

**ప్రపంచ ఆరోగ్య దినోత్సవం-2026 ఇతివృత్తం:**

ప్రపంచ ఆరోగ్య సంస్థను ఏర్పాటు చేసిన శుభ సందర్భానికి గుర్తుగా 1950 నుంచి ప్రతి ఏట 07 ఏప్రిల్‌న విశ్వవ్యాప్తంగా ప్రపంచ ఆరోగ్య దినం లేదా వరల్డ్ హెల్త్ డేను పాటించుట ఆనవాయితీగా మారింది. ప్రపంచ దేశాల ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, పలు ఇతర సంస్థలు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం – 2026ను ఆరోగ్యం కోసం అందరం కలిసి : వైజ్ఞానిక శాస్త్రాన్ని తోడుగా చేసుకొని (టుగెదర్ విత్ హెల్త్ : స్టాండ విత్ సైన్స్) అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేస్తున్నారు. నేటి మాతాశిశు ఆరోగ్యమే రేపటి సౌభాగ్య భవితకు పునాది అని ప్రచారం చేయడం తప్పనిసరి. మాతృ శిశు మరణాలను కట్టడి చేయడం, గర్భిణులకు పోషకాహారం అందించడం, నవజాత శిశువులను పూలలో పెట్టి కాపాడుకోవడం, మహిళాలోక ఆరోగ్యానికి ఊపిరులూదడం లాంటివి నిరంతరం విధిగా కొనసాగాలి. నేటి ఆధునిక యుగంలో సహితం సాలీనా 3 లక్షల గర్భిణి స్త్రీలు మరణించడం, 2 మిలియన్లకు పైగా శిశువులు తొలి మాసంలోనే ప్రాణాలు వదలడం, 2 మిలియన్స్ బిడ్డలు గర్భంలోనే ప్రాణాలొదలడం విచారకరం.

**సరళ జీవనశైలిని విధిగా పాటించడం:**

వేకువజామున నిద్ర లేవడం, నిత్యం శారీరక వ్యాయామం చేయడం, సరళ ఆహారపు అలవాట్లను పాటించడం, తగు సమయం నిద్ర పోవడం, సమయ పాలన పాటిస్తూ దినచర్యను అనుసరించడం, ఆశావహ దృక్పథంతో ముందుకు సాగడం, దురలవాట్లకు దూరంగా ఉండడం, రాత్రి 9 గంటలకు నిద్రించే అలవాటు చేసుకోవడం, పోషకాహారం పరిమితంగా తీసుకోవడం లాంటివి సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదిస్తాయని తెలుసుకొని అనుసరించే ప్రయత్నం చేద్దాం. ప్రజలకు ఆరోగ్యకర జీవనశైలి పట్ల అవగాహన కల్పించడం, వ్యాధుల వ్యాప్తి పట్ల వివరణలు, మానసిక ఆరోగ్య ప్రాధాన్యం, వైద్య ఆరోగ్య రంగానికి నిధుల కేటాయింపులో పెద్ద పీట వేయడం, మాతాశిశు ఆరోగ్యం గూర్చి ప్రచారం చేయడం, ఆరోగ్యాన్ని మింగజూస్తున్న దురలవాట్ల పట్ల హెచ్చరికలు చేయడం లాంటివి ఈ రోజున నిర్వహించడం జరుగుతుంది. ఆరోగ్యకర కుటుంబాలు, పౌర సమాజానికి పునాదులు మాతా శిశు ఆరోగ్య పరిరక్షణ మాత్రమే అని తెలుసుకుంటూ, నేటి వైద్య ఆరోగ్య పెట్టుబడి రేపు వందల రెట్ల అభివృద్ధికి పునాదులుగా మారతాయని తెలుసుకుందాం.

సమోన్నత సంతోషం, కుటుంబ శ్రేయస్సు, శాంతియుత సమాజ నిర్మాణానికి ఆరోగ్యమే వరప్రసాదమని తెలుసుకుందాం. నేటి తల్లులు, రేపటి తరాలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని బహుమతిగా అందజేద్దాం.

*(07 ఏప్రిల్ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా)*

# ఇప్పటికైనా దేశ ఆత్మగౌరవాన్ని మోదీ పునరుద్ధరిస్తారా?



ఎం. కోటేశ్వరరావు

కాలం కలిసి రాకపోతే తాడే పామై కరుస్తుందన్నది ఒక లోకోక్తి. తన కు ఎదురులేదన్నట్లుగా నల్లేరు మీద బండిలా నడుస్తున్న నరేంద్రమోడీ పరిస్థితి అలాగే ఉందా? కాలవైపరీత్యం గాకపోతే పొగిడిన మీడియా నోళ్లే అపహాస్యపు శీర్షికలు పెడతాయని ఎవరైనా ఊహించారా! తాజాగా ఒక వార్త శీర్షిక ఇలా ఉంది. ''ఇరాన్ యుద్ధ పరిహాసం: ఏడు సంవత్సరాల్లో తొలిసారి గా టెహరాన్ నుంచి చమురు తెచ్చుకోనున్న భారత్ ''. ఆంగ్లలో ఐరనీ అనే పదానికి పరిహాసం, ఎగతాళి, గేలి ఇలా పర్యాయపదాలు ఎన్నో ఉన్నాయి. మీడియా ఇలాంటి శీర్షిక పెట్టటానికి కారకులు ఎవరు? కచ్చితంగా నరేంద్రమోడీ తప్ప మరొకరు కాదు. అమెరికాను పక్కన పెట్టి హార్ముజ్ జలసంధిని తెరిపించేందుకు ఐరోపాలోని ధనిక దేశాలు ప్రారంభించిన ప్రక్రియలో భాగంగా బ్రిటన్ కోరిక మేరకు 60దేశాల జాబితాలో మనం కూడా చేరాము. ఇది డోనాల్డ్ ట్రంప్‌కు కోపం తెప్పిస్తుందో ఏం పాడో, లేకపోతే ''అనుమతి'' ఇచ్చాడా, ఏదైనా జరిగి ఉండవచ్చు, ఇంకా ఇలాంటి వాటిని ఎన్ని చూడాల్సి వస్తుందో ! ఇరాన్‌పై దాడులు ప్రారంభమైన తరువాత జరిగిన పరిణామాలను కాషాయదళాలు మింగా కక్కలేకుండా ఉన్నాయి. కడుపులో ఉన్న ఇరాన్ వ్యతిరేకతను వెల్లడించలేరు, ఇజ్రాయెల్, అమెరికా అనుకూలతను దాచుకోలేని ఒక మానసిక స్థితి, దీనికి చికిత్స లేదు.

ఒక నాడు మన దిగుమతుల్లో ఇరాన్ చమురు అగ్రభాగాన ఉంది. అలాంటిది 2019 నుంచి కొనుగోలు నిలిపివేశాము.మనకు ఎక్కడ లబ్ది ఉంటే అక్కడ కొనుక్కుంటాము అని చెప్పిన కేంద్ర ప్రభుత్వం ఇతర దేశాలతో పోల్చితే ఇరాన్ చమురు ధర పెరిగిందనా, నాణ్యత పడిపోయిందనా ? ఎందుకు నిలిపివేసినట్లు, తిరిగి ఎందుకు కొనుగోలు చేస్తున్నట్లు ? జవాబుదారీ తనంలో '' ఘనత '' వహించిన పెద్దలు నోరు, మెదపరు, ఎందుకంటే దేశం కోసం ధర్మం కోసం మౌనంగా ఉన్నాం అంటారు. ఏం జరిగినా నోర్మూసుకొని ఉండాలని ఏ సనాతన ధర్మం, ఏ పురాణాలు, ఇతిహాసాలు చెప్పాయి. పాండవులకు అన్యాయం జరిగితే శ్రీకృష్ణుడి రాయబారం, సీతను తిరిగి తనవద్దకు పంపి యుద్ధాన్ని నివారించాలని వాలి కుమారుడు అంగదుడిని శాంతి సందేశంతో రావణుడి వద్దకు పంపిన రాముడు (ఇప్పుడు ఇరాన్ యుద్ధంలో మధ్యవర్తి పాత్ర పోషిస్తామన్న పాకిస్తాన్‌ను బ్రోకర్ అని చౌకబారుగా వర్ణించిన పెద్దలు ఇతిహాసాల్లో జరిగిందాన్ని కూడా అలాగే అంటారేమో ఖర్మ) గురించి చదువుకున్నాం.అందని ద్రాక్ష పుల్లన అన్నట్లు మనలను ఎవరూ నమ్మని కారణంగా ఎవరూ పిలవటం లేదు, పెద్దరికం వహించాలని కోరటం లేదు గనుక దళారీ అని కసి తీర్చుకున్నాం. ఇప్పుడు మరి 60దేశాల చొరవలో మన పాత్రను ఎలా వర్ణిస్తారో తెలియదు.

డోనాల్డ్ ట్రంప్ బెదిరిస్తే మనం మిత్రదేశమైన ఇరాన్ నుంచి చమురు దిగుమతులు నిలిపివేసి అమెరికాను ''సంతుష్టీకరించేందుకు '' ప్రయత్నించాం. ఇప్పుడు అదే అమెరికా, కావాలంటే ఇరాన్ చమురు కొనుక్కోవచ్చు అని చెప్పగానే ఉరుకులు పరుగులతో ఎగబడ్డాం.రెండూ మోడీ ఏలుబడిలోనే జరిగాయి.ఎంత ఆత్మగౌరవం ! ఇరాన్ నుంచి పింగ్ షన్ అనే చమురు టాంకరు ఆరులక్షల పీపాల చమురుతో బయలుదేరి గుజరాత్‌లోని వాడినర్ రేవుకు చేరనుందని వార్తలు. ఇరాన్, ఇతర దేశాల దగ్గర మన గౌరవం పెరిగిందా తరిగినట్లా ? రష్యా చమురు సంగతి కూడా అంతే అనుకోండి. అమెరికా ఆంక్షలను ధిక్కరించి మాస్కో నుంచి చమురు దిగుమతి చేసుకోలేదా అని అడ్డు సవాళ్లు విసిరే వారు టెహరాన్ నుంచి ఎందుకు నిలిపివేశారో చెప్పాలి. మతకోణం ఉందంటే ఉలిక్కిపడతారా ? అమెరికా ఆడించినట్లు ఆడి 145 కోట్ల ప్రజల దేశం పరువు ఎవరు తీశారు ? ఇరాన్ విషయంలో అమెరికా తన లక్ష్యాలను గుట్టుచప్పుడు కాకుండా మార్చుకుంది, హార్ముజ్ జలసంధి నుంచి మీ చమురు మీరు తెచ్చుకోండి మేం చేసేదేమీ లేదని చేతులెత్తేశాడు ట్రంప్. మనం మాత్రం అతగాడి తోకపట్టుకు నడిచి ఇప్పుడు వ్రతం చెడ్డా ఫలం దక్కని స్థితిలో పడ్డాం.ఏం గతంలో వద్దన్నారుగా, ఇప్పుడు కావాల్సి వచ్చిందా అని ఇరాన్ అనలేదు గనుక సరిపోయిందిగాని, అని ఉంటే ? అమెరికా మబ్బులను చూసి చేతిలోని ముంతలో నీరు పారపోసుకోకూడదని గ్రహిస్తారా! అమెరికా మీద వ్యతిరేకతతో ఎత్తుగడగా భారత్ పట్ల ఇరాన్ అనుకూలంగా వ్యవహరించిందని, పోరు ముగిసిన తరువాత కూడా అదే విధంగా ఉంటుందా అనే సందేహాలు ఉన్నాయి.

> ఇరాన్ నుంచి ఆయిలు, ఎల్‌ఎన్‌జి కొనుగోలు చేస్తున్నట్లు భారత ప్రభుత్వం శనివారం అధికారికంగా ధృవీకరించింది. పశ్చిమాసియా యుద్ధం మొదలయిన తర్వాత రష్యా, ఇరాన్‌ల నుంచి తాత్కాలికంగా ఆయిలు కొనుగోలు చేయవచ్చని అధ్యక్షుడు ట్రంప్ 'అనుమతి' ఇచ్చాకే ఆ రెండు దేశాలనుంచి భారత్ కొనుగోళ్ల పునఃప్రారంభమైనాయి. అయితే ట్రంప్ 'మినహాయింపుల గడువులు' దగ్గర పడుతున్నాయి. రష్యా నుంచి ఆయిలు కొనుగోలుకు ట్రంప్ భారత్‌కు నిర్దిష్టంగా ఇచ్చిన మినహాయింపు ఆదివారం ముగిసింది. అన్ని దేశాలకూ ఇచ్చిన జనరల్ మినహాయింపు ఏప్రిల్ 11న ముగుస్తుంది. ఇరాన్ ఆయిలు కొనుగోలుకు అమెరికా ఆంక్షలనుంచి ఇచ్చిన మినహాయింపు ఏప్రిల్ 19న ముగుస్తుంది. చాబహార్ ఓడరేవును వినియోగించుకునేందుకు ట్రంప్ భారత్‌కు ఇచ్చిన 6 మాసాల మినహాయింపు ఏప్రిల్ 26న ముగుస్తుంది. ఈ మినహాయింపులు ట్రంప్ పొడిగిస్తాడా? ట్రంప్ ఆంక్షలు పునరుద్ధరిస్తే భారత్ ధిక్కరిస్తుందా? స్పష్టత రావాల్సి వుంది.

ఇదిలా ఉండగా ఏప్రిల్ నాలుగవ తేదీన గుజరాత్ వాడినార్ రేవుకు చేరనుందని చెప్పిన ఇరాన్ నౌక మూడు రోజులుగా ప్రయాణ దిశ మార్చుకొని చైనా వైపు పయనిస్తున్నదని శుక్రవారం నాడు నౌకల కదలికలను నమోదు చేసే కెప్లర్ సంస్థ పేర్కొన్నది. అయితే వాణిజ్య నౌకలు ఎప్పుడు దిశమార్చుకుంటాయో తెలియదని నౌకనుంచి అందుతున్న సంకేతాలను బట్టి చివరకు అది ఎక్కడకు చేరేది చెప్పలేమని కూడా తెలిపింది. ఎందుకు ఇలా జరిగింది అన్న ప్రశ్నకు రిటోలియా అనే సంస్థ చెప్పినదాని ప్రకారం గతంలో 30 నుంచి 60 రోజుల వరకు చెల్లింపులకు గడువు ఇచ్చేవారని, ఆ చమురును అమ్మింది ఎవరో, కొనుగోలు చేసింది ఎవరో కూడా వెల్లడి కాలేదని, ఇప్పుడు ఆ షరతులను కఠినతరం గావించటం కారణం కావచ్చంటున్నారు. చెల్లింపుల సమస్య పరిష్కారమైతే తిరిగి భారత్ వైపు ప్రయాణించవచ్చని కూడా రిటోలియా పేర్కొన్నది.వాడినార్‌లో రష్యా కంపెనీ రోస్‌నెఫ్ట్‌కు చెందిన నయారాఎనర్జీ సంస్థ ఏడాదికి రెండు కోట్ల టన్నుల సామర్ధ్యం గల చమురు శుద్ధి కర్మాగారాన్ని నిర్వహిస్తున్నది.

అమెరికా తన రాజకీయ ప్రయోజనం, ఆధిపత్యం, ఇరాన్ చమురును కొల్లగొట్టేందుకు, ఇజ్రాయెల్ కోసం చేసే రాజకీయాల్లో భాగంగా టెహరాన్‌పై ఆంక్షలు విధించింది. అక్కడి నుంచి చమురు కొనుగోలు చేసే వారి తాటవలుస్తామని ట్రంప్ బెదిరించాడు.చైనా మరికొన్ని దేశాలు ఖాతరు చేయకుండా దిగుమతులు చేసుకున్నాయి. అంతకు ముందు 2018–19లో మన దిగుమతి అవసరాల్లో 10–12శాతం అంటే 23–24 మిలియన్ టన్నుల ముడి చమురు ఇరాన్‌నుంచి దిగుమతి చేసుకున్నాం. ట్రంప్ 2019లో ఆంక్షలు విధించటంతో ఆ ఏడాది మే నెల నుంచి క్రమంగా తగ్గించి 2019–20లో రెండు మిలియన్ టన్నులకు పరిమితం చేసి తరువాత పూర్తిగా నిలిపివేశాం. అంతకు ముందు మనదేశానికి రాయితీలతో పాటు అప్పుకూడా ఇచ్చింది. వాటినే నరేంద్రమోడీ యుపిఏ ప్రభుత్వం చేసిన చమురు అప్పును తాను తీర్చాల్సి వచ్చిందని ప్రచారం చేయటమే గాక ఆ పేరుతో సెస్సులు, ఇతర భారాలను మోపిన అంశాన్ని గుర్తుకు తెచ్చుకోవాలి. తరువాత రష్యా నుంచి కొనుగోలు చేశాము, దాని మీద కూడా ఆంక్షలు విధించటంతో గరిష్టంగా రోజుకు 20లక్షల పీపాల దిగుమతిని ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరిలో సగానికి తగ్గించుకున్నాం. ఇరాన్‌పై దాడులు ప్రారంభించిన ట్రంప్ రష్యా, ఇరాన్ నుంచి చమురు తెచ్చుకోవచ్చు అంటూ మనకు ''అనుమతి'' ఇచ్చాడు. ఇప్పుడు గతంలో ఇచ్చిన రాయితీని మనం కోల్పోయాము, మార్కెట్ ధరలకు కొనుగోలు చేయాల్సి వస్తోంది.ఎందుకీ దుస్థితి ?

యుద్ధం కారణంగా ఇప్పటికే జనం మీద భారాలు మోపటం ప్రారంభించారు,పవర్ పెట్రోల్, పరిశ్రమల్లో వాడే డీజిల్, ఇథనాల్ లేని పెట్రోలు, గృహ, వాణిజ్య గ్యాస్ ధరలను పెంచారు.ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన తరువాత కచ్చితంగా ధరలు పెరుగుతాయి. ఇప్పటికి ఇప్పుడు ఇరాన్ పోరు ముగిసినప్పటికీ ఇంధన ధరలు తగ్గే అవకాశం లేదని ఐరోపా యూనియన్ హెచ్చరించింది. బ్రెంట్ రకం చమురు పీపా ధర 70 నుంచి 120 డాలర్ల వరకు పెరిగింది.మనం కొనుగోలు చేసే ముడి చమురు కూడా ఇదేవిధంగా పెరిగింది. సంక్షోభం ముగిసిన తరువాత పూర్వపు స్థితికి ధరలు దిగివస్తాయా ? జనం మీద భారం మోపటం లేదంటూనే మానసికంగా సిద్ధం చేస్తున్నారు. చమురు మార్కెట్ కంపెనీలకు వస్తున్న నష్టాలను భరించేందుకు ఎక్సయిజ్ పన్ను రద్దు చేశామని చెప్పారు.

ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో(పిఐబి) ద్వారా మార్చి 27న కేంద్ర ప్రభుత్వం ఒక ప్రకటన విడుదల చేసింది. నాలుగు వారాల్లో ప్రపంచ మార్కెట్‌లో ముడి చమురు ధరలు 75శాతం పెరిగాయని తెలిపారు. అయినా కొనుగోలు ధరలకంటే తక్కువకే కంపెనీలు వినియోగదారులకు సరఫరా చేస్తున్నాయని, పెట్రోలు మీద లీటరుకు రు.26, డీజిలు మీద 81.90 నష్టం వస్తున్నదని, రెండూ కలిపితే రోజుకు రు.2,400 కోట్ల మేర వాటికి నష్టం వస్తున్నదని పేర్కొన్నారు. ఆసియాలో 30 నుంచి 50, ఉత్తర అమెరికాలో 20, ఐరోపాలో 30శాతం ఇంధన ధరలు పెరిగినట్లు పెట్రోలియం శాఖా మంత్రి హరదీప్ సింగ్ పూరీ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం ముందు రెండు మార్గాలు ఉన్నాయని, ఒకటి భారీగా ధరలు పెంచటం, రెండవది నష్టాలను ప్రభుత్వం భరించటం అంటూ రెండోదానికే ప్రధాని నిర్ణయించినట్లు చెప్పారు. నరేంద్రమోడీ అధికారానికి వచ్చిన తరువాత గ్యాస్ మీద నామమాత్ర సబ్సిడీ తప్ప పెట్రోలు, డీజిలు మీద సబ్సిడీ పూర్తిగా ఎత్తివేశారు. సెస్సుల పేరుతో లక్షల కోట్ల భారం మోపారు. 2022కు ముందు అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు పెరిగితే ఆమేరకు పెంపు తగ్గితే తగ్గింపు అన్న విధానాన్ని అమలు చేశారు. ఆ ఏడాది ఏప్రిల్ నుంచి ఆ విధానాన్ని పక్కన పెట్టారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు తగ్గినా వినియోగదారులకు తగ్గించలేదు.ముందే చెప్పుకున్నట్లు అసెంబ్లీ ఎన్నికల తరువాత అసలు రంగు బయటపడుతుంది.ప్రతి రోజుకు వస్తున్న రు.2,400 కోట్లను ప్రభుత్వం భరించాలంటే నెలకు 72వేల కోట్లు అవుతుంది. అంతర్జాతీయ మార్కెట్‌లో యూరియా ధరలు పెరిగాయని దిగుమతులు నిలిపివేసి రైతులను ఇబ్బంది పెట్టిన పాలకులను ఎవరైనా నమ్ముతారా? గత పది సంవత్సరాల్లో దాదాపు 25లక్షల కోట్ల రూపాయలను అదనపు ఎక్సయిజ్, సెస్సు ల రూపంలో వినియోగదారుల నుంచి పిండుకున్న ఘనత మరచిపోగలమా ?

రానున్న రోజుల్లో ముడిచమురు ధరల గురించి రాయిటర్స్ మార్చినెలలో జరిపిన విశ్లేషణలో 2026లో బ్రెంట్ రకం ముడి చమురు సగటున 82.85 డాలర్లు ఉంటుదని పేర్కొన్నది. ఫిబ్రవరిలో చెప్పిన 63.85 డాలర్ల కంటే ఇది 30శాతం ఎక్కువ. యుద్ధం ఇంకా కొనసాగుతున్నందున ఈ అంచనాలు మారిపోవచ్చు.ఏప్రిల్ 11వరకు రష్యా చమురు కొనుగోలుకు ట్రంప్ '' అనుమతి '' గడువు ఉంది. తరువాత ఆ 'తలతిక్కమనిషి' ఏం చేస్తాడో తెలియదు. మార్కెట్ చరిత్రను చూస్తే 2008లో ముడి చమురు ధర గరిష్టంగా 145 డాలర్లకు చేరింది.

ఇరాన్ పోరు ఇంకా కొనసాగితే ఆ రికార్డును అధిగమించవచ్చని జోస్యం చెబుతున్నారు. సంక్షోభం మే మొదటి పక్షం వరకు కొనసాగితే 150 డాలర్లకు చేరవచ్చని జెపి మోర్గాన్స్ బ్యాంక్ ఏప్రిల్ మూడవ తేదీన పేర్కొన్నది. (మరికొన్ని సంస్థలు రెండువందల డాలర్లు అన్నాయి) అంతకు ముందు రోజు బ్రెంట్ రకం ధర 109 డాలర్లు ఉండగా సమీప భవిష్యత్‌లో 120–130 డాలర్ల మధ్య ఉండవచ్చని మోర్గాన్స్ అంచనా వేసింది. ఎలాంటి షరతులు లేకుండా హార్ముజ్ జలసంధిని ఒక వేళ ఈ రోజు తెరిచినా సరఫరా వ్యవస్థ పునరుద్ధరణకు మూడు నుంచి ఆరునెలలు పడుతుందని చమురు రంగ నిపుణులు అంటున్నారు. దాడుల్లో జరిగిన నష్టాల తీవ్రత వెల్లడైన తరువాత మరింత స్పష్టత వస్తుంది. ఇప్పటికైతే అంతా అనిశ్చితే, అస్పష్టతే !

# ఆకలి కేకల ఆర్థికం : సామాన్యుడి కంచంలో నిప్పులు



డా.సూర్యదేవర రామకృష్ణ
9490754169

దేశ ప్రగతి రథ చక్రాలు పరుగులు తీస్తున్నాయని గణాంకాలు చెబుతున్నాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో మనం ఐదో స్థానానికి చేరామని గణంకాలు గర్వంగా చాటుతున్నాయి. కానీ, ఆ రథ చక్రాల కింద నలిగి పోతున్న సామాన్యుడి ఆర్తనాదా లు ఎవరికి వినిపిస్తున్నాయి? ఆకాశాన్ని తాకుతున్న ధరలు, పాతాళానికి పడిపోతున్న కొనుగోలు శక్తి మధ్య ఒక సగటు పేదవాడి జీవితం ఊపిరాడని స్థితికి చేరుకుంది. ఇది కేవలం అంకెల గారడీ కాదు, కోట్లాది మంది భారతీయుల కడుపు కోత.తెల్లవారుజామున నాలుగు గంటలు. హైదరాబాద్, శివారులోని ఒక రేకుల షెడ్డులో చలి వణికిస్తున్నా, యాదగిరికి నిద్ర రావడం లేదు. ఆ రోజువారీ కూలీకి చలి కంటే రేపటి పూట గడుస్తుందా అన్న భయమే ఎక్కువ. మార్కెట్‌కు ముందే చేరుకోకపోతే ఆ రోజు కూలి దొరకడం కష్టం. కూలి దొరికితే ఆ రోజు ఇంట్లో పొయ్యి వెలుగుతుంది, లేదంటే ఆకలి కేకలే శరణ్యం. కానీ ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. కూలి దొరికినా కడుపు నిండని విచిత్రమైన, దారుణమైన పరిస్థితి నెలకొంది.అయ్యా, ఒకప్పుడు ఐదు వందలు వస్తే ఇల్లు హాయిగా గడిచేది. ఇప్పుడు ఏడు వందలు సంపాదించినా, సాయంత్రం ఇంటికి వెళ్లేసరికి చేతిలో చిల్లిగవ్వ మిగలడం లేదు. నూనె కొనాలంటే వందలు కావాలి, కూరగాయలు కొనాలంటే నోట్లు కరిగిపోతున్నాయి. పిల్లల చదువు, ఇంటి అద్దె, ముసలివాళ్ల మందులు ఏ ఒక్కటీ తగ్గడం లేదు. అన్నీ పెరుగుతున్నాయి, మా సంపాదన తప్ప. మేము బతకాలా? వద్దా? అంటూ యాదగిరి తుడుచుకున్న కన్నీటి చుక్కలో దేశ ఆర్థిక వ్యవస్థలోని వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. యాదగిరి ఒక్కడే కాదు, దేశవ్యాప్తంగా కోట్ల మంది ఇదే జీవన సమరం చేస్తున్నారు.

పెరుగుతున్న జీవన వ్యయం (Cost of Living) సామాన్యుడి నడ్డి విరుస్తోంది.ద్రవ్యోల్బణం (Inflation) అనే పదం వినడానికి చాలా టెక్నికల్‌గా అనిపించవచ్చు. ఆర్థికవేత్తలు టీవీ చర్చల్లో దీని గురించి గంటల తరబడి మాట్లాడుతుంటారు. కానీ సామాన్యుడికి ద్రవ్యోల్బణం అంటే నిన్న పది రూపాయలకు వచ్చిన ఉల్లిపాయ కట్ట, ఈరోజు పదిహేను రూపాయలు కావడం. నిన్న వందకు దొరికిన లీటరు నూనె, నేడు నూట యాభైకి చేరడం. ఆదాయం పెరగకుండా ఖర్చులు రెట్టింపు కావడమే పేదవాడికి తెలిసిన ద్రవ్యోల్బణం. కేంద్ర గణాంక కార్యాలయం (NSO) వెలువరించిన తాజా గణాంకాల ప్రకారం, వినియోగదారుల ధర సూచిక (CPI) గత రెండేళ్లలో ఊహించని రీతిలో పెరిగింది. ముఖ్యంగా ఆహార ధాన్యాలు, పప్పులు, వంట నూనెల ధరలు దాదాపు 25 నుండి 40 శాతం వరకు పెరిగాయి.

ఒక పేద కుటుంబం తన సంపాదనలో 70 శాతం కేవలం ఆహారం కోసమే ఖర్చు చేయాల్సి వస్తోంది. అంటే, మిగిలిన 30 శాతంలో అద్దె, విద్య, వైద్యం, రవాణా వంటి అన్ని అవసరాలను సర్దుబాటు చేసుకోవాలి. ఇది అసాధ్యమైన పని అని వేరే చెప్పక్కర్లేదు. జీవన వ్యయం పెరగడం అనేది కేవలం ఆహారానికే పరిమితం కాలేదు. ఇది ఒక గొలుసుకట్టు ప్రక్రియలా అన్ని రంగాలను చుట్టేస్తోంది.పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగిన ప్రతిసారీ అది నేరుగా పేదవాడి పళ్ళెం మీద ప్రభావం చూపుతుంది.

రవాణా ఖర్చులు పెరగడంతో ప్రతి వస్తువు ధర పెరుగుతుంది. ద్రవ్యోల్బణం అనేది సమాజాన్ని సమానంగా దెబ్బతీయదు. ఇది ఒక క్రూరమైన వివక్షను చూపుతుంది. ఒక ధనవంతుడికి నూనె ధర పది రూపాయలు పెరిగితే పెద్ద తేడా ఉండదు. ఎందుకంటే అతని ఆదాయంలో ఆహార ఖర్చు కేవలం 5–10 శాతం మాత్రమే. కానీ పేదవాడికి ఆ పది రూపాయలు అంటే ఒక పూట కూర అని అర్థం.ఆర్థికవేత్త డాక్టర్ ప్రభాకర్ రావు అన్నట్లుగా, ద్రవ్యోల్బణం అనేది పేదవాడి కడుపు కొట్టి ధనవంతుడి జేబు నింపే ఒక అదృశ్య పన్ను. ధనవంతుల ఆస్తులు (బంగారం, రియల్ ఎస్టేట్) ధరలతో పాటు పెరుగుతాయి. కానీ పేదవాడి దగ్గర ఉన్న కొద్దిపాటి నగదు విలువ రోజురోజుకూ పడిపోతుంది. ఇది సామాజిక అసమానతలను పెంచి, దేశంలో అశాంతికి దారితీసే ప్రమాదం ఉంది.ఈ ధరల యుద్ధంలో ముందు వరుసలో ఉండి పోరాడుతున్నది గృహిణులు. ఈ సంక్షోభం కేవలం ఒక వర్గానికి సంబంధించింది కాదు. దేశ సమగ్ర అభివృద్ధికి ఇది ఆటంకం. దీని పరిష్కారానికి తక్షణ చర్యలు అవసరం, కనీస వేతనాలను ద్రవ్యోల్బణానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు సవరించాలి. పెరుగుతున్న ధరలకు తగ్గట్టుగా కూలీల ఆదాయం ఉండాలి. కేవలం బియ్యం మాత్రమే కాకుండా, నూనె, పప్పులు, వంట గ్యాస్ వంటి వాటిపై సబ్సిడీని పెంచాలి. ప్రజా పంపిణీ వ్యవస్థను (PDS) బలోపేతం చేయాలి. ప్రైవేట్ దోపిడీని అరికట్టాలి. ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్ది, పేదలకు పైసా ఖర్చు లేకుండా నాణ్యమైన సేవలు అందించాలి. ధరల పెరుగుదలకు ప్రధాన కారణం సరఫరా లోపం. రైతులకు గిట్టుబాటు ధర ఇచ్చి, సాగును ప్రోత్సహిస్తే ఆహార కొరత తీరుతుంది, ధరలు అదుపులోకి వస్తా యి.ప్రత్యక్ష నగదు బదిలీ , అత్యంత పేద కుటుంబాలకు నెలకు కొంత కనీస ఆదాయం (Universal Basic Income) నేరుగా వారి ఖాతాల్లోకి పంపడం ద్వారా వారి కొనుగోలు శక్తిని పెంచవచ్చు.మనం ఆకాశహర్మ్యాలను నిర్మిస్తున్నాం, చంద్రమండలంపైకి రాకెట్లు పంపుతున్నాం. ఇవన్నీ గర్వించదగ్గ విషయాలే. కానీ, అదే సమయంలో దేశంలోని సగం మంది జనాభా రాత్రి పూట ఆకలితో అలమటిస్తున్నారనే వాస్తవాన్ని మనం విస్మరించకూడదు. అభివృద్ధి అంటే కేవలం జీడీపీ అంకెలు పెరగడం కాదు, పేదల కళ్లలో ఆనందం పెరగడం.

పెరుగుతున్న జీవన వ్యయం ఒక ఆర్థిక సమస్య మాత్రమే కాదు, అది ఒక పెద్ద మానవీయ సంక్షోభం. ప్రభుత్వాలు తమ ప్రాధాన్యతలను మార్చుకోవాలి. విధాన నిర్ణయాలు తీసుకునేటప్పుడు ఎసి గదుల్లో కూర్చుని కాకుండా, మురికివాడల్లోని పరిస్థితులను చూసి తీసుకోవాలి. అప్పుడే 'సబ్ కా వికాస్' అనేది ఒక నినాదంగా కాకుండా, ఒక నిజంగా మారుతుంది.

కోట్లాది మంది సామాన్యుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపడం, ధరల మంటల నుండి వారిని రక్షించడం నేటి సమాజం ముందున్న అతిపెద్ద సవాలు. ●

## ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి: అదనపు కలెక్టర్

**ప్రజాపక్షం/జగిత్యాల:** ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్ ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను ఆర్డీఓ లతో కలిసి స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 123 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల,మెట్ పెల్లి ఆర్డీవోలు జీవాకర్ రెడ్డి, నరసింహారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు,తదితరులు పాల్గొన్నారు.

## నేడు వరంగల్ టిజిఎన్‌పిడిసిఎల్ కార్యాలయం ముట్టడి

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :**తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఆర్టిజన్, ఆన్ మ్యాన్, పీస్ రేటు మీటర్ రీడర్స్ జెయింట్ జెఎసి ఆధ్వర్యంలో వరంగల్ టిజిఎన్‌పిడిసిఎల్ కార్యాలయం ముట్టడికి తరలిరావాలని తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జెఎసి జిల్లా చైర్మన్ మల్ల కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు.పెద్దపల్లి జిల్లా నుండి పెద్ద ఎత్తున కార్మికులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. డిమాండ్ల సాధనకు ఆర్టిజన్,ఆన్ మ్యాన్, పీస్ రేట్, మీటర్ రీడింగ్ కార్మికులు కదం తొక్కాలని విజ్ఞప్తి చేశారు.

## భూమి పోషణ సంరక్షణ పద్ధతులపై రైతులకు అవగాహన



**ప్రజాపక్షం/ఇల్లందకుంట:**ప్రకృతి వ్యవసాయంలో భాగంగా ఇల్లందకుంట మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలో డెమో ఫార్మర్ ఇంగ్లీ పద్మ నాగయ్య వ్యవసాయక్షేత్రం వద్ద మహిళారైతులకు భూమి సుపోషణ, సంరక్షణ పద్ధతులపైన బిఆర్‌సి ఇంచార్జ్ మురళీధర్ సార్ రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నేలను సంరక్షించుకోవడానికి అలాగే భూమిలో జీవవైవిద్యం పెరగడానికి నవధాన్యాలు చల్లుకోవాలని అదే విధంగా ఘనజీవామృతం ద్రవజీవామృతం పారించుకోవాలని సూచించారు. ఎట్టిపరిస్థితుల్లో పంటవ్యర్థాలను తగలబెట్టవద్దని మహిళారైతులకు సూచించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 30 మంది మహిళా రైతులు ఫీల్డ్ ఫసిలేటర్స్ మమత, కుమార్ తో పాటు తదితరులు ఉన్నారు.

## పిల్లల చదువుపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్

**ప్రజాపక్షం/పెద్దపల్లి :**గోదావరిఖని సింగరేణి సెక్టార్ టూ స్కూల్ లో వచ్చే జూన్ నుండి ఆరవ తరగతి చదువు చున్న పిల్లలకు స్కూల్ బస్సులను రద్దు చేస్తామని, కొన్ని సెకన్లు తీసేసి స్టాఫ్ ను తగ్గించే ఆలోచన మరియు ప్రైమరీ స్కూల్ విభాగం ను కూడా తీసివేసే ఆలోచన లో సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషన్ సొసైటీ ఉన్నట్లు గత కొద్ది రోజులుగా జరుగుతున్న ప్రచారం లో పిల్లల తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని, దీని పై సింగరేణి యాజమాన్యం తో గుర్తింపు సంఘం ఏఐటియుసి మాట్లాడి పరిష్కారం చేయడం జరుగుతుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ పేర్కొన్నారు. సెక్టార్ టూ స్కూల్ పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు పై ఆందోళన వ్యక్తం చేస్తూ ఇచ్చిన వినతి పత్రం పై ఆయన స్పందించి ఎవరు ఆందోళన కు గురికాకుండా మీ పిల్లల చదువు విషయంలో, స్కూల్ బస్సుల తొలగింపు విషయంలో యాజమాన్యం తో మాట్లాడుతామని వారికి హామీ ఇచ్చారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి:కలెక్టర్ చిత్రామిశ్రా



**ప్రజాపక్షం/కరీంనగర్ :**ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా, వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు. అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే (స్థానిక సంస్థలు), లక్ష్మి కిరణ్ (రెవెన్యూ), ఆర్డీవోలు రమేష్ బాబు, మహేశ్వర్ తో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. ప్రజావాణి కి మొత్తం 233 దరఖాస్తులు రాగా అత్యధికంగా కరీంనగర్ నగరపాలిక సంస్థ నుంచి 82 వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**ప్రజావాణి అర్జీలను ప్రాధాన్యతగా పరిష్కరించాలి:మున్సిపల్ కమిషనర్**

నగరపాలక సంస్థ ప్రజావాణీ దరఖాస్తులను ప్రాధాన్యతగా పరిష్కరించాలని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. సోమవారం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో ప్రజా వాణీ జరిగింది. కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, డిప్యూటీ కమీషనర్ ఖాధర్ మొహియుద్దీన్, పలు విభాల అధికారులు ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ప్రజా వాణీ మొత్తం 21 దరఖాస్తులు రాగా... ఇందులో ఇంజనీరింగ్ 6, టౌన్ ప్లానింగ్ 5, ఇందిరమ్మ 1, సానిటేషన్ 1, రెవెన్యూ 7, రికార్డు సెక్షన్ 1 చొప్పున దరఖాస్తులు రావడం జరిగింది. దరఖాస్తుల పరిష్కారం సంబంధించి సెక్షన్ల వారిగా దరఖాస్తులను పెండింగ్ లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని కమీషనర్ అధికారులను ఆదేశించారు.

# అర్హులైన ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాలు

సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభు త్వం కట్టుబడి ఉందని అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందించడమే తమ లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ అన్నారు.జగిత్యాల జి ల్లా గొల్లపల్లి మండలంలోని చిల్వాకోడూర్ గ్రామంలోని గ్రా మపంచాయతి కార్యాలయ ఆవరణలో సోమవారం మండలానికి చెందిన పలువురు లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి,సీఎం స హాయనిధి చెక్కులను మంత్రి లక్ష్మ ణ్ కుమార్ పంపిణీ చే శారు.ఈ సందర్భంగా మంత్రి లక్ష్మ ణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు తీ సుకుంటున్నామని తెలిపారు.నియోజకవర్గంలో ప్రజల సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో మండలంలోని గ్రామ గ్రామాని కి వచ్చి నేరుగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని వాటిని పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.అంతకు ముందు గొల్లపల్లి మండలానికి చెందిన 24 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు,వివిధ ప్రైవేటు ఆసుపత్రిలో వైద్య చికిత్సలు చేయించుకున్న 107 మంది లబ్ధిదారులకు రూ.28 లక్షల 6వేల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ అందజేశారు.అలాగే చిల్వాకోడూర్ గ్రామానికి చెందిన కాసా లక్ష్మీ రాజం కు రూ.3 లక్షల ఎల్ ఓ సి ని మంత్రి అందించారు. అనంతరం చిల్వకోడూరు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారుల గృహ ప్రవేశ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ బీమా సంతోష్,వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి,తహసిల్దార్ అబ్దుల్ మజీద్ ,ఆర్ ఐ జీవన్ ,ఎంపీడీవో రవీందర్ రావు,సర్పంచ్ ఫోరం అధ్యక్షులు దాసరి తిరుపతి గౌడ్,ఆయా గ్రామాల సర్పంచ్ లు ,స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు,నాయకులు,కార్యకర్తలు, లబ్ధిదారులు ,గ్రామస్తులు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్లలో సివిల్ సప్లయ్, రెవెన్యూ శాఖ మెరుపు దాడులు



48 గ్యాస్ సిలిండర్లు పట్టివేత

**ప్రజాపక్షం /కోరుట్ల:** కోరుట్ల పట్టణంలో అక్రమంగా గ్యాస్ సిలిండర్ల నిల్వ, వినియోగంపై సివిల్ సప్లై శాఖ, రెవెన్యూ శాఖ అధికారుల సంయుక్త దాడులు నిర్వహించగా, మొత్తం గృహ వినియోగానికి కేటాయించిన 48 ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్లు పట్టుబడ్డాయి.ఈ దాడులు ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఎల్‌పీజీ గృహ వినియోగానికి అక్రమ వినియోగంపై ప్రత్యేక చర్యలలో భాగంగా చేపట్టినట్లు అధికారులు తెలిపారు. కోరుట్లలో కొన్ని హోటళ్లు, వ్యాపార స్థలాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.గృహ వినియోగానికి కేటాయించిన గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు అక్రమంగా ఉపయోగిస్తున్నట్లు గుర్తించారు. కోరుట్ల పట్టణంలో మొత్తం 48 సిలిండర్లు స్వాధీనం చేసుకున్నారు ఈ సందర్భంగా సివిల్ సప్లయర్ డి.టి ఉమాపతి మాట్లాడుతూ గృహ వినియోగ గ్యాస్‌ను వాణిజ్యంగా ఉపయోగించడం చట్టవిరుద్ధం ఇటువంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి దాడులు కొనసాగుతాయని చెప్పారు.రాష్ట్రవ్యాప్తంగా కూడా గ్యాస్ సిలిండర్ల అక్రమ వినియోగంపై కఠిన చర్యలు కొనసాగుతున్నాయి. వీరికి సప్లై చేస్తున్న వారిపై కూడా క్రిమినల్ కేసులు బుక్ చేస్తామని హెచ్చరించారు.

## హమాలీ కార్మికుడికి నష్టపరిహారం ఇవ్వాలి

ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి సమ్మయ్య డిమాండ్



**ప్రజాపక్షం /కోరుట్ల :** సివిల్ సప్లై కార్పొరేషన్ జగిత్యాల జిల్లా కోరుట్ల ఎమ్మెల్సీ పాయింటు గోదాంలో లారీ బియ్యం బస్తాలను దిగుమతి చేస్తుండగా ప్రమాదవశాత్తు బి.అశోక్ అనే హమాలి కార్మికుడు కింద పడడం జరిగింది. ఈ ప్రమాదంలో కార్మికుడు తలకు తీవ్ర గాయాలపాలై కోమాలకు పోవడం జరిగింది వెంటనే కరీంనగర్ లోని ప్రతిమ హాస్పిటల్ కు తరలించి ఆపరేషన్ చేయడం జరిగింది.ఈ ప్రమాదానికి సివిల్ సప్లై అధికారులే పూర్తి భాధ్యత వహించాలి వెంటనే ప్రభుత్వం సివిల్ సప్లై కార్పొరేషన్ అధికారులు కార్మికుడికి వర్క్ మెన్స్ కంపెన్సేషన్ ప్రమాదబీమా సౌకర్యం కల్పించాలని సోమవారం జగిత్యాల జిల్లా సివిల్ సప్లై డిఎం మేనేజర్,తెలంగాణ సివిల్ సప్లై కార్పొరేషన్ హమాలీ యూనియన్ఎఐటియుసి ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ప్రభుత్వం వెంటనే కార్మికుడికి ప్రమాద బీమా సౌకర్యంతో పాటు నష్టపరిహారం ఇవ్వాలని పూర్తి వైద్య ఖర్చులు కూడా భరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఎలాంటి సెక్యూరిటీ లేకుండా బస్తాలు దించడం సరి అయింది కాదు కాబట్టి ఇప్పటికైనా సివిల్ సప్లై కార్పొరేషన్ సంస్థ ప్రభుత్వం వెంటనే ప్రమాద బీమా సౌకర్యం కార్మికులందరికీ కల్పించాలని వారికి మంచి వైద్యం అందించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా డిఎం ను ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సుతారీ రాములు, ఎం.డి ముక్రమ్,జగిత్యాల జిల్లా సివిల్ సప్లై ఎమ్మెల్సీ పాయింట్ కోరుట్ల,మెట్ పల్లి, మల్యాల, జగిత్యాల,ధర్మపురి,సంబంధించిన నాయకులు ఏం సాయి బాబా, ఏం పండరి, శంకర్,తిరుపతి, శంకర్,అనిల్ ,తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం.. కానీ తూకం ఎక్కడ..?

తహసీల్దారును ఆశ్రయించిన రైతులు



**ప్రజాపక్షం /ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఇటీవల రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ చేతుల మీదుగా జిల్లాలో మొట్టమొదటి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ కేంద్రం రైతులకు ఆశలు రేకెత్తించినా,ఆ ఆశలు ఆచరణలో కనిపించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు కేంద్రం ప్రారంభమై వారం రోజులు గడిచినా, ఇప్పటివరకు ధాన్యానికి తూకం వేయకపోవడం గమనార్హం. కనీసం మాచర్ కూడా చేయని పరిస్థితి నెలకొనడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.ఈ నేపథ్యంలో రైతులు మూకుమ్మడిగా తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి తహసీల్దార్ బి.ఎస్.ఎస్. వరప్రసాద్‌ను సోమవారం కలిసి తమ సమస్యలను వివరించారు. మార్కెట్‌కు తీసుకొచ్చిన మొక్కజొన్నకు వెంటనే తూకం వేసి కొనుగోలు ప్రక్రియ ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు.రైతుల వినతికి స్పందించిన తహసిల్దార్, మార్క్‌ఫెడ్ డిఎంతో ఫోన్‌లో మాట్లాడి, మార్కెట్‌కు వచ్చిన ధాన్యాన్ని వెంటనే తూకం వేసి కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించినట్లు సమాచారం.ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా సర్కారు బడిలో విద్యాబోధన

ప్రభుత్వం పాఠశాలలో చదివిన వారికి ఉపకార వేతనాలు వస్తాయి.




**ప్రజాపక్షం / హుస్నాబాద్:** ప్రయివేటు పాఠశాలకు దీటైన విద్యబోధన నేడు సర్కరు పాఠశాలల్లో మంచి కంప్యూట్ విద్యలో శిక్షణ తో పాటు మంచి నైపున్యం కలిగిన ఉపాధ్యయులచే విద్యాబోధన చెయబడుతుందని ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవాలని హుస్నాబాద్ మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ 15 వార్డు కౌన్సిలర్ ఆకుల రజితవెంకన్న విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. సొమవార పట్టణంలో నూతన విద్యాసంవత్సరంగాను ముందస్తు విద్యార్థుల చేరికలపై( నమోదు) కోసం పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలప్రదానోపాధ్యయుడు గంగిశెట్టి మహెందర్ ఆధ్వర్యంలో 11వార్డు, 15 వార్డు, 17 వార్డుల్లో ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భగా 11, 15 , 17వార్డు ల కౌన్సిలరుల్లు పూదరి వరప్రసాదు, ఆకుల రజితవెంకన్న, గాదెపాక రవిందర్, మాట్లాడుతూ జిల్లా పరిషత్‌బాలికల ఉన్నత పాఠశాలల్లో గురుకులాల కు తీసుకుపోని విధంగా విద్యబోధన , సౌకర్యాలు ఉన్నయని అన్నారు. హుస్నాబాద్ ఉన్నత పాఠశాల అన్ని విధాల సౌకర్యాలు ఉన్న ఏకైక పాఠశాల అని అన్నారు. నేడు ప్రయివేటు పాఠశాలకు ధీటుగా చదువుతో పాటు ఉపకావేతనాలు పోందవచ్చని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల్లో కంప్యూర్, టెక్నలజితో పాటు ఓకేషనల్ కోర్సులు సైన్సిల్యాబ్, ప్రతి ఏటా టూర్‌లు ఏర్పాటు, కరాటే, యోగా లాంటి వాటితో మంచి నైపున్యంలో శిక్షణ ఇస్తున్నారని అన్నారు. ప్రభుత్వ నుండి ఉచి నోటు బుక్కులు, యునిఫాంలు, అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యాక్రమంలో ఉపాధ్యాయులు నరేందర్, లక్ష్యయ్య, రవిందర్, రాజయ్యయుగందర్‌రెడ్డి, మనోహర్,వనమాల, శ్వేత నవీన్‌కుమార్, రేనుక పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలి: ఎంపి




**ప్రజాపక్షం/ సిద్దిపేట :** దేశమే ప్రథమ నినాదంతో బిజెపి ముందుకు సాగుతుందని..ప్రతి గ్రామంలో పార్టీ జెండాను ఎగురవేసేలా చూడాలని పార్టీ శ్రేణులకు ఎంపి రఘునందన్‌రావు పిలుపునిచ్చారు. సోమవారం సిద్దిపేట బిజెపి కార్యాలయంలో జరిగిన పండిత్ దీనదయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాబియాన్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. 1980 ఏప్రిల్ 6న ఏర్పాటైన భారతీయ జనతా పార్టీ నేడు ప్రపంచంలో అతిపెద్ద రాజకీయ పార్టీగా ఎదిగిందన్నారు. పార్టీ శిక్షణ తరగతుల్లో పాల్గొని సిద్ధాంతాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. కష్టపడిన ప్రతి కార్యకర్తకు తప్పక గుర్తింపు ఉంటుందన్నారు. మారతున్న కాలానికి అనుగుణంగా మనకుమనమే అప్ డేట్ చేసుకుంటే మంచి స్థాయికి ఎదుగుతామన్నారు.కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలనని సూచించారు. పార్టీ ప్రోత్సాహంతో ఇటివల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో జిల్లాలో గతంలో కంటే మంచి ఫలితాలు వచ్చాయన్నారు. నాయకులు,కార్యకర్తలు అందరు కల్సికట్టుగా పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని ఎంపి రఘునందన్‌రావు పిలుపునిచ్చారు. అంతకు ముందు బిజెపి పార్టీ ఆవిర్భావం దినోత్సవం పురస్కరించుకొని జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను జిల్లా అధ్యక్షుడు శంకర్ ముదిరాజ్ ఆవిష్కరించారు. బిజెపి పార్టీ సిద్ధాంతాలు, పార్టీ సాధించిన విజయాలను కార్యకర్తలకు వివరించారు. ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యుడు విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి గౌతమ్‌రావు., రాష్ట్ర నాయకులు అంబటి బాలెష్ గౌడ్, చింత సంతోష్,తుంగ కనకయ్య. సురేం:దర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య జీవనం కోసం ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలి

కలెక్టర్ హైమావతి



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** ఆరోగ్య జీవన విధానం పాటించటం ద్వారా దీర్ఘాయువును పొందవచ్చునని జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు. ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా నేటి నుండి వారంరోజుల పాటు నిర్వహించనున్న హెల్త్ వీక్ కార్యక్రమంలో సోమవారం సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఫుడ్ సెఫ్టీ, ఫోకస్ డే కార్యక్రమం నిర్వహించి ఈట్ రైట్ అనే నినాదంతో ఆరోగ్యవంతమైన ఆహారం తినటంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాళ్లను సందర్శించి ఆరోగ్యవంతమైన ఆహారాన్ని రుచి చూసారు. ఆనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థుల నుద్దేశించి మాట్లాడారు. ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మార్చి మొదటి వారం, పరిశుభ్రత పచ్చదనంపై కార్యక్రమాలు నిర్వహించటం జరిగిందన్నారు. ఏప్రిల్ 2న తేదీన గ్రామసభలు, మున్సిపల్ వార్డు సభలు నిర్వహించటం జరిగిందన్నారు. ఏప్రిల్ 16న మండల సభ, తర్వాత నియోజకవర్గం స్థాయి, జిల్లా స్థాయి సభలను నిర్వహించటం జరుగుతుందన్నారు. ఒక్కో వారం, ఒక్కో థీమ్‌తో ఈ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈరోజు ఆరోగ్య అంశంగా కార్యక్రమాన్ని నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈరోజు ఫుడ్ సెఫ్టి డేను నిర్వహించి అవగాహన కల్పించాలని లక్ష్యమన్నారు. ఆహారమే ఆరోగ్యం కాబట్టి అందరు ఆరోగ్యవంతమైన ఆహారం తీసుకోవాలన్నారు. ప్రాచీనకాలం నుండి భారతీయ వైద్య విధానంలో ఆయుర్వేదం ముఖ్యపాత్రను పోషిస్తుందన్నారు. ఇతర వైద్య విధానంతో పాటు ఆయుర్వేద పద్ధతులను అవలంభించాలన్నారు. జిల్లా వైద్యాధికారి ధనరాజ్ మాట్లాడుతూ సరైన పౌష్టికాహారం తీసుకోవటం వల్ల దేశవ్యాప్తంగా 50 శాతం మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నారన్నారు. ప్రతి మహిళ హిమోగ్లబిన్ టెస్టు చేయించుకొని ఆరోగ్యవంతమైన ఆహారం తీసుకోవాలనాన్నరు. ఏదైన తినుబండారాలు తీసుకున్నప్పుడు వాటికై ఎక్స్‌పైరీ డేటును చూడాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి శారద, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సునీత, ఎంబిబిఎస్, డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

ఆహార నాణ్యతలో ఎలాంటి రాజీ ఉండ కూడదు: కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి :**జిల్లాలో సుమారు 12 వేల మంది విద్యార్థులు రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో చదువుతున్నందున, వారికి అందించే ఆహార నాణ్యతపై ఎలాంటి రాజీ ఉండకూడదని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్పష్టం చేశారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో కేజీబీవీ, గురుకుల విద్యాసంస్థలు, ఆదర్శ పాఠశాలల వంట మనుషులతో సమీక్ష నిర్వహించారు ఈ సమావేశంలో మాట్లాడుతూ ఆహార విషబాధ, వాంతులు, తాగునీటి సమస్యలు వంటి ఘటనలు ఎట్టి పరిస్థితుల్లోనూ జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రస్తుతం చిన్న చిన్న విషయాలు కూడా సామాజిక మాధ్యమాల్లో పెద్ద సమస్యలుగా మారుతున్నాయని, రాజకీయ కారణాలతో అవి మరింత విస్తరిస్తున్నాయని పేర్కొన్నారు. ఇటీవల మంచిర్యాల జిల్లాలో విద్యార్థులు బయట ఆహారం తీసుకొని అస్వస్థతకు గురైనప్పటికీ, ప్రభుత్వ పాఠశాలలపై విమర్శలు వచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ఇలాంటి పరిస్థితులు రాకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.వంటలో ఉపయోగించే కూరగాయలు, గుడ్లు, మాంసం వంటి పదార్థాలను పరిశుభ్రమైన వాతావరణంలో నిల్వ చేయాలని, వంట విధానం, పదార్థాల నాణ్యతపై వంట మనుషులు అత్యంత జాగ్రత్త వహించాలని ఆదేశించారు. ప్రత్యేకంగా మాంసాహార వంటకాలు మరింత శ్రద్ధతో తయారు చేయాలని సూచించారు. విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత, ముఖ్యంగా గోర్లు వంటి అంశాలపై కూడా పర్యవేక్షణ అవసరమని తెలిపారు.వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో మరిన్ని ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశమున్నందున, వంట ప్రక్రియలో ద్విగుణిత జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చిన్న పొరపాట్లు కూడా పెద్ద సమస్యలకు దారితీసే అవకాశం ఉందని హెచ్చరించారు.ప్రభుత్వం డైట్ ఛార్జీలు పెంచి, చెల్లింపులు సమయానికి చేస్తున్నందున, నిర్ణయించిన మెనూను ఎట్టి పరిస్థితుల్లోనూ 100 శాతం పాటించాలని, అన్ని రెసిడెన్షియల్ విద్యాసంస్థలు ఒకే సాధారణ మెనూను అమలు చేయాలని ఆదేశించారు.గత ఏడాది ముత్తారం కేజీబీవీలో జరిగిన ఆహార విషబాధ ఘటన పునరావృతం కాకుండా, ప్రతి రోజు అప్రమత్తంగా ఉండాలని వంట మనుషులకు సూచించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ అరవింద్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులపై కఠిన చర్యలు

ఎస్ఐ జి.నవీన్ కుమార్




**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో సోషల్ మీడియాలో వివాదాస్పద, రెచ్చగొట్టే పోస్టులు పెడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై జి. నవీన్ కుమార్ హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎస్ ఐ సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఓ ప్రకటనలో పేర్కొంటూ మాట్లాడారు. వాట్సాప్ గ్రూపులు,వ్యక్తిగత స్టేటస్‌లు లేదా ఇతర సోషల్ మీడియా వేదికల్లో కులాలు, మతాలు,రాజకీయ పార్టీల మధ్య విభేదాలు రేకెత్తించడంతోపాటు కించపరిచే విధంగా పోస్టులు పెట్టిన వ్యక్తులతో పాటు సంబంధిత గ్రూప్ అడ్మిన్‌లపై కూడా కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ నవీన్ కుమార్ హెచ్చరించారు.

## ఆదిలాబాద్‌లో 'ఇంటింటికీ సిపిఐ'

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై సమరం



**ప్రజాపక్షం/ ఆదిలాబాద్ రూరల్:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ పట్టణంలోని 45వ వార్డులో సోమవారం 'ఇంటింటికీ సిపిఐ' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి విరాళాలు సేకరిస్తూనే, ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రజలపై మోపుతున్న భారాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... గ్యాస్, పెట్రోల్, డీజిల్ నిత్యావసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచి కేంద్ర ప్రభుత్వం సామాన్యుల నడ్డి విరుస్తోందని మండిపడ్డారు. సిపిఐ చేస్తున్న పోరాటాలకు ప్రజల నుండి, ముఖ్యంగా మహిళల నుండి అనూహ్య స్పందన లభిస్తోందని హర్షం వ్యక్తం చేశారు. ప్రజలే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు అందజేయడం తమ పార్టీపై ఉన్న నమ్మకానికి నిదర్శమని పేర్కొన్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని మొత్తం 49 వార్డులతో పాటు జిల్లాలోని ప్రతి గ్రామం, పల్లెకు వెళ్లి కేంద్ర ప్రభుత్వ అన్యాయాలను ఎండగడతామని ప్రభాకర్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఎస్. అరుణ్ కుమార్, దళిత కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు రామదాస్, గిరిజన సంఘం నాయకులు కొడప సురేష్, శాంతన్ కుమార్, సోను బాయ్, మహిళలు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆహార భద్రతపై అవగాహన ర్యాలీ



**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** ఆహార భద్రతపై ప్రతీ ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలని కోరుతూ సోమవారం మంచిర్యాల ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఐబి చౌరస్తా వరకు ఆహార భద్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజుల పాటు జరిగే వైద్య ఆరోగ్య కార్యక్రమాలు, ఈ వారంలో ఆరోగ్య కార్యక్రమాలపైన ఫుడ్ సేఫ్టీపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్.అనిత ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సురక్షితమైన ఆహారం ఆరోగ్యానికి ఆధారం అని ఆహారభద్రత అందరి బాధ్యత అని పరిశుభ్రమైన ఆహారం రోగాల నుండి దూరంగా ఉంటు కల్తీలేని ఆహారం తీసుకోవాలని కోరారు. తినే ముందు చేతులు కడుక్కొని ఆరోగ్యంగా జీవించు ప్యాకెట్ ఫుడ్ తగ్గించి సహజ ఆహారం పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి మహేష్ వసురం ఆర్ఎంఓ డాక్టర్ శ్రీధర్, వైద్య బృందం, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, సిహెచ్ఓ వెంకటేశ్వర్లు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణి విజ్ఞప్తులకు సత్వర పరిష్కారం

మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**ప్రజాపక్షం/మెదక్ :** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు, విజ్ఞప్తులకు సత్వర పరిష్కారం సూపాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య లతో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వ్యయప్రయాసలకోర్చి వస్తున్న ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఫిర్యాదులను శాఖల వారీగా స్వీకరించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యమివ్వాలన్నారు. ప్రజావాణిలో వస్తున్న ఫిర్యాదులను పెండింగ్లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని, తిరస్కరించిన పక్షంలో అందుకు గల కారణాలను అర్జీదారుడికి తెలియాజేస్తూ లిఖితపూర్వక వివరణ అందజేయాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 98 దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేని ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించొద్దు: డిఇఓ

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** ప్రభుత్వ అనుమతి లేని ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించవద్దని జిల్లా విద్యాధికారి అశోక్ తెలిపారు. ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్, కేశాపూర్ రోడ్, డిచ్‌పల్లి మండల పరిధిలోని బర్ధిపూర్ గ్రామంలో నిర్మాణంలోని ప్రైవేట్ పాఠశాలకు ఎలాంటి అనుమతి, గుర్తింపును డిఇఓ కార్యాలయం నుంచి మంజూరు ఉత్తర్వులు ఇవ్వబడలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఇలాంటి పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించవద్దని కోరారు. ఈ విషయాన్ని గమనించి తల్లిదండ్రులు అనుమతి లేని ప్రైవేట్ పాఠశాలల్లో తమ పిల్లలను అడ్మిషన్లు చేయవద్దని విద్యార్థుల భవిష్యత్తు అవసరాల దృష్ట్యా వారిని గుర్తింపు పొందిన పాఠశాలల్లో మాత్రమే చేర్పించాలన్నారు.

## సెల్ఫ్ డిఫెన్స్‌కు కరాటే ముఖ్యం




**ప్రజాపక్షం/అల్లాదుర్గం :** బాలికలకు సెల్ఫ్ డిఫెన్స్ కు కరాటే ఎంతగానో ఉపయోగపడుతుందని, ప్రతి స్కూల్లో ఆడపిల్లలు కచ్చితంగా కరాటే నేర్చుకోవాలని అల్లాదుర్గం ఎస్ఐ శంకర్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని ముస్లాపూర్ లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కరాటే పరీక్షలు నిర్వహించారు. అల్లాదుర్గం, పాపన్నపేట, పెద్ద శంకరంపేట మండలాల నుండి వందమంది విద్యార్థులు కరాటే పోటీలలో పాల్గొన్నారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు స్థానిక సర్పంచ్ పడిగే జ్యోతి, సీనియర్ కరాటే మాస్టర్ నగేష్, చేతుల మీదుగా సర్టిఫికెట్ తో పాటు బెల్టులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమేష్ చారి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి

# సమన్వయంతో పని చేయాలి

జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య




**ప్రజాపక్షం / సంగారెడ్డి :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలో నిర్వహిస్తున్న ''హెల్త్ వీక్ ''కార్యక్రమాలను సమన్వయంతో విజయవంతం చేసి ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులకు సూచించారు. జిల్లాలో ఆరోగ్య సేవల బలోపేతం ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపు లక్ష్యంగా ఈ నెల నుండి 11 వరకు నిర్వహిస్తున్న ''హెల్త్ వీక్ '' కార్యక్రమాలపై సోమవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ డ్రగ్స్ కంట్రోల్ ఫుడ్ సేఫ్టీ మహిళా శిశు సంక్షేమ శాఖ, పోలీసు శాఖ అదికారులు ,మెడికల్ ,నర్సింగ్ కళాశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు. హెల్త్ వీక్ సందర్భంగా రోజువారీగా నిర్వహించాల్సిన కార్యక్రమాలు జిల్లా స్థాయి కార్యాచరణ ప్రజలకు అవగాహన కల్పించే చర్యలపై సమీక్షించి కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 6 నుండి 11వరకు జరగనున్న హెల్త్ వీక్ కార్యక్రమాలను అన్ని శాఖలు సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. ఆయా కార్యక్రమాలో ప్రజలు ,ప్రజాప్రతినిధులు ,మహిళలు యువత విస్తృతంగా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా నిర్వహించే ర్యాలీలను విస్తృతంగా నిర్వహించి ప్రజల్లో ఆరోగ్యంపై చైతన్యం కల్పించాలని సూచించారు.

హెల్త్ వీక్‌లో భాగంగా ఏప్రిల్ 6 ఆహార భద్రతాదినం 7,ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ,8న సురక్షిత తల్లి దినం, 9న ఎయిడ్స్ అవగాహన ,నివారణ దినం 10 హోమియోపతి ఆయుష్ దినం , ఏప్రిల్ 11న ఔషధ్ నియంత్రణ బలోపేతం దినం కార్యక్రమాల సందర్భంగా సంబందిత అంశాలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి రోజు నిర్వహించిన కార్యక్రమాలపై ఫోటోలు, వివరాలతో కూడిన నివేదికను సమర్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ పాండు ,డిఎంఅండ్ హెచ్ ఓ వసంత్‌రావు, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ జిజి హెచ్ సూపరింటెండెంట్ మరళీకృష్ణ, డిసిహెచ్ఎస్ కవిత ప్రోగ్రాం అధికారులు ,డాక్టర్ నాగనిర్మల ,డాక్టర్ శశాంక్, డిడబ్ల్యు ఓ లలిత కుమారి ,డ్రగ్స్ కంట్రోల్ ఫుడ్‌సేఫ్టీ జైలు శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన జీవనానికి 'ఈట్ రైట్ వాక్'

ఆహర అలవాట్లపై జిల్లా కేంద్రంలో
ర్యాలీ ప్రారంభించిన కలెక్టర్ ప్రతిమా సింగ్




**ప్రజాపక్షం/మెదక్ :** ప్రజాపాలన –ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఆహార భద్రతపై ప్రత్యేక దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ సర్కిల్లో 'ఈట్ రైట్ వాక్' కార్యక్రమాన్ని నిర్వహించగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఈ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ సర్కిల్ నుండి రాందాస్ చౌరస్తా వరకు సరైన ఆహారం ఆరోగ్య భవిష్యత్తు ప్లే కార్డులు చేత బూని నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ రాందాస్ చౌరస్తా వరకు ర్యాలీ కొనసాగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రజల్లో ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ ర్యాలీని నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. శారీరక ఆరోగ్యం కోసం సమతుల్యమైన ఆహారం తీసుకోవడం ఎంతో అవసరమని, ఫాస్ట్ ఫుడ్‌కు దూరంగా ఉండి, పండ్లు, కూరగాయలు, ధాన్యాలు వంటి సహజ ఆహారాలను ఎక్కువగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా వివిధ విభాగాల్లో పనిచేసే ఉత్తమ కార్మికులను గుర్తించి, సత్కరిస్తున్నామన్నారు. ఏప్రిల్ 8న రక్షిత మాతృత్వ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా సురక్షిత ప్రసవాలపై అవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. కళాకారులచే ఎయిడ్స్ నివారణపై కళాజాతలు నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఏప్రిల్ 9న ఎయిడ్స్ నియంత్రణపై 'రెడ్ రన్' ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. 10న హోమియోపతి, ఆయుష్ దినోత్సవం సందర్భంగా కేజీబీవీల్లో, యోగా కేంద్రాల్లో యోగా సాధన చేయించాలని, 11న మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, విద్యార్థులకు మత్తు పదార్థాల నివారణపై వ్యాస రచన పోటీలు, వక్తృత్వ పోటీలు నిర్వహించి, అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, డిసిహెచ్ డాక్టర్ శివ దయాల్, జడ్‌పిఒ హేమ భార్గవి, ఇరిగేషన్ ఇఇ శ్రీనివాసరావు, జిల్లా పరిశ్రమల అధికారి ప్రకాష్ రావు, క్రీడల నిర్వహణ అధికారి రమేష్, మత్స్య శాఖ అధికారి, మున్సిపాలిటీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పోలీసు సేవలను వినియోగించుకోవాలి

పోలీసు కమిషనర్ పి.సాయిచైతన్య




**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకోవాలని, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా పోలీసులు ప్రజలకు మరింత దగ్గర అవ్వాలని పోలీసు కమిషనర్ పి. సాయి చైతన్య అన్నారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా నిజామాబాద్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో పోలీసు కమిషనర్ సాయి చైతన్య, జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజల నుండి 32 ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటికి చట్ట ప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీసు స్టేషన్‌ల యొక్క ఎస్ఐ, సిఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య పరిష్కారానికి సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీసు శాఖ పనిచేస్తుందన్నారు. ప్రజా సమస్యలపై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతిసోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నామని అన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలి

ఐటిడిఎ ఎఓ దామోదర్ స్వామి

**ప్రజాపక్షం/ఉట్నూర్ :** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమన్వయంతో త్వరగా పరిష్కరించాలని ఉట్నూర్ ఐటిడిఎ పరిపాలన అధికారి దామోదర్ స్వామి ఆదేశించారు. సోమవారం ఐటిడిఎ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా భీంపూర్ మండలం తాంసి(కె) గ్రామస్తులు గొర్రెల రుణాలు మంజూరు చేయాలనివిన్నవించారు. అలాగే ఆదిలాబాద్‌కు చెందిన కుడిమెత శ్రీనివాస్ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. వీటితో పాటు పెన్షన్లు, రైతు భరోసా, స్వయం ఉపాధి పథకాలు, రెవెన్యూ వ్యవసాయ శాఖలకు సంబంధించిన పలు సమస్యలపై ప్రజలు దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పివిటిజి ఎపిఓ ఆత్రం భాస్కర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు

**ప్రజాపక్షం/రామాయంపేట :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయాలు జరపాలని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు రైతులకు సూచించారు. సోమవారం ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం మొక్కజొన్నకు మద్దతు ధర 2400 రూపాయలు చెల్లిస్తుందన్నారు. నిజాంపేటలో కూడా మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రజనీకుమారి, మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు, సొసైటీ సీఈవో పుట్టి నర్సింహులు, కౌన్సిలర్లు గజవాడ నాగరాజు, దేవుని రంజిత్, గుగ్లోతు రవి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సరాపు యాదగిరి, మండల పార్టీ అధ్యక్షుడు బండారి మహేందర్‌రెడ్డి, పట్టణ అద్యక్షుడు చింతల స్వామి, నాయకులు దేమె యాదగిరి, మోహన్‌నాయక్, కిష్టారెడ్డి, ఇసుక ప్రకాష్, డాకి స్వామి, బైరం కుమార్, వెంకట్‌రెడ్డి, నాగులు, సిద్దరాములు, తదితరులు పాల్గొన్నారు.




## ప్రతాపరెడ్డి .. రాజకీయ అజ్ఞాని

పదవులు, డబ్బు శాశ్వతం కాదు
పిసిసి అధికార ప్రతినిధి నాయిని యాదగిరి ఆగ్రహం



**ప్రజాపక్షం / గజ్వేల్ :** ప్రతాప్ రెడ్డి నీవొక రాజకీయ అజ్ఞానివి అంటూ పిసిసి అధికార ప్రతినిధి నాయిని యాదగిరి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారం కోసం ఎన్ని పార్టీలు మారతావు? హరీష్ రావు బండారం బయటపెడతా అంటివి మరి ఏమైంది.? అంటూ నిలదీశారు. ప్రతాప్ రెడ్డి ఏ పార్టీలో ఉన్న ఆ పార్టీ భూస్థాపితం అవుతుందని, టిడిపిలో కొనసాగగా ఆ పార్టీని కనుమరుగు చేసి కాంగ్రెస్‌లో చేరినట్లు గుర్తు చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోగా, అధికార కాంక్షతో కెసిఆర్ పంచన చేరి బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తున్నట్లు విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కెసిఆర్‌ను ఓడించమని హరీష్ రావు చెప్పినట్లు ప్రకటించి కోట మైసమ్మ వద్ద ప్రమాణానికి సిద్ధం కాగా, ప్రస్తుతం ఆయనతోనే జట్టు కట్టి ప్రజలను మోసగిస్తున్నట్లు ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే టికెట్ హామీతో ఆ పార్టీలో కొనసాగుతుండగా, టికెట్ ఇవ్వకుంటే? ఏ పార్టీలో చేరతావని ప్రశ్నించారు. నీ జీవితమంతా మోసాల మయం కాగా, దశాబ్దాల క్రితం నీ బ్రతుకు, జీవితాన్ని గుర్తుకు తెచ్చుకోవాలని సూచించారు. ఎన్నికల్లో పోటీ చేస్తే ఆర్థికంగా నష్టపోవడం సహజం కాగా, మరి పోటీ చేసిన ప్రతిసారి రూ కోట్లు కూడబెడుతున్న కిటికేదో చెప్పాలని కోరారు. డిసిసి అధ్యక్షులు తూంకుంట అంక్షా రెడ్డి శాంతియుత పద్ధతుల్లో కెసిఆర్ క్యాంపు ఆఫీసులో సిఎం ఫోటో పెట్టగా, నువ్వు ఏ హోదాలో దానిని తొలగించావో? చెప్పాలని డిమాండ్ చేశారు. నీ వ్యవహారం చూస్తుంటే దివంగత ఎమ్మెల్యే సంజీవరావుతో చేసిన సాన్నిహిత్యమే కనిపిస్తోందని, త్వరలోనే కెసిఆర్, హరీష్‌రావును నట్టేట ముంచడం ఖాయమని పేర్కొన్నారు. చిన్న వయస్సులోనే పరిపక్వత నేతగా ఆంక్షా రెడ్డి ఎదుగుతున్న తీరును బిఆర్ఎస్ నేతలు జీర్ణించుకోలేక పోతుండగా, ప్రతాప్ రెడ్డి మాట్లాడే భాష, పద్ధతి మార్చుకోవాలని హెచ్చరిస్తూ నీ కలలు కల్లలు కాక తప్పవని చెప్పారు. ప్రజల సొమ్ముతో కేసీఆర్ జల్సాలు చేస్తుండగా, ఆయన క్యాంపు ఆఫీసుకు వస్తే నీకు నొప్పి ఏమిటని ప్రశ్నిస్తూ సమస్యల పరిష్కారం కోసం ముంపు బాధితులు, ప్రజలు ఎక్కడికి వెళ్లాలని ప్రశ్నించారు. ప్రతిపక్ష నేతగా సదుపాయాలు పొందుతున్న కేసీఆర్ బయటకి రావాలని కోరుతుండగా, బందుల పేరుతో ప్రతాప్ రెడ్డి ఉడత ఊపులకు భయపడేది లేదని వివరించారు.

## ఆదిలాబాద్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని వినతి



**ప్రజాపక్షం/ ఆదిలాబాద్ అర్బన్ :** ఆదిలాబాద్ పట్టణాభివృద్ధికి అవసరమైన నిధులను కేటాయించి సహకరించాలని కోరుతూ మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష, అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్ రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. సోమవారం బజార్‌హత్నూర్ మండలం పిప్పిరిలో నిర్వహించిన బహిరంగ సభ అనంతరం వారు ముఖ్యమంత్రిని కలిసి జిల్లా సమస్యలను వివరించారు. పట్టణ అభివృద్ధికి సంబంధించిన పూర్తి నివేదికలను ఈ సందర్భంగా ముఖ్యమంతికి అందజేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన సిఎం రేవంత్ రెడ్డి, జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తగిన నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఐడిఓసి ఉద్యోగులకు వ్యాధుల నిర్ధారణ పరీక్షలు



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** ఉద్యోగులందరూ తప్పకుండా నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. సోమవారం ఐడీఓసీ ఉద్యోగులకు జీవనశైలి వ్యాధుల నిర్ధారణ పరీక్షలు రెండు రోజుల ఆరోగ్య శిబిరాలను కలెక్టర్ ప్రారంభించారని జిల్లా వైద్యాధికారిని డాక్టర్ బి రాజశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐడీఓసీలోని అన్ని శాఖల ఉద్యోగులు సుమారు 800 అందరూ జీవనశైలి వ్యాధులైన హైపర్ టెన్షన్, గుండె జబ్బులు, మధుమేహం, క్యాన్సర్ మొదలగు వ్యాధులకై నిర్ధారణ పరీక్షలను 6, 7 రెండు రోజులు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం వరకు నిర్వహించటం జరుగుతుందన్నారు. అందరూ తప్పకుండా నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ప్రతి ఉద్యోగి తన జీవనశైలిలో మార్పులను చేసుకుంటూ గుండె జబ్బులు, మధుమేహం, కేన్సర్ లాంటి వ్యాధులకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతిప్రణాళికలో భాగంగా ఆరోగ్యంపై హెల్త్‌వీక్ నిర్వహించటం జరుగుతుందని దాంట్లో భాగంగా సోమవారం ఆరోగ్య భద్రతపై అవగాహన దినోత్సవం నిర్వహించుకోవటం జరుగుతుదన్నారు. దీని కోసం పోషకాహారం, సిరిధాన్యాలు ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలను మాత్రమే వాడాలన్నారు. జిల్లా వైద్యాధికారి రాజశ్రీ మాట్లాడుతూ నాలుగు వైద్యబృందాలచే ఉద్యోగుల కోసం జీవనశైలి వ్యాధుల నిర్ధారణ పరీక్షలను నిర్వహించామన్నారు. కార్యక్రమంలో వైద్యులు,అధికారులు, ఆశలు, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలు పరిష్కరించాలి

ప్రభుత్వానికి భారతీయ కిషాన్ సంఘ్ డిమాండ్



**ప్రజాపక్షం / కొండాపూర్ :** రైతు సమస్యలపై భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా స్థాయి సమావేశాన్ని అద్యక్షులు పి. నరసింహరెడ్డి అధ్యక్షతన సంగారెడ్డి జిల్లా కార్యాలయంలో సోమవారం నాడు నిర్వహించారు. ఈ సమావేశంలో పలు ముఖ్యమైన రైతు సమస్యలను గురించి చర్చించి ఆమోదించారు. ఆకాల వడగళ్ల వర్షాల కారణంగా మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయినందున ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన రైతులకు తగిన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే జొన్నల కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి ఎకరానికి 20 క్వింటాళ్ల చొప్పున కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. రైతులకు సరపరా చేస్తున్న విద్యుత్ ను సాయంత్రం 4 గంటల 45 నిమిషాలకు నిలిపి వేస్తున్న విషయంపై సంగారెడ్డి ఎస్ఈ ని కలిసి సాయంత్రం 6.30 వరకు మూడు ఫేస్‌ల విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. అదే విధంగా దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకు బిందు సేద్య పరికరాలను రాయితిపై అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రదాన కార్యదర్శి పి.రామకృష్ణ రెడ్డి కోశాధికారి సదానందరెడ్డి ,యువ ప్రముఖ్ ,మనోహర్ రెడ్డి ఉపాధ్యాక్షులు వీరన్న పటేల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కృష్ణారెడ్డి, సదాశివపేట ,సంగారెడ్డి మండలాల అద్యక్షులు రాజశేఖర్‌రెడ్డి మొగులయ్య, పొట్టి పల్లి మల్లన్న రామకృష్ణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సొంతగడ్డపై ఆర్‌సిబికి భారీ విజయం

### డేవిడ్ సిక్సర్ల మోతకు అల్లాడిన సూపర్ కింగ్స్..

సొంత ఇలాకాలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు గర్జించింది. చిన్నస్వామి స్టేడియంలో బ్యాటర్ల ఊచకోతకు, బౌలర్ల వికెట్ల వేట తోడవ్వగా ఆర్‌సిబి 43 పరుగులతో భారీ విజయం సాధించింది. టిమ్ డేవిడ్(70 నాటౌట్), దేవ్‌దత్ పడిక్కల్(50) మెరుపులతో కొండంత స్కోర్ కొట్టిన బెంగళూరు.. పవర్ ప్లేలోనే చెన్నై సూపర్ కింగ్స్‌ను ఓటమి అంచుల్లోకి నెట్టింది. టాపార్డర్ కుప్పకూలిన చోట సర్ఫరాజ్ ఖాన్(50), ప్రశాంత్ వీర్(43)లు బ్యాట్ ఝులిపించారు. ఆఖర్లో జేమీ ఓవర్టన్(37) ధనాధన్ ఆడినా సరిపోలేదు. ఫలితంగా చెన్నై ఖాతాలో హ్యాట్రిక్ ఓటమి చేరింది. పంతొమ్మిదో సీజన్‌లో రికార్డు స్కోర్ బాదిన ఆర్‌సిబి వరసగా రెండో విజయం నమోదు చేసింది. చిన్నస్వామి స్టేడియంలో ప్రత్యర్థి నిర్దేశించిన కొండంత లక్ష్యాన్ని చూసి నీరుగారిపోయిన సూపర్ కింగ్స్ ఏ దశలోనూ గెలుపు దిశగా సాగలేదు. బౌలర్లు విఫలమైన చోట బ్యాటర్లూ 'మేము ఆడలేమంటూ' చేతులెత్తేశారు. జాకబ్ డఫ్ఫీ వేసిన తొలి ఓవర్లో సిక్సర్ బాదిన రుతురాజ్ గైక్వాడ్(7) సులువుగా వికెట్ ఇచ్చేయగా.. గత మ్యాచ్‌లో అర్ధ శతకంతో రెచ్చిపోయిన ఆయుష్ మాత్రే(1)ను భువనేశ్వర్ ఔట్ చేశాడు. భారీ స్కోర్ బాకీ పడిన సంజూ శాంసన్ మరోసారి నిరాశపరుస్తూ 9 పరుగులకే వెనుదిరిగాడు.



**సర్ఫరాజ్ మెరిసినా..**

డఫ్ఫీ, భువనేశ్వర్‌ల విజృంభణతో 30 కే మూడు బిగ్ వికెట్లు పడిన వేళ సర్ఫరాజ్ ఖాన్(50), ఇంప్యాక్ట్ సబ్ కార్తిక్ శర్మ(6)లు బౌండరీలతో స్కోర్ బోర్డును నడిపించారు. అయితే.. కృనాల్ పాండ్యా(236) ఒకే ఓవర్లో వీరిద్దరని పెవిలియన్ పంపి చెన్నైని మరింత కష్టాల్లోకి నెట్టాడు.శివం దూబే(18) కాసేపు అలరించాడంతే. ప్రశాంత్ వీర్(43), జేమీ ఓవర్టన్(37)లు ఆర్సీబీ బౌలర్లను ప్రతిఘటించారు. స్కోర్ 100 దాటించి ఆరో వికెట్‌కు 57 రన్స్ జోడించిన ఈ ద్వయాన్ని డైవింగ్ క్యాచ్‌తో పాటిదార్ విడదీశాడు. కాసేపటికే ఓవర్టన్ ఇన్నింగ్స్ ముగియగా.. సీఎస్కే 207 పరుగులకే పరిమితమైంది.

**ఆ ఇద్దరూ.. ఆకాశమే హద్దుగా**

సొంత గడ్డపై రాయల్ ఛాలెంజర్స్ బ్యాటర్లు పూనకాలు వచ్చినట్టే చెలరేగారు. ఓపెనర్లు శుభారంభమివ్వగా.. దానికి రెండింతలు అన్నట్టు మిడిలార్డర్ బ్యాటర్లు సుడిగాలి ఇన్నింగ్స్‌తో చెన్నై సూపర్ కింగ్స్ బౌలర్ల భరతం పట్టారు. ఫలితంగా ఈ సీజన్‌లో అత్యధిక స్కోర్ నమోదు చేసింది ఆర్సీబీ. పవర్ ప్లేలోనే విరాట్ కోహ్లీ(28) ఔటైనా.. దేవ్‌దత్ పడిక్కల్(50) జతగా ఫిలిప్ సాల్ట్(46) స్కోర్ బోర్డును ఉరికించాడు. అర్ధ శతకానికి చేరువైన సాల్ట్‌ను దూబే వెనక్కి పంపాడు. అనంతరం పడిక్కల్‌తో కెప్టెన్ రజత్ పాటిదార్(48 నాటౌట్) సూపర్ కింగ్స్ బౌలర్లను చెడుగుడు ఆడుకున్నాడు. ఓవర్టన్ ఓవర్లో స్కూప్ షాట్‌కు యత్నించిన పడిక్కల్ బౌల్డ్ అయ్యాడు. అయినా.. ఆర్సీబీ స్కోర్ వేగం తగ్గలేదు. చివరి ఐదు ఓవర్లలో టిమ్ డేవిడ్(70 నాటౌట్) ఆకాశమే హద్దుగా.. సిక్సర్లే సిక్సర్లు బాదేశాడు. 16వ ఓవర్ నుంచి మొదలైన అతడి దూకుడు చివరి ఓవర్ వరకూ కొనసాగింది. దాంతో.. ఆర్సీబీ నిర్ణీత ఓవర్లలో వికెట్ల నష్టానికి 250 పరుగుల భారీ స్కోర్ చేసింది.

### ప్రపంచర్యాంకింగ్స్‌లో

# గౌతమ్‌కు 2 స్థానం



పారా తైక్వాండో ప్రపంచ ర్యాంకింగ్స్‌లో వరంగల్‌కు చెందిన క్రీడాకారుడు ఎల్లావుల గౌతమ్ యాదవ్ సీనియర్ మెన్ పీ51 విభాగంలో 2వ స్థానం దకించుకున్నారు. ఇప్పటికే ప్రపంచ చాంపియన్ షిప్‌లో స్వర్ణ పతకం సాధించిన ఆయన తాజా ర్యాంకింగ్స్‌లో దేశానికి, తెలంగాణ రాష్ట్రానికి కీర్తి తీసుకొచ్చారు. వరంగల్ నుంచి ప్రపంచస్థాయి వరకు ఎదిగిన ఆయన ప్రయాణం అనేక పారా క్రీడాకారులకు ప్రేరణగా నిలుస్తుందని, ఈ విజయంతో రాష్ట్రంలో పారా క్రీడలపై మరింత అవగాహన పెరిగే అవకాశం ఉందని క్రీడావర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఈ సందర్భంగా క్రీడాధికారులు, అభిమానులు గౌతమ్ యాదవ్‌ను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పారా ఒలింపిక్స్‌లో బంగారు పతకం సాధించి వరంగల్ ఖ్యాతిని చాటుతానని ఈ సందర్భంగా గౌతమ్ యాదవ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రజ్ఞానందకు ఐదో డ్రా



**పాఫోస్ (సైప్రస్) :** ప్రతిష్టాత్మక క్యాండిడేట్స్ చెస్ టోర్నీలో భారత గ్రాండ్మాస్టర్ ప్రజ్ఞానంద డ్రాల పరంపర ఏడో రౌండ్లోనూ కొనసాగింది. ఓపెన్ క్యాటగిరీలో హికారు నకముర (యూఎస్ఏ)తో కీలకమైన ఏడో రౌండ్ ఆడిన అతడు.. ఈ గేమ్నూ డ్రాగా ముగించాడు. ఈ టోర్నీలో అతడికి ఇది వరుసగా నాలుగో డ్రా కావడం విశేషం. 12 రౌండ్లున్న ఈ టోర్నీలో 7 రౌండ్లు ముగిసేసరికి ప్రజ్ఞానంద్.. 3.5 పాయింట్లతో మూడో స్థానంలో ఉన్నాడు. మహిళల విభాగంలో వైశాలి.. టాన్ జోంగ్యి (చైనా)పై గెలిచి వరుసగా రెండో విజయాన్ని నమోదుచేసింది.

## యువతరంగం

# ఒకే వ్యక్తి.. పలు ఉద్యోగాలు..



ఒకే వ్యక్తి ఒకటి కంటే ఎక్కువ ఉద్యోగాలు చేయడం కొత్తకాకపోయినా, ఇటీవలి కాలంలో ఇది ఎక్కువ మందికి అత్యవసరంగా మారింది. దీనిని పాలీ వర్కింగ్‌గా పేర్కొంటున్నారు. అంటే, ఒకే సమయంలో ఒక వ్యక్తి రెండు లేదా అంత కంటే ఎక్కువ ఉద్యోగాలు, ప్రాజెక్టులు లేదా ఆదాయ వనరులను నిర్వహించడం. ఇది ఫుల్‌టైమ్ ఉద్యోగం + ఫ్రీలాన్స్ పని, పార్ట్‌టైమ్ + కన్సల్టింగ్, లేదా అనేక కాంట్రాక్ట్ ప్రాజెక్టుల రూపంలో ఉండవచ్చు. సరళంగా చెప్పాలంటే, ఒకే జీతంపైన ఆధారపడకుండా అనేక మార్గాల్లో పని చేయడం. ఇది మోసంకాదు. పారదర్శకంగా, ఒప్పంద నిబంధనలు పాటిస్తూ చేయబడితే ఇది ఆధునిక వర్క్ మోడల్‌గా పరిగణించబడుతోంది. పాలీ వర్కింగ్‌లో ప్రధానంగా సమయం, నైపుణ్యాలు, ఆదాయ విభిన్నీకరణ అనే మూడు మూలాంశాలు ఉంటాయి. మొదటిగా, సమయం విభజన అత్యంత కీలకం. వ్యక్తి తన రోజును లేదా వారాన్ని ఖచ్చితంగా ప్రణాళిక చేస్తాడు. ఉదయం ప్రధాన ఉద్యోగం, సాయంత్రం ఫ్రీలాన్స్ పని, వీకెండ్‌లలో కన్సల్టింగ్ వంటి నిర్మాణం సాధారణం. టైమ్ మేనేజ్‌మెంట్ లోపిస్తే మొత్తం వ్యవస్థ దెబ్బతింటుంది. రెండవది, నైపుణ్యాల వినియోగం. ఒకే స్కిల్‌ను అనేక వేదికల్లో ఉపయోగించవచ్చు లేదా వేర్వేరు స్కిల్స్‌ను వేర్వేరు పనులకు ఉపయోగించవచ్చు. ఉదాహరణకు, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఒక కంపెనీలో పని చేస్తూనే, ఇతర స్టార్టప్‌లకు కన్సల్టింగ్ చేయవచ్చు లేదా ఆన్‌లైన్ కోర్సులు బోధించవచ్చు. ఒకే వ్యక్తి అనేక పాత్రలు పోషించడం పాలీవర్కింగ్ లక్షణం. ఇక మూడవది, ఆదాయ విభిన్నీకరణ. ఒకే ఉద్యోగంపై ఆధారపడకుండా, అనేక ఆదాయ మార్గాలను సృష్టించడం దీని ముఖ్య ఉద్దేశ్యం. ఒక పని కోల్పోయినా, ఇతర వనరులు కొనసాగుతాయి. ఇది ఆర్థిక భద్రతను పెంచుతుంది.

**పాలీ వర్కింగ్ వర్సెస్ మూన్‌లైటింగ్...** పాలీ వర్కింగ్.. మూన్‌లైటింగ్ రెండూ ఒకేసారి అనేక పనులు చేయడం లాగా కనిపించినా, తేడా పారదర్శకత, అనుమతిలో ఉంది. పాలీ వర్కింగ్ సాధారణంగా యజమానికి తెలియజేసి, ఒప్పందం ఉల్లంఘించకుండా చేయబడుతుంది. మూన్‌లైటింగ్ మాత్రం యజమానికి తెలియకుండా లేదా కంపెనీ పాలసీకి వ్యతిరేకంగా రెండో పనిచేయడం. మూన్‌లైటింగ్‌లో చట్టపరమైన, నైతిక రిస్క్ ఎక్కువ. ఉదాహరణకు, ఒక ఉద్యోగి తన కంపెనీ అనుమతితో వీకెండ్‌లలో కన్సల్టింగ్ చేస్తే అది పాలీ వర్కింగ్. కానీ ప్రధాన ఉద్యోగం దాచిపెట్టి, పోటీ సంస్థకు రహస్యంగా పని చేస్తే అది మూన్‌లైటింగ్.

మన దేశంలో పాలీ వర్కింగ్ లేదా మూన్‌లైటింగ్ అనే పదాలకు ప్రత్యేక చట్టం లేదు. అయితే ఇతర కార్మిక చట్టాలు, ముఖ్యంగా ఉద్యోగ ఒప్పందం కీలకం. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(జి) ప్రకారం ప్రతి పౌరుడికి వృత్తి స్వేచ్ఛ ఉంది. అయితే యజమానిఉద్యోగి సంబంధంలో సమంజసమైన పరిమితులు విధించవచ్చు. ఉద్యోగ ఒప్పందాల్లోని క్లాజ్‌లను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు ఉండవచ్చు. అందువల్ల ఒప్పందం చదవడం తప్పనిసరి.

**ఏ రంగాల్లో అనుమతిస్తారు?...** ఐటి, సాఫ్ట్‌వేర్ రంగాల్లో కండిషనల్‌గా అనుమతిస్తారు, ముఖ్యంగా నాన్‌కాంపిటీటివ్ ఫ్రీలాన్స్ పని అయితే. అకడమిక్ రంగంలో గెస్ట్ లెక్చర్లు, రచనలను సాధారణంగా అనుమతిస్తారు. సృజనాత్మక రంగాల్లో కూడా సాధారణంగా స్వేచ్ఛ ఉంటుంది. ప్రభుత్వ ఉద్యోగాలు, బ్యాంకింగ్, డిఫెన్స్ వంటి రంగాల్లో మాత్రం కఠిన పరిమితులు ఉంటాయి. ముందస్తు అనుమతి లేకుండా ఇతర పని చేయడం క్రమశిక్షణా చర్యలకు దారి తీస్తుంది.

**ప్రయోజనాలు.. ప్రమాదాలు...** పాలీ వర్కింగ్ ద్వారా ఆదాయం పెరుగుతుంది, స్కిల్స్ అభివృద్ధి చెందుతాయి, కెరీర్‌పై స్వీయ నియంత్రణ పెరుగుతుంది. అయితే శారీరక, మానసిక ఒత్తిడి, బర్నౌట్, వర్క్‌లైఫ్ అసమతుల్యత వంటి ప్రమాదాలు ఉన్నాయి. సమయ నియంత్రణ లేకపోతే ఇది అవకాశంగా కాకుండా భారంగా మారుతుంది. పాలీ వర్కింగ్ స్వతహాగా అక్రమం కాదు. అది పారదర్శకంగా, ఒప్పందం పాటిస్తూ, కన్ఫ్లిక్ట్ లేకుండా చేస్తే భవిష్యత్తు వర్క్ మోడల్‌గా ఉపయోగకరం. మూన్‌లైటింగ్ మాత్రం దాచిపెట్టాల్సి వస్తే ప్రమాదకరం. తుదినిర్ణయం అనేది ఉద్యోగ ఒప్పందం, పనిచేస్తున్న రంగం అనే అంశాలపై ఆధారపడి ఉంటుంది.

## ప్రయోగ శిఖరమైన మట్టి కణం..



లండన్ నగరంలోని ఓ చిన్న వీధిలో పుస్తకాల దుకాణం. ధూళిపట్టిన కవర్లు, చీలిన పేజీలు, నిశ్శబ్దంగా వరుసగా నిలిచిన గ్రంథాలు. ఆ దుకాణంలో పద్నాలుగేళ్ల బాలుడు పుస్తకాలను కట్టే పని చేస్తూ ఉండేవాడు. అతని పేరు మైఖేల్ ఫెరడే. పేద కమ్మరి కుటుంబంలో జన్మించిన అతనికి పాఠశాల విద్య చాలా తక్కువ. కానీ అతనికి అపారమైన జిజ్ఞాస అనే ఒక అసాధారణమైన లక్షణం ఉండేది. పుస్తకాలను కట్టలుగా కట్టడం అతని వృత్తి. అలా కట్టడానికి ముందు వాటిని చదవడం అతని హాబీ. ప్రతి శాస్త్రగ్రంథం అతనికి కొత్త ప్రపంచాన్ని తెరిచింది. విద్యుత్, అయస్కాంతం, రసాయనశాస్త్రం... వంటివి కేవలం పదాలు కాదు.. ఎందుకంటే, అవి అతని కలలు. అందుకే, పుస్తకాలతో నిండిన ఆ దుకాణమే అతని విశ్వవిద్యాలయమైంది. ఒకరోజు ఫారడే లండన్‌లోని రాయల్ ఇన్‌స్టిట్యూట్‌లో సుప్రసిద్ధ శాస్త్రవేత్త హంఫ్రీడేవీ ఉపన్యాసం విన్నాడు. శ్రద్ధగా నోట్స్ తీసుకున్నాడు. ఉపన్యాసం ముగిసిన తర్వాత, తనజీవితాన్ని శాస్త్రపరిశోధనలకే అంకితం చేయాలని అతను ఒక నిర్ణయం తీసుకున్నాడు. ధైర్యం చేసి డేవీకి తన నోట్స్ పంపించాడు. ఆ నోట్స్‌లోని స్పష్టత చూసి డేవీ ఆశ్చర్యపోయాడు. ఫారడేకు సహాయకుడిగా అవకాశం ఇచ్చాడు. ఒక పుస్తక దుకాణం శిష్యుడి జీవితంలో ఇదే తొలి మలుపు. ప్రయోగశాలలో ఫారడే కేవలం ఆదేశాలు పాటించడంతో ఆగలేదు. ప్రశ్నలు అడిగేవాడు. 1820లో విద్యుత్, అయస్కాంతం మధ్య సంబంధంపై ప్రపంచం సందేహంలో ఉండగా, ఫారడే నిరంతరం ప్రయోగాలు చేశాడు. చివరకు 1831లో అతను ఒక విప్లవాత్మక సత్యాన్ని నిరూపించాడు. మారుతున్న అయస్కాంత క్షేత్రం విద్యుత్ ప్రవాహాన్ని సృష్టిస్తుంది. ఈ సిద్ధాంతమే ఆధునిక జనరేటర్ల పునాది. నేడు ప్రపంచాన్ని వెలిగించే విద్యుత్ కేంద్రాల వెనుక ఉన్న మౌలిక ఆలోచన అతనిదే. గణితం అతనికి బలంగా రాకపోయినా, అతనికి స్పష్టమైన దృశ్యకల్పన ఉండేది. అయస్కాంత క్షేత్రరేఖల భావనను పరిచయం చేశాడు. అతని ఆలోచనలను తరువాత జేమ్స్ క్లెర్క్ మాక్స్‌వెల్ గణిత రూపంలో వ్యక్తీకరించి, వెలుగు ఒక విద్యుత్‌అయస్కాంత తరంగమనినిరూపించాడు. ఫారడే విత్తిన విత్తనం శాస్త్రాన్ని శాశ్వతంగా మార్చింది. అయితే, అతని జీవితం అప్పటి నుంచే మరింత కఠినంగా మారింది. పేరుప్రఖ్యాతులు పెరుగుతున్న కొద్దీ అసూయపడేవారు పెరిగారు. ఆసమయంలో అతను 'పని మొదలు పెట్టు... పూర్తిచేయి.. వివరాలు ప్రచురించు..' అనే సిద్ధాంతాన్ని పాటించాడు. ఫారడే యువతకు అతని జీవితం ఒక దిక్సూచి... ఒక మార్గదర్శకం.. అనసరణీయ విధానం.

# ప్రజాపోరాటాల పార్టీ సిపిఐని ఆదరించండి



హనుమకొండలో..

### రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న 'ఇంటింటికీ' కార్యక్రమం

**ప్రజాపక్షం/హనుమకొండ :** ప్రజా సమస్యల పరిష్కారానికే రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికీ సిపిఐ కార్యక్రమాన్ని చేపట్టినట్లు, పేద ప్రజల కోసం పని చేస్తున్న సిపిఐకి విరివిగా విరాళాలు ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం హనుమకొండ నగరంలోని బాలసముద్రంలో ఇంటింటికీ సిపిఐ కార్యక్రమానికి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రచారంలో పార్టీ నాయకులు ప్రజల సాధకబాధకాలను స్వయంగా తెలుసుకొని, వాటి పరిష్కారానికి కృషిచేస్తారన్నారు. కార్యక్రమంలో సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, రాష్ట్ర సమితి సభ్యురాలు మంద సదాలక్ష్మి, పార్టీ నాయకులు ఎన్.అశోక్ స్టాలిన్, ఏదునూరి వెంకట్రాజం, కొట్టేపాక రవి, మాలోతు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**హసన్‌పర్తి :** కాజీపేట రైల్వే వ్యాగన్ ఫ్యాక్టరీలో భూనిర్వాసితులకు స్థానికులకు ఉద్యోగ ఉపాధి కల్పించాలని సిపిఐ రాష్ట్ర నాయకులు నేదునూరి జ్యోతి, మోతే లింగారెడ్డి కోరారు. ఇంటింటికి సిపిఐ కార్యక్రమం జయగిరి గ్రామంలో సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు నేదునూరి రాజమౌళి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మెట్టు శ్యాంసుందర్‌రెడ్డి, అసంపర్తి మండలం సిపిఐ కార్యదర్శి గోపు బుచ్చిరెడ్డి, నాంపల్లి లక్ష్మయ్య, గడ్డం చంద్రమౌళి, నేదునూరి రామచంద్ర, కొంగంటి కుమార్ చంద్రకుమార్, రవి, యటకాల భరత్, కుమారస్వామి పాల్గొన్నారు.

**మహబూబ్ నగర్ :** వందేళ్ళ చరిత్ర గల ఏకైక పార్టీ సిపిఐ అని పార్టీ మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శి బి.బాలకిషన్ అన్నారు. ఇంటింటికీ సిపిఐ ' కార్యక్రమాన్ని మహబూబ్ నగర్ పట్టణంలోని న్యూ మోతి నగర్ బోయపల్లి గేట్ ఏరియాలో నిర్వహించి విరాళాల సేకరణ ప్రారంభించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె. పద్మావతి, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, రాజశేఖర్, పట్టణ కార్యదర్శి ఇందిరక్క,భావని, పద్మ తదితరులు పాల్గొన్నారు.

**నాగర్ కర్నూల్ :** గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే ఉద్యమాలను ఉధృతం చేస్తామని సిపిఐ నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి ఫయాజ్ హెచ్చరించారు. సోమవారం కోడేరు మండల కేంద్రంలో ఇంటింటికీ సిపిఐ గడపగడపకు సిపిఐ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఐ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి సింగోటం మాజీ సర్పంచ్ ఆర్.ఇందిరమ్మ, సిపిఐ కోడేరు మండల కార్యదర్శి జిల్లా కౌన్సిల్ సభ్యులు తుమ్మల శివుడు, మండల నాయకులు ఎండి యూసుఫ్, ఎండి జావిద్,చ బాలస్వామి, శివమ్మ, తప్పెట లెనిన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**కోదాడ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేని పక్షంలో ప్రజా ఆందోళనలు చేపడతామని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణ పరిధిలోని రామిరెడ్డి పాలెం, కెఎల్‌ఆర్ నగర్, నాగుబండి నగర్, ఉత్తం పద్మావతినగర్‌లో నిర్వహిస్తున్న ఇంటింటికీ సిపిఐ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు, పట్టణ కార్యదర్శి ఎస్‌కె లతీఫ్, రెమిడాల రాజు పాల్గొన్నారు.




హసనపర్తి..



మహబూబ్‌నగర్...




నాగర్‌కర్నూల్...



కోదాడ...

### కార్పొరేట్ల కోసమే మోదీ పాలనలో

# ప్రజలపై పెరుగుతున్న భారాలు

### పేదల సంక్షేమం పక్కనపెట్టి దోపిడీ విధానాలు అమలు
### ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం




**ప్రజాపక్షం/మర్రిగూడ :** కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తూ, పేద ప్రజలపై అమానుషంగా భారాలు మోపుతోందని ఎమ్మెల్సీ, సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం తీవ్రంగా విమర్శించారు. నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలంలో సిపిఐ మండల కౌన్సిల్ సమావేశం రామిడి భూపతి రెడ్డి అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నెల్లికంటి సత్యం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పూర్తిగా కార్పొరేట్ అనుకూల విధానాలను అమలు చేస్తూ, పేదల సంక్షేమాన్ని నిర్వీర్యం చేస్తోందని మండిపడ్డారు. ప్రపంచ ఆర్థిక పరిస్థితులు రోజు రోజుకు అస్థిరంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 2026లో ప్రపంచ మార్కెట్లు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొనే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. మధ్య ప్రాచ్యంలో పెరుగుతున్న యుద్ధ వాతావరణం, వడ్డీ రేట్ల పెరుగుదల,ఆర్థిక ఒత్తిడులు కలిసి భారీ మార్కెట్ పతనానికి దారితీసే అవకాశముందని పేర్కొన్నారు. ఈపరిస్థితుల్లో నష్టపోయేది కార్పొరేట్లు కాదని, సామాన్య ప్రజలేనని స్పష్టం చేశారు. ధరల పెరుగుదల, ఉద్యోగ అవకాశాల క్షీణత, అప్పుల భారంతో సాధారణ కుటుంబాలు తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టబడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి నిర్బంధంగా అందాలని కోరారు. రెండో విడత ఇండ్ల నిర్మాణంలో అనవసర అడ్డంకులు సృష్టించకుండా, ఇంటి యజమానులు స్వేచ్ఛగా నిర్మాణం చేపట్టేలా ప్రభుత్వం వాగ్దానం చేసిన నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న సాగునీటి మరియు అభివృద్ధి ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేసి, నల్లగొండ జిల్లాను సస్యశ్యామలం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఈదుల బిక్షంరెడ్డి, మండల కన్వీనర్ బుర్ర శేఖర్, కొట్టాల సర్పంచ్ కల్లెట్ల లింగయ్య, చెల్లం పాండురంగరావు, ఎరకల నిరంజన్, జక్కల అంజయ్య, మాద సత్యం, బొల్లం యాదయ్య, కొట్టం యాదయ్య, బాలకిషన్, అల్వాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# దళితులంతా సంఘటితమైతేనే సమస్యలు పరిష్కారం

### మారపాక అనిల్, ఎస్.కె.సాబీర్ పాషా




**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** తరాలుగా అణిచివేత, అంటరానితనం, వివక్షత, పోపిడీకి గురవుతున్న దళితులంతా సంఘటితమైన నాడే సమస్యలను అధిగమించే అవకాశం ఉంటుందని దళిత హక్కుల పోరాట సమితి(డిహెచ్‌పిఎస్) రాష్ట్ర ప్రధానకార్యదర్శి మారుపాక అనిల్ అన్నారు. సోమవారం సిపిఐ కార్యాలయం శేషగిరి భవన్‌లో డిహెచ్‌పిఎస్ జిల్లా విస్తృతస్థాయి సమావేశం పేరాల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి విచ్చేసి అనిల్ మాట్లాడుతూ అంటరానితనం అనే అమానవీయ దురాచారానికి దళితులు తరతరాలుగా బలైపోతున్నారని, సామాజిక, రాజకీయ, ఆర్థిక అసమానతలను ఎదుర్కొంటున్నారని, దీనిని తప్పికొట్టేందుకు దళితులంతా ఏకం కావాలన్నారు. దేశంలో నరేంద్రమోదీ పాలనలో దళితులపై దాడులు పెరిగాయన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, కూల నిర్మూలన కాగితాలకే పరిమితమైందన్నారు. అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లు పాలకుల విధానాల వల్ల అపహాస్యం పాలవుతున్నాయన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలకు పాలకులు పాతరవేస్తూ ప్రైవేటీ కరణవైపు మొగ్గు చూపుతున్నారని, తద్వారా దళితులు ఉపాధి అవకాశాల్లో వెనుక్కు నెట్టబడుతున్నారని చెప్పారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటు పరం చేయడం వల్ల రిజర్వేషన్ సౌకర్యంతో ఉద్యోగ అవకాశాలు పొందే దళితులకు అన్యాయం జరుగుతుందని మండిపడ్డారు ప్రైవేటు రంగంలో కూడా రిజర్వేషన్ సదుపాయాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా మాట్లాడుతూ రాజ్యాంగ బద్దంగా ఎన్నికైన ప్రభుత్వాలు దళితుల అభివృద్ధికి చట్టబద్దంగా కేటాయించాల్సిన 20శాతం నిధులను ఏనాడూ కేటాయించలేదని, అరకొర కేటాయింపులు కూడా దళిత వర్గాల సంక్షేమానికి వినియోగించకుండా పాలకులు దారిమళ్లిస్తున్నారని మండిపడ్డారు. ఏజెన్సీ ప్రాంతంలో తరాలుగా జీవనం సాగిస్తున్న దళితులు అన్నిరంగాల్లో వివక్షతకు గురవుతున్నారని, స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ల ప్రక్రియలో కూడా తీరని అన్యాయం జరుగుతుందన్నారు. గిరిజనులతో పాటు జీవనం సాగుతున్న దళితుల పోడు భూములకు ప్రభుత్వం పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. డిహెచ్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. గత ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ పాలన ఉందని, ఎన్నికల హామీలో భాగంగా దళితులకు చేవెళ్ల డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను రేవంత్ సర్కార్ నిలుపుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో దళితుల ఆర్థిక, రాజకీయ సమాజిక హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం కొరకు, కుల వివక్షత నిర్మూలన కొరకు ఆందోళనలు, పోరాటాలు చేయాల్సిన సమయం ఆసన్నమైందని, అందులో భాగంగా ఈ నెల 17,18 తేదీల్లో వరంగల్ వేదికగా జరిగే డిహెచ్‌పిఎస్ రాష్ట్ర 2వ మహాసభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. అనంతరం మేయర్ మూడ్ గణేష్‌తో పాటు దళిత సామాజిక వర్గానికి చెందిన నూతన కార్పొరేటర్లను సమావేశంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కె.రత్నకుమారి, మోహన్‌రావు, మేయర్ మూడ్ గణేష్, కార్పొరేటర్లు పోలమూరి ధనలక్ష్మి, మద్దాల హరిత, గుర్రం వెంకటేశ్వర్లు, ఎర్రవెల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# 'సర్' మ్యాపింగ్‌కు రాజకీయ పార్టీలు సహకరించాలి

ఈవీఎం, వివి ప్యాట్ గోదాంను ప్రారంభించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



**ప్రజాపక్షం/హనుమకొండ :** రాష్ట్రంలో ఈవీఎంల భద్రతను మరింత బలోపేతం చేయడానికి నూతన గోడౌన్ నిర్మిస్తున్నట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. సోమవారం హనుమకొండ సుబేదారి ప్రాంతంలోని రెడ్ క్రాస్ సమీపంలో ఈవీఎంలు, వీవీప్యాట్ యంత్రాలను భద్రపరిచేందుకు నిర్మించిన నూతన గోడౌన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శిలాఫలకాన్ని ఆవిష్కరించి, రిబ్బన్ కట్ చేసి భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ఈవీఎంలు, వీవీప్యాట్‌ల నిల్వ గదులను పరిశీలించారు. భవన ప్రాంగణంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ చాహత్ బాజ్ పాయితో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు. తదనంతరం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఈ గోడౌన్ నిర్మాణం యొక్క ప్రధాన ఉద్దేశ్యం ఈవీఎంలను సురక్షితంగా నిల్వ చేయడం మరియు అన్ని భద్రతా ప్రమాణాలను పాటించడం అని తెలిపారు.ఈ గోడౌన్‌లో 24 గంటలపాటు భద్రతా ఏర్పాట్లు ఉంటాయని, పోలీస్ బందోబస్తు, సీసీటీవీ పర్యవేక్షణ వంటి అన్ని చర్యలు అమల్లో ఉంటాయని చెప్పారు. గోడౌన్‌ను ఓపెన్ చేసే ప్రతి సందర్భంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలోనే భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ప్రక్రియ నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. అందువల్ల అన్ని రాజకీయ పార్టీలు తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు. త్వరలో రాష్ట్రంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియ త్వరలో ప్రారంభమయ్యే అవకాశం ఉందన్నారు. ఈ ప్రక్రియ విజయవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల సహకారం అవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ, గోడౌన్‌లో సీసీటీవీ, ఫైర్ ప్రొటెక్షన్ వంటి అన్ని భద్రతా ఏర్పాట్లు పూర్తిగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. షిఫ్టింగ్‌కు ముందు అన్ని రాజకీయ పార్టీలకు సమాచారం అందించనున్నట్లు పేర్కొన్నారు.ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని స్ట్రాంగ్ రూముల నుండి పటిష్ట భద్రత మధ్య రేపటినుంచి ఈవీఎంలను కొత్త గోడౌన్‌కు తరలించే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. సమావేశం అనంతరం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, బీహార్ అదనపు సీఈవో ప్రశాంత్ కుమార్ లను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు.ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, అదనపు జిల్లా కలెక్టర్ ఎన్.రవి, ఆర్, బి ఈఈ సురేష్ బాబు, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, తహసీల్దార్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ పది, ఇంటర్ పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలి



**ప్రజాపక్షం/జనగామ:** జిల్లాలో ఓపెన్ స్కూల్ పది, ఇంటర్ పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్‌లో డీసీపీ రాజమహేంద్ర నాయక్‌తో కలిసి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఓపెన్ స్కూల్ పది, ఇంటర్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 20 నుంచి 27 వరకు జరిగే ఓపెన్ స్కూల్ పది పరీక్షలకు 4 పరీక్ష కేంద్రాలలో 833 మంది విద్యార్థులు, ఇంటర్ పరీక్షలకు 9 పరీక్ష కేంద్రాలలో 2041 మందితో కలిపి మొత్తం 13 పరీక్ష కేంద్రాలలో 2874 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారన్నారు. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు అలాగే మధ్యాహ్నం 2:30 నుంచి 5:30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. ప్రతి సెంటర్‌లో బందోబస్తును పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో విద్యాశాఖ ఏడీ సత్యనారాయణ మూర్తి, డీఎంహెచ్‌వో మల్లిఖార్జున రావు, మున్సిపల్ కమిషనర్ మహేందర్ రెడ్డి, ఆర్టీసి డీఎం స్వాతి, అధికారులు రవి కుమార్, శ్రీధర్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలలో సిపిఐకి పెరుగుతున్న ఆదరణ



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** పేద మధ్య తరగతి కర్షక, కార్మికుల పక్షాన పోరాడే సీపీఐ పార్టీకి ప్రజలలో ఆదరణ పెరుగుతుందని సీపీఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు, మండల కార్యదర్శి కావటి యాదగిరి అన్నారు. సీపీఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సీపీఐ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో సీపీఐ పార్టీ పోరాటాల నిధి కొరకు వాణిజ్య సముదాయాలకు వెళ్లి కలవడం జరిగింది. సీపీఐ పార్టీ పట్ల ప్రజలలో ఒక నమ్మకం అనేది కనిపిస్తుండడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పట్ల సీపీఐ పార్టీ ఎపుడు ముందుండి పోరాటం చేస్తుందన్నారు. సీపీఐ పార్టీని ఆదరించి విరాళం అందించిన దాతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ మండల నాయకులు ముప్పిడి ఎల్లయ్య, తుడి రేణు బాబు, గుండ్ల మురళి, లక్ష్మి నర్సు, వెంకటయ్య, శ్రీమాన్, తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలను సత్వరమే పరిష్కరించాలి



**ప్రజాపక్షం/ములుగు :** గిరివాణి, ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యత నిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్, ఐటిడిఏ ఇన్‌చార్జి ప్రాజెక్ట్ ఆఫీసర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐటిడిఏ ఏటూరునాగారం సమావేశ మందిరంలో ప్రజావాణి.. గిరివాణి(గిరిజన దర్బార్) కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలను కలెక్టర్‌కు సమర్పించగా, ప్రజల ఫిర్యాదులను సమస్యలను సావధానంగా విన్న కలెక్టర్ సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. గిరివాణి(గిరిజన దర్బార్) కార్యక్రమానికి 60, ప్రజావాణి కార్యక్రమానికి 32 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్‌రావు, ఏపిఓ వసంతరావు, ఆర్‌డిఓ వెంకటేష్, డిడి జనార్ధన్, జిల్లా అధికారులు ఏఓ, ఐటిడిఏ ఎస్ఓ, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సమాజ నిర్మాణమే లక్ష్యం

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**ప్రజాపక్షం/వరంగల్:** నాణ్యమైన ఆహారం తీసుకోవడం ద్వారానే ఆరోగ్యకరమైన, సుస్థిరమైన జీవనం సాధ్యమవుతుందని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం ఉదయం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఫుడ్ సేఫ్టీ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో వరంగల్ చౌరస్తా నుంచి హెడ్ పోస్టాఫీస్ సర్కిల్ వరకు ఈట్ రైట్ వాక్ (ఆహార భద్రతపై ప్రత్యేక దినం) వాక్థాన్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ దైనందిన ఆహారంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇచ్చి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కల్తీ ఆహారం, జంక్ ఫుడ్ వినియోగం వల్ల అనేక రకాల ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా పిల్లలు, యువత జంక్ ఫుడ్‌కు అలవాటు పడటం వల్ల ఊబకాయం, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు వంటి సమస్యలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. అందువల్ల ప్రజలు ఆరోగ్యకరమైన, శుద్ధమైన ఆహారం తీసుకోవడం అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈట్ రైట్ ఫైట్ డిసీజ్, ఈరోజు సరైన ఆహారం ఆరోగ్య భవిష్యత్తు వంటి నినాదాలతో ప్లేకార్డులు ప్రదర్శిస్తూ ప్రజల్లో ఆహార భద్రతపై అవగాహన కల్పించారు. అనంతరం హెడ్ పోస్టాఫీస్ వద్ద మానవహారం నిర్వహించి, కల్తీలేని ఆహారం తీసుకుంటూ ఆరోగ్య సమాజ నిర్మాణానికి కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 99 రోజుల ప్రజాపాలన ప్రణాళికలో భాగంగా ఆరోగ్య సమాజ నిర్మాణం లక్ష్యంగా ఈ రోజు నుంచి వారం రోజుల పాటు వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఫుడ్ సేఫ్టీకి సంబంధించిన ఫిర్యాదులు లేదా సూచనల కోసం కలెక్టరేట్ టోల్ ఫ్రీ నంబర్ 1800 425 3424, 9885820544 ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి కృష్ణమూర్తి, మౌనిక, ఎంజిఎం సూపరింటెండెంట్ డాక్టర్ హరీష్ చంద్రారెడ్డి, జిల్లా అధికారులు, డివైఎస్ఓ అనిల్ కుమార్, ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తోట పూర్ణచందర్, ఆశా వర్కర్లు, ప్రజలు పాల్గొన్నారు.



# పేదల సొంత ఇంటి కలను సాకారం చేస్తున్న ప్రభుత్వం

మే 31లోగా తొలి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి : స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం



**ప్రజాపక్షం/వేలేరు :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు ప్రతీ ఇంటికి చేరుతున్నాయని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. వేలేరు మండలంలోని వివిధ గ్రామాలలో పర్యటించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. వేలేరు మండలం బండ తండా గ్రామంలో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. చింతల్ తండా గ్రామంలో 20లక్షల రూపాయలతో నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయం, 10లక్షలతో నిర్మించిన సిసి రోడ్డుతో పాటు ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. అలాగే కమ్మరిపేట గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మరియు 5లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించి దర్గా ను పరిశీలించారు. అనంతరం వేలేరు మండల కేంద్రంలో 30లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. అలాగే మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద వేలేరు మండలానికి సంబంధించిన 15మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ.15లక్షల 01వెయ్యి 740 విలువగల చెక్కులను 24మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 8లక్షల 19వేల రూపాయల విలువగల చెక్కులను పంపిణి చేయడంతో పాటు వ్యవసాయ శాఖ ద్వారా లబ్ధిదారులకు సబ్సిడీపై డ్రోన్, బేయిలర్స్, రూటవేటర్స్ వంటి వ్యవసాయ పనిముట్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.... వేలేరు, చిల్పూర్ మండలాల రైతులు సాగు నీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జూన్ నాటికి గండి రామారం లిఫ్ట్ 1పనులు పూర్తి చేసి వేలేరు మండల రైతులకు సాగునీరు అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు ప్రజలదరి సహకారం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, బిల్ల యాదగిరి, కూరపాటి అశోక్, జోడుముంతల కిరణ్,సాంబయ్య, రాజు, బత్తుల శ్రీనివాస్, మానస, అరుణ, మౌనిక, అనిత, తహసీల్దార్, కోమి, ఎంపిడివో, లక్ష్మీ ప్రసన్న, వ్యవసాయ శాఖ అధికారులు, కవిత,మండల నాయకులు, కార్యకర్తలు, రైతులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు స్వయం ఉపాధి సాధించేందుకు పటిష్ట శిక్షణ



హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

**ప్రజాపక్షం/హనుమకొండ:** దామెర మండలం ల్యాదెల్లలోని పరకాల స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో మహిళలు స్వయం ఉపాధి సాధించేందుకు శిక్షణ కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో హనుమకొండ జిల్లా దామెర మండలం ల్యాదెల్ల లో మహిళలకు స్వయం ఉపాధి అందించే వివిధ శిక్షణ కార్యక్రమాలకు సంబంధించిన అంశాలపై డిఆర్డిఏ, వి హబ్ సంస్థ ప్రతినిధులతో కలెక్టర్ సమీక్షించారు. కాగా అంతకుముందు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని డి ఆర్ డి ఏ అధికారులు, వీ హబ్ ప్రతినిధులు కలిశారు. మినీ కాన్ఫరెన్స్‌లో త్వరలో ప్రారంభించనున్న శిక్షణ కార్యక్రమాల గురించి జిల్లా కలెక్టర్ తో సమావేశమయ్యారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో మహిళలకు త్వరలో ప్రారంభించనున్న ఫుడ్ ప్రాసెసింగ్, సారీ రోలింగ్ యూనిట్లకు శిక్షణకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలించి వచ్చినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ డిఆర్డిఏ, వీహబ్ ఆధ్వర్యంలో మహిళా స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌కు సంబంధించి ఎఫ్ఎస్ఎస్ఏఐ పత్రాలను తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ మేన శ్రీను, అడిషనల్ డిఆర్డిఓ వెంకటేశ్వర్లు, డీపీఎం రాజేంద్రప్రసాద్, వి హబ్ సంస్థ సోషల్ ఇంపాక్ట్ అండ్ ఎంటర్ప్రెన్యూర్ డైరెక్టర్ జాయేద్ అక్తర్ షేక్, అసోసియేట్ డైరెక్టర్ ఊహ సజ్జా , ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

# హక్కుల సాధనకు బలమైన ఉద్యమ పోరాటాలు



ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్, అర్జెంటి, ఔట్‌సోర్సింగ్ కార్మికులు ఎఐటియుసిలో చేరిక

**ప్రజాపక్షం/హనుమకొండ :** కార్మికుల హక్కుల సాధనకు ఏఐటీయూసీ బలమైన ఉద్యమ పోరాటాలు నిర్వహించనున్నట్లు సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం హనుమకొండలోని బాలసముద్రం ఏఐటీయూసీ కార్యాలయంలో వేల్పుల సారంగపాణి యాదవ్ అధ్యక్షతన ఎలక్ట్రిసిటీ కార్మికులు టీఎస్ ఎన్పీడీసీఎల్ లో పనిచేస్తున్న అర్జెంటి/కాంట్రాక్ట్ & ఔట్‌సోర్సింగ్ వర్కర్స్) ఏఐటీయూసీలో చేరడం జరిగింది. వారికి సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపెల్లి శ్రీనివాసరావు కండువాలు కప్పి వారిని ఏఐటీయూసీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు టీఎస్ జెన్ కో , టీఎస్ ట్రాన్స్ కో, డిస్కామ్‌లలో కాంట్రాక్ట్, అర్జెంటి, ఔట్‌సోర్సింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న వేతన సమస్యలు, ఈ పీఎఫ్, ఈ ఎస్ఐ మేలుకోల్పులు, రెగ్యులరైజేషన్, సేఫ్టీ, ఈక్వల్ పే ఫర్ ఈక్వల్ వర్క్ వంటి హక్కుల సాధనకు ఏఐటీయూసీ బలమైన పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. 2017 అగ్రిమెంట్ ప్రకారం రెగ్యులరైజేషన్ ఇంకా పూర్తి కాలేదని, కాంట్రాక్ట్ లేబర్ నిషేధం (సీఎల్ఆర్ఏ యాక్ట్), మినిమం వేతనాలు,వీడీఏ, గ్రాచ్యుటీ, భద్రత వంటి చట్టబద్ధ హక్కులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ ద్వారా ఐక్య పోరాటం ద్వారా కార్మికుల హక్కులు సాధించడం లక్ష్యమని వెల్లడించారు. ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నారటి ప్రసాద్ మాట్లాడుతూ ఈ చేరికతో తెలంగాణ విద్యుత్ రంగంలో కార్మికుల ఐక్యత మరింత బలపడిందని, త్వరలోనే రాష్ట్రవ్యాప్త సమ్మెలు, డెప్యూటేషన్లు, న్యాయపోరాటాలు చేపట్టనున్నట్లుఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి యాదవ్, వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు, వరంగల్ ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్, ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్, అర్జెంట్, ఔట్‌సోర్సింగ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లం ఓదెలు, రీజినల్ ప్రెసిడెంట్ మల్లికార్జున్, రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి శ్రీనివాస్, ఆర్. రవీందర్, రాపాక రవీందర్, కే. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బీభత్సం సృష్టించిన దొంగలు



5 తులాల బంగారం, రూ.60వేల నగదు దోచుకెళ్ళిన వైనం, ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టిన పోలీసులు

**ప్రజాపక్షం/రాయపర్తి :** మండలంలోని మైలారం, శివరామపురం గ్రామంలో ఆదివారం దొంగలు తాళాలు వేసి ఉన్న ఇళ్లను టార్గెట్ చేసి రాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. గ్రామంలో తాళం వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకొని దొంగతనాలకు పాల్పడ్డారు. మైలారం గ్రామానికి చెందిన ఎలసోజు యాదవ చారి ఇంట్లో చొరబడి సుమారు 2 తులాల 5గ్రాముల బంగారం, రూ. 50వేల నగదును ఎత్తుకెళ్ళారు. యాదవ చారి హైదరాబాద్‌లోని తన కొడుకు వద్దకు కుటుంబంతో సహా వెళ్ళాడు. కిటికీ తలుపులు పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించి బీరువా పగుల గొట్టి ఉన్నాయని ఇరుగుపొరుగు వారు చూసి సమాచారం ఇవ్వడంతో గ్రామానికి వచ్చిన యాదగిరి తన ఇల్లును పరిశీలించగా దొంగతనం జరిగినట్లు గ్రహించి పోలీసులకు సమాచారం అందించారు. అదేవిధంగా శివరామపురం గ్రామానికి చెందిన మారుపల్లి రామిరెడ్డి ఇంట్లో 2 తులాల బంగారం, వెండి, రూ.10వేల నగదును దుండగులు ఎత్తుకెళ్ళారు. సమాచారం అందుకున్న ఎస్ఐ ముత్యం రాజేందర్ క్లూస్ టీమ్ బృందాలతో ఘటన స్థలాలకు చేరుకొని దర్యాప్తు చేపటాటరు. దొంగతనానికి పాల్పడి నిందితులను త్వరలో పట్టుకుంటామని ఎస్ఐ రాజేందర్ తెలిపారు.

# సరస్వతి అంత్యపుష్కరాలకు వచ్చే భక్తులకు ఏర్పాట్లు

దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** సరస్వతి అంత్య పుష్కరాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ తెలిపారు. సోమవారం కాళేశ్వరంలో దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ధార్మిక సలహాదారు గోవింద హరిలతో కలిసి సరస్వతి ఘాట్, మ్యూజియం, మ్యూజియంలో ఏర్పాటు చేయనున్న విగ్రహాలు పరిశీ లించారు.అనంతరం ఈఓ కార్యాలయంలో దేవాదాయ, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, పిఆర్ ఇంజినీరింగ్, విద్యుత్తు, మిషన్ భగీరథ, వైద్య, ఆర్టీసి అధికారులతో శాశ్వత, తాత్కాలిక పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖల వారిగా చేపట్టిన శాశ్వత, తాత్కాలిక పనులు పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ తాత్కాలిక మరుగుదొడ్లు, సురక్షిత మంచినీరు ఏర్పాటు చేయాలని మిషన్ భగీరథ ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. సరస్వతి పుష్కరాలలో వచ్చిన సమస్యలు పునరావృతం కాకుండా సమగ్రమైన ప్రణాళికలు తయారు చేయాలని తెలిపారు. పారిశుద్ధ్యం పకడ్బందీగా ఉండాలని ఎలాంటి సమస్య రాకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. కళాశాల, పాఠశాలల బస్సులు వినియోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధార్మిక అడ్వైజర్ గోవిందహరి, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, దేవాదాయ, ఇరిగేషన్, ఆర్అండ్‌బి, పీఆర్, మిషన్ భగీరథ, ఆర్టీసీ, వైద్య, విద్యుత్తు, పర్యాటక తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక వ్యవసాయం వైపు అడుగులు..

మన అగ్రిటెక్‌ను సందర్శించిన ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** రైతులు ఆధునిక వ్యవసాయం వైపు అడుగులు వేయాలని, వరంగల్‌లోని మన అగ్రిటెక్ ఆధునిక వ్యవసాయ పరికరాల ఎక్స్‌పో చాలా బాగుందని ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు అన్నారు. వరంగల్ ఎనుమాముల మార్కెట్‌లో గత పది సంవత్సరాలుగా రైతులకు సేవలందిస్తూ రైతున్న మన్ననలు పొందిన మన అగ్రిటెక్ సంస్థ ఏప్రిల్13, 14, 15 రోజులలో మెగా మేళా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా ఎనమాముల మార్కెట్‌కు విచ్చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజుని మన అగ్రిటెక్ అధినేత పాసికంటి రమేష్, మన అగ్రిటెక్‌కు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మన అగ్రిటెక్‌ను సందర్శించిన ఎంఎల్ఏ కెఆర్ నాగరాజు సంస్థ అధినేత రమేష్ పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం మన అగ్రిటెక్‌లో ఏర్పాటుచేసిన ఆధునిక వ్యవసాయ పరికరాల గురించి ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మన అగ్రిటెక్ అధినేత పాశికంటి రమేష్ ఎమ్మెల్యేకి ఒక్కో స్టాల్‌లో ఉన్న పరికరాల గురించి వివరించారు. అక్కడే ఉన్న మన అగ్రిటెక్ సిబ్బందిని ఎమ్మెల్యే అప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన అగ్రిటెక్‌లో ఏర్పాటు చేసిన ఆధునిక వ్యవసాయ పరికరాలు ప్రదర్శన చాలా బాగుందని రైతులకు కావాల్సిన అన్ని రకాల వ్యవసాయ పరికరాలు అందుబాటులో ఉంచారని ఆయన పేర్కొన్నారు. ఆధునిక వ్యవసాయం రైతులకు ఎంతో మేలని ఆధునిక పరికరాల ఉపయోగం ద్వారా కూలీల కొరత తగ్గి రైతులకు ఖర్చు ఆదా అవుతుందన్నారు. ఏప్రిల్ 13, 14, 15న మన అగ్రిటెక్‌లో జరిగే మేళాను రైతులు ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సిబ్బంది, ముఖ్యులు, మన అగ్రిటెక్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం



పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

**ప్రజాపక్షం/తొర్రూరు :** రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. పీఏసీఎస్ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే మొక్కజొన్నలు విక్రయించాలని అన్నారు. దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే మొక్కజొన్నలు విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. ప్రభుత్వం మక్కలకు క్వింటాల్‌కు రూ.2400మద్దతు ధర అందిస్తుందని, 14శాతం తేమతో మొక్కజొన్నలను కేంద్రాలకు తీసుకువచ్చి విక్రయిస్తే వారం రోజుల్లో డబ్బులు పొందే అవకాశం ఉంటుందన్నారు. కేంద్రానికి మొక్కజొన్నలు తీసుకువచ్చే రైతులు పంట సాగు ధృవీకరణ పత్రాలు, పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్‌లు వెంట తీసుకు రావాలని సూచించారు. మొక్కజొన్నను సేకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే మొక్కజొన్నలను విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్‌కుమార్, ఏఎంసీ వైస్ చైర్మన్ గుగులోతు భట్టునాయక్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ మహిళా బ్లాక్ అధ్యక్షురాలు పింగిలి ఉష, డైరెక్టర్లు, మండల వ్యవసాయ అధికారి రామనర్సయ్య పాల్గొన్నారు.

## కాల్పుల నిందితులను గుర్తించి శిక్షించాలి

సిపిఐ జిల్లా సమితి సభ్యుడు ఎండి అబ్దుల్ రషీద్

**ప్రజాపక్షం/మరిపెడ :** ప్రజా యుద్ధనౌకగా పేరొందిన విప్లవ గాయకుడు గద్దర్‌పై కాల్పులు జరిగి నేటికి 29 సంవత్సరాలు పూర్తి అయిన ప్రభుత్వాలు నిందితులను గుర్తించి పట్టుకోవడంలో విఫలం అవుతున్నయని సిపిఐ మహబుబాబాద్ జిల్లా సమితి సభ్యులు ఎండి అబ్దుల్ రషీద్ అన్నారు. సోమవారం అయన మరిపెడలో మట్లడుతూ.. ఆ దాడిలో అయన తీవ్రంగా గాయపడిన ప్రజల హక్కుల కోసం తన పోరటాన్ని అపలేదని అన్నారు. ఆయన మరణం ప్రజ ఉద్యమాలకు తీరనీ లోటుగా మరిందని అన్నారు. ఇప్పటికి ఆ కాల్పుల ఘటనకు కారకులను గుర్తించి శిక్షించడంలో వరుస ప్రభుత్వాలు విఫలమవడం అత్యంత భాదకరం అని అవేదన వ్యక్తం చేశారు. గద్దర్‌పై కాల్పుల ఘటన నిందితులను గుర్తించి శిక్షించనంత వరకు న్యాయం జరిగి నట్లుగా భావించమని అన్నారు.ఇప్పటికైన కేసును తిరిగి సమగ్రంగా విచరణ జరిపి అసలు నిందితులను బయటపెట్టి కఠిన చర్యలు తీసుకోవలనీ డిమండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రవి, మల్సూర్, యాకయ్య, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



## ‘హార్ట్ ఆఫ్ లివింగ్’ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం : మేయర్

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలోని 55వ డివిజన్ ఎన్‌టిఆర్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మేయర్ పునుకొల్లు నీరజ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు చల్లని తాగునీటిని అందించేందుకు కార్పొరేషన్, హార్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రయాణికులకు, పాదాచారులకు, ప్రజలకు ఉచితంగా శుద్ధిచేసిన చల్లని తాగునీటిని అందించడం జరుగుతుందని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మోతారపు శ్రావణి సుధాకర్, అన్నం ఫౌండేషన్ నిర్వహకులు అన్నం శ్రీనివాస్, హార్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**ఇందిరమ్మ చీరలు పంపిణీ :** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 32వ డివిజన్‌లో ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. సోమవారం జమలాపురం కేశవరావు పార్కులో జరిగిన కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొని మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ డోన్‌వాన్ సరస్వతి రవి, రమేష్ గౌడ్, దివ్య, శంకర్ నాయక్, రమాదేవి, కుటుంబరావు, రాకేష్, ఉమేష్, జగదీష్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### మొక్కజొన్న కొనుగోలును ప్రారంభించిన ఎఎంసి చైర్మన్

**ప్రజాపక్షం/రఘునాథపాలెం :** మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకుని మద్దతు ధర పొందాలని ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హన్మంతరావు తెలిపారు. సోమవారం మండల పరిధిలోని మంచుకొండ గ్రామంలో మంచుకొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హన్మంతరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మొక్కజొన్న రైతులకు మద్ధతు ధర రూ. 2,400 కల్పించేందుకు మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం సూచించిన నిబంధనల మేరకు నాణ్యమైన పంటను తీసుకువచ్చి మద్ధతు ధర పొందాలని రైతులకు సూచించారు. దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో తమ పంటను అమ్ముకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి వైస్ చైర్మన్ తల్లాడ రమేష్, సర్పంచ్ శంకర్, సొసైటీ ప్రత్యేకాధికారి ఉషశ్రీ, మార్కెట్ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఏవో ఉమామహేశ్వరరెడ్డి, సొసైటీ కార్యదర్శి శ్రీనివాసరావు, నాయకులు దీప్లానాయక్, రైతులు పాల్గొన్నారు.

## ప్రధాని సూర్యఘర్ ముక్తి బిజిలీ యోజనను సద్వినియోగం చేసుకోండి

### కలెక్టర్ అంకిత్

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** ప్రధాని సూర్యఘర్ ముక్తి బిజిలీ యోజనను అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అంకిత్ అన్నారు. సోమవారం ఐడిఓసిలో ఈ పథకంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇండ్ల పై భాగంలో సోలార్ ప్లేట్లు ఏర్పాటు చేసుకోవడం ద్వారా విద్యుత్ ఖర్చును తగ్గించుకోవచ్చన్నారు. దీని వల్ల పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని, కార్బన్ ఉద్గారాలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అదనంగా వినియోగించని విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానం చేసి తరిగి ఆదాయం పొందవచ్చన్నారు. ఈ పథకం ద్వారా దేశవ్యాప్తంగా ఒక కోటి కుటుంబాల వారికి 300 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం ఈ పథకం లక్ష్యం అన్నారు. ఇందు కోసం పిఎంఎస్‌యుఆర్యఘర్.గవ్.ఇన్ లో నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాలరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, టిజిఎస్‌పిడిఎస్‌ఎల్ ఎస్సీ మహేందర్, టిజిఆర్‌ఇడిసిఓ జిల్లా మేనేజర్ అజయ్ కుమార్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్‌ఫీల్డ్ హైవేని నిర్మించారు.. రహదారి మరమ్మతులు మరిచారు

**ప్రజాపక్షం/తల్లాడ :** ఖమ్మం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జంగారెడ్డిగూడెం వరకు నిర్మించిన గ్రీన్ ఫీల్డ్ హైవే పనులకు తల్లాడ మండలం కొత్త మిట్టపల్లి నుంచి రామానుజవరం వెళ్లే ఆర్‌అండ్‌బి రహదారి మీదుగా భారీ వాహనాలతో గ్రావెల్ కంకరను రవాణా చేయగా రహదారి మొత్తం భారీ గుంతలతో అస్తవ్యస్తంగా అధ్వాన్నంగా తయారైంది. ఈ గ్రీన్ ఫీల్డ్ నిర్మాణం కోసం భారీ వాహనాల రాకతో ధ్వంసమైన ఆర్‌అండ్‌బి రహదారిపై ప్రయాణం చేయాలంటే ప్రయాణీకులకు ప్రాణ సంకటంగా మారింది. హైవే పనుల కోసం ఈ రహదారిని అధ్వాన్నంగా తయారు చేసిన అధికారులు ఈ రహదారిని మరమ్మత్తుల చేయకుండా తాత్సారం చేయటం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హైవే పనుల వలన అధ్వాన్నంగా తయారైన ఆర్‌అండ్‌బి రహదారి కొత్త మిట్టపల్లి నుండి రామానుజవరం వరకు నూతనంగా తారురోడ్డు వేయాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారిని పూర్తిస్థాయిలో తారు రోడ్డుగా మార్చి వాహనదారుల ఇబ్బందులను తొలగించాలని స్థానిక ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

## నేడు ఖమ్మంలో మంత్రి తుమ్మల పర్యటన

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మంలో రెండు రోజుల పాటు పర్యటించనున్నారు. ఈనెల ఏడు మంగళవారం సాయంత్రం ఆరు గంటలకు ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 56వ డివిజన్ విజయ్ నగర్ కాలనీలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేస్తారు. సాయంత్రం 6.30కు 20వ డివిజన్ రామచంద్రయ్య నగర్‌లో 33/11కెవి విద్యుత్ సబ్ స్టేషన్‌ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభిస్తారు. ఈనెల ఎనిమిదిన బుధవారం ఉదయం 9 గంటలకు ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 41వ డివిజన్ నిజాంపేటలో పాఠశాల(దృష్టిలోపం ఉన్న వారి పాఠశాల)ను ప్రారంభిస్తారు. ఉదయం 9.30కు 34వ డివిజన్ పిసికె తోటలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు. ఉదయం 10.45 గంటలకు ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొంటారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### అర్జీలను స్వీకరించిన కలెక్టర్

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అదనపు కలెక్టర్లు డా.పి.శ్రీజ, పి.శ్రీనివాసరెడ్డిలతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. కూసుమంచి మండలం మునిగేపల్లి గ్రామానికి చెందిన కె. నరేందర్ ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య 58 ప్రకారం ఎస్సి కాలనీలో ఇండ్ల స్థలం క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకున్నానని స్థలం పట్టా మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం మల్లారం గ్రామానికి చెందిన జి. దేవిశ్రీ సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి రెవెన్యూ గ్రామంలో సర్వే నెం. 548లో తమ అత్తమామలకు భూమి ఉందని వారు మృతి చెందారని ఆ తర్వాత తన భర్త కూడా మరణించాడని ఆ భూమి జాతీయ రహదారి నిర్మాణం కోసం ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని తన భర్తకు రావాల్సిన నష్టపరిహారాన్ని తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేశారు. ఏన్కూరు మండలం బజ్జూరి తండా ఒంటిగుడిసె గ్రామ ప్రజలు గ్రామ పరిధిలో గుట్టల నుండి అక్రమంగా జరుగుతున్న మట్టి తవ్వకాలను నిలిపి వేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని దరఖాస్తు చేశారు. ఆయా దరఖాస్తులను పరిశీలించిన కలెక్టర్ సత్వరమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌వో ఎ. పద్మశ్రీ, జెడ్పిసిఈవో దీక్షారైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.





### ఉద్యోగ విరమణ పొందిన వారికి ఘనంగా వీడ్కోలు

ప్రజలకు నిర్విరామంగా సేవలు అందించి పదవి విరమణ పొందిన ఉద్యోగులకు కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మార్చి నెలలో పదవి విరమణ పొందిన ఎనిమిది మంది ఉద్యోగుల కోసం సోమవారం ప్రజావాణి అనంతరం ఏర్పాటు చేసిన వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అదనపు కలెక్టర్లు డా॥ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఖమ్మం బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేసిన అరుణ్‌కుమార్, మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేసిన బి. జయరాజ్, డిఎంఅండ్‌హెచ్‌వో కార్యాలయంలో డిపిఎంవోగా పనిచేసిన ఎండి అఫ్జల్‌మియా, ఎంపిహెచ్‌ఈవోగా పనిచేసిన ఎంవి నర్సింహారావు, ట్రైబల్ శాఖ పరిధిలో హెచ్‌పిగా పనిచేసిన ఎస్‌కె ఆసిఫ్ మియా, హౌజింగ్ శాఖ కొణిజర్ల ఏఈగా పనిచేసిన ఐ. ఉమేశ్వర్, రఘునాథపాలెం తహసీల్దార్ కార్యాలయంలో చైన్‌మ్యాన్‌గా పనిచేసిన డి. అమృతమ్మ, ఎస్సి సంక్షేమ శాఖ పరిధిలో ఓఎస్‌గా పనిచేసిన డి.ఎలిశమ్మ పదవి విరమణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ 35 ఏళ్ల పాటు ప్రజలకు సేవలు నిర్విరామంగా అందించి పదవి విరమణ పొందిన ఉద్యోగులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పదవి విరమణ అనంతరం జీవితం ప్రశాంతంగా, ఆరోగ్యంగా సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, రిటైర్‌మెంట్ పొందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### ప్రణాళికాబద్ధంగా ధాన్యం కొనుగోళ్లు

#### ధాన్యం కొనుగోళ్లపై సమీక్షించిన కలెక్టర్

ప్రణాళికాబద్ధంగా రబీ (యాసంగి) పంట ధాన్యం కొనుగోళ్లకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ధాన్యం కొనుగోళ్లపై సంబంధిత అధికారులతో సోమవారం కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అదనపు కలెక్టర్లు డా॥పి.శ్రీజ, పి.శ్రీనివాసరెడ్డిలతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రబీ పంట కోతల ఆధారంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలన్నారు. రైతుల నుంచి డిమాండ్ రాక ముందే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కావాలని మండలాల్లో కోతలు ఏ సమయంలో జరుగుతాయో షెడ్యూల్ సిద్ధం చేయాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. గన్నీ సంచులు అవసరం మేరకు ఆర్డర్ చేసి తెచ్చి పెట్టుకోవాలని కలెక్టర్ తెలిపారు. రబీ కొనుగోలు సజావుగా సాగేందుకు వీలుగా ప్రతి వాహనానికి జిపిఎస్ ట్రాకింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్‌వో ఎ. పద్మశ్రీ, జెడ్పిసిఈవో దీక్షారైనా, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజలకు పారదర్శకంగా లబ్ధి జరిగేలా చర్యలు : కలెక్టర్**

పాలన ద్వారా ప్రజలకు పారదర్శకంగా లబ్ధి జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పరిపాలన అంశాలపై అధికారులతో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అదనపు కలెక్టర్లు డా॥ పి.శ్రీజ, పి. శ్రీనివాసరెడ్డి లతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వివిధ ప్రభుత్వ శాఖల్లో నమోదవుతున్న సిబ్బంది హాజరును పరిశీలించి తక్కువ సిబ్బంది హాజరు నమోదు ఉన్న ప్రభుత్వ శాఖల అధికారులు కారణాలతో కూడిన వివరణ సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌వో ఎ. పద్మశ్రీ, జెడ్పిసిఈవో దీక్షా రైనా, డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ రామారావు, అడిషనల్ డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ చందునాయక్, డిసిహెచ్‌ఎస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### కూనంనేని ప్రకటనతో ...

## బస్టాండ్‌ను సందర్శించిన ఆర్‌టిసి ఎండి

**ప్రజాపక్షం/పాల్వంచ :** గత కొద్ది రోజుల క్రితం జరిగిన ఓ సభలో ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ శిధిలావస్థలో ఉన్న కొత్తగూడెం, పాల్వంచ బస్టాండ్‌ల స్థానంలో నూతన బస్టాండ్‌ల నిర్మాణం కోసం అవసరమైతే నిరాహార ధీక్ష చేస్తానని ప్రకటించారు. దీనితో తెలంగాణ రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డి సోమవారం పాల్వంచ బస్టాండ్‌ను సందర్శించారని తెలుస్తోంది. ఈ సంధర్భంగా బస్టాండ్‌లో నెలకొన్న పలు సమస్యలను పరిశీలించారు. ప్రయాణీకుల సౌకర్యం కోసం మౌళిక వసతులను కల్పించాలని స్థానికులు కోరారు. వేసవి కాలం దృష్ట్యా బస్టాండ్‌లో వెంటనే రక్షిత మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని, పారిశుద్ధ్యం మెరుగుపరచాలని, కూర్చొనేందుకు బల్లలు, మరుగుదొడ్ల నిర్వాహణ తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు. ముందుగా ఎండికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఎండి పర్యటనతోనైనా బస్టాండ్ రూపురేఖలు మారుతాయని ప్రజలు ఆశిస్తున్నారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో మంజూరైన సుమారు 30 లక్షలకు పైగా నిధులతో చేపట్టిన పనులను అప్పటి రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అట్టహాసంగా ప్రారంభించారు. ఏపనులు పూర్తి చేశారో కానీ సమస్యలు మాత్రం అలానే ఉన్నాయని పలువురు వాపోతున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి, జిల్లా కార్యవర్గ సభ్యులు, కార్పోరేటర్ అడుసుమిల్లి సాయిబాబ, కార్పోరేటర్లు వీసంశెట్టి విశ్వేశ్వర్‌రావు, కాలేరు సింధు తపస్వి, ఫోరం ఫర్ బెటర్ పాల్వంచ కమిటి సభ్యులు నూకల రంగారావు, పాటిబండ్ల అభినవ్, నరేష్, సామాజిక కార్యకర్త యడ్లపల్లి శ్రీనివాసరావు, పాల్వంచ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సతీష్, ఎస్ఐ. నాగరాజు, ఆర్‌టిసి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సమస్యలను పరిష్కరించేందుకే ప్రజావాణి



### మేయర్ పునుకొల్లు నీరజ

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని ఖమ్మం కార్పోరేషన్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు మేయర్ పునుకొల్లు నీరజ తెలిపారు. సోమవారం ఖమ్మం కార్పోరేషన్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొని ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలకు సంబంధించి అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, అసిస్టెంట్ కమిషనర్ అనిల్‌కుమార్, వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**ఫుట్‌పాత్ నిర్మాణ పనులు పరిశీలన :** ఖమ్మం నగరంలోని రెండవ డివిజన్ బల్లేపల్లి ప్రాంతంలో చేపట్టిన ఫుట్‌పాత్ నిర్మాణ పనులను మేయర్ పునుకొల్లు నీరజ సోమవారం పరిశీలించారు. పనులు నాణ్యతతో పాటు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు సౌకర్యవంతంగా నడిచే మార్గాలు ఉండేందుకు ఫుట్‌పాత్‌ల నిర్మాణం చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. రెండు కోట్లతో ఫుట్ పాత్‌ల నిర్మాణం చేపడుతున్నామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈ ధరణికుమార్, ఏఈ యాకూబ్ వలీ, వర్క్ ఇన్స్‌పెక్టర్ రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిరస్మరణీయుడు తుళ్లూరు చిన్న సత్యం

### సిపిఐ జిల్లా కార్యర్శి దండి సురేష్



**ప్రజాపక్షం/కొణిజర్ల :** తుళ్లూరు చిన్న సత్యం తనికెళ్ల గ్రామ ప్రజల మనస్సుల్లో చెరగని ముద్ర వేసుకొని చిరస్మరణీయుడుగా నిలిచాడని, కమ్యూనిస్టుపార్టీలో నిజాయితీ, నిబద్ధత కలిగిన నాయకుడు తుళ్లూరు చిన్నసత్యం అని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అన్నారు. మండల పరిధిలోని తనికెళ్లలో చిన్న సత్యం 19వ వర్థంతి కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహిచారు. సిపిఐ గ్రామశాఖ కార్యదర్శి యాసా వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో పల్గొన్న దండి సరేష్ మాట్లాడుతు పార్టీలో క్రమశిక్షణగా ఎలా ఉండాలో చిన్నసత్యాన్ని చూసి నేర్చుకోవాలని తెలిపారు. మండల కార్యదర్శిగా పనిచేసినప్పుడు ప్రణాళికా బద్ధంగా శాఖలు, మినిట్స్ నిర్వహణ చాలా బాగా నిర్వహించేవారని ప్రతి గ్రామాన్ని సందర్శించి పార్టీని నిర్మాణాత్మక పద్ధతుల్లో నడపాలని తెలిపేవారని అన్నారు. ప్రజాసంఘాల నిర్మాణంలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఎన్ని పనులున్నా పార్టీ సమావేశాలకు తప్పకుండా హాజరయ్యేవాడని తెలిపారు. ఆయన ఆశయాలు సాధించేందుకు ప్రతిఒక్కరు కృషిచేయాలని పిలుపునిచ్చారు. తనికెళ్ల జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో తాగునీటి సమస్య ఉన్నదని తాగునీటి సమస్యతోపాటు పాఠశాల అభివృద్ధి కోసం చిన్నసత్యం కుమారుడు తుళ్లూరు రమేష్ లక్ష రూపాయల చెక్కును పాఠశాల హెచ్‌ఎం అబ్రహాంకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సబ్యులు యర్రా బాబు, రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్, తనికెళ్ల సర్పంచ్ గడల కళావతి, మాజీ సర్పంచ్ గడల సీతారామయ్య, సిపిఐ జిల్లా నాయకులు పివిరావు, సీనియర్ నాయకులు బోడపోతుల లక్ష్మయ్య, కట్ల సత్యం, మహిళా సంఘం నాయకురాళ్లు పోటు కళావతి, ఏపూరి లతాదేవి, సిపిఐ కొణిజర్ల మండల కార్యదర్శి గడల భాస్కర్‌రావు, బాసా వెంకటేశ్వర్లు, ఎస్టీయు నాయకులు లేడిబోయిన గోపాల్‌రావు, అనంతోజు పుల్లయ్యాచారి, గడల జగపతి, విశ్రాంత ఉపాధ్యాయుడు కొణపర్తి విష్ణుమూర్తి, టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ రంజాన్, తుళ్లూరు ప్రసాద్, తుళ్లూరు మురళీ, తుళ్లూరు చిన్న సత్యం కుమారుడు తుళ్లూరు రమేష్, చిన్న సత్యం కుటుంబసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆంకిత్



**ప్రజాపక్షం/జూలూరుపాడు :** పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆంకిత్ సిబ్బందికి ఆదేశించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి పరిసరాలను, విభాగాల పనితీరును సమగ్రంగా పరిశీలించిన కలెక్టర్, అందిస్తున్న వైద్య సేవల నాణ్యతపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. మొదటగా ఇన్‌పేషెంట్ వార్డును సందర్శించిన కలెక్టర్, అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి, అందుతున్న చికిత్స, వైద్య సిబ్బంది స్పందనపై వివరాలు తెలుసుకున్నారు. రోగులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఔట్ పేషెంట్ విభాగాన్ని పరిశీలించిన కలెక్టర్, అక్కడికి వచ్చిన రోగులతో మాట్లాడారు. ఇన్‌పేషెంట్ విభాగంలో వడదెబ్బ కేసులు నమోదవుతున్నట్లు గుర్తించిన కలెక్టర్, వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరాన్ని పేర్కొన్నారు. ప్రజలకు ఉపశమనం కలిగించే చర్యలలో భాగంగా మండల పరిధిలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం, ఓఆర్‌ఎస్ ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమాలను వేగవంతం చేయాలని ఎంపిడిఒకు ఆదేశించారు.

ఇప్పటికే ఆలస్యమైనందుకు కారణాలు అడిగి తెలుసుకుని, తక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. అవసరమైన అన్ని ఔషధాలు, వైద్య పరికరాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించడం ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రవి, మెడికల్ అధికారి వెంకటేశ్వర్లు, స్టాఫ్ నర్స్, సిబ్బంది సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఇవిఎం గోదామును తనిఖీ చేసిన కలెక్టర్

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** జిల్లా కేంద్రంలోని ఆర్‌డిఓ కార్యాలయ ఆవరణలో ఉన్న ఇవిఎం గోదాముని జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం తనిఖీచేశారు. ఈ సందర్భంగా భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రతీనెల నిర్ధిష్టమైన తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సిసి కెమెరాల పనితీరు, రికార్డు వ్యవస్థను స్వయంగా పరిశీలించారు. గోదాము ప్రాంతం నిత్యం పరిశుభ్రంగా ఉంచాలని, భద్రతా నిబంధనలు ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎన్నికల సూపరింటెండెంట్ రంగా ప్రసాద్, ఎన్నికల సిబ్బంది నవీన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన ఆహారంతోనే మెరుగైన జీవన ప్రమాణం

### ఫుడ్‌సేఫ్టీ కార్యక్రమంపై అవగాహన ర్యాలీ




**ప్రజాపక్షం/ఖమ్మం వైద్య విభాగం :** నాణ్యమైన ఆహారంతో మనిషి మెరుగైన జీవన ప్రమాణం పొందవచ్చని జిల్లా అదనపు కలెక్టర్ పి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సర్దార్ పటేల్ స్టేడియంలో ఫుడ్‌సేఫ్టీ ఫోకస్‌డేను సోమవారం ఘనంగా నిర్వహించారు. తొలుత అవగాహన ర్యాలీ కార్యక్రమం ఆయన జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఆహార భద్రత ప్రమాణాలపై ప్రజలు, ఫుడ్ వ్యాపారుల్లో అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు తీసుకుంటున్నప్పటికీ ప్రజల్లో ఆదరణ పొందలేకపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కొద్దిసేపు స్టేడియంలో కొంతమందితో ఆహారపు అలవాట్ల గురించి మాట్లాడించారు. ఆహార నాణ్యతకు సంబంధించి నిఖచ్చిగా వ్యవహరించకపోతే భవిష్యత్తులో తీవ్రమైన దుష్ప్రభావాలు ఎదుర్కొవాల్సి ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. దీని కోసం సంబంధిత శాఖ అధికారులు నిరంతరం ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అనంతరం కార్యక్రమాన్ని నిర్వహించిన సిబ్బందిని అభినందించారు. అనంతరం సర్దార్ పటేల్ స్టేడియం నుండి ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయం ర్యాలీ కార్యక్రమం నిర్వహించబడింది. ర్యాలీలో పాల్గొన అధికారులు, ఫుడ్‌సేఫ్టీ సిబ్బంది, ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లు, ఆహార భద్రత ప్రాముఖ్యతను తెలియజేస్తూ నినాదాలు చేశారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఐఏఎస్ ఆదేశాల మేరకు ఫుడ్‌సేఫ్టీ విభాగం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రామారావు, జిల్లా ఆసుపత్రుల కోఆర్డినేటర్ రాజశేఖర్ గౌడ్, యువజన, క్రీడా శాఖ అధికారి సునీల్‌రెడ్డి, జిల్లా ఫుడ్‌ఇన్స్‌పెక్టర్ కిరణ్‌కుమార్, సూపర్‌వైజర్ జడ్‌ఎస్ జయపాల్, బిట్టా ప్రవీణ్‌కుమార్, ఫుడ్ సేఫ్టీ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందించేందుకు ఫుడ్ సేఫ్టీ ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పలువురు అధికారులతో పాటుగా ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

"ప్రదీప్ రంగనాథన్ హీరోగా, విఘ్నేష్ శివన్ దర్శకత్వంలో రూపొందిన క్రేజీ లవ్ స్టోరీ 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ'. ఈ చిత్రాన్ని నయనతార నిర్మించగా, కృతి శెట్టి హీరోయిన్‌గా నటించారు. ఈ చిత్రంలో ఎస్.జె. సూర్య, యోగి బాబు కీలక పాత్రలు పోషించారు."

రీల్

# వినోదాత్మకంగా 'వేగలీల'



టాలీవుడ్‌లో మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌గా రూపొందుతున్న వేగ లీల సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. పోస్టర్‌లో కనిపిస్తున్న డిజైన్, కలర్ టోన్ టైటిల్ స్టైలింగ్ ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.

ఈ చిత్రాన్ని ఘంటసాల నాగ విశ్వనాథ్ రచించి, దర్శకత్వం వహిస్తున్నారు. స్ప్లాష్ కలర్ మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై, శ్రీ లక్ష్మి మణికర్ణిక ప్రొడక్షన్స్, జశ్రీత ప్రొడక్షన్స్ మరియు రితికా ఫిలిమ్స్ సంస్థలతో కలిసి ఈ చిత్రం రూపొందుతోంది. నిర్మాతలుగా సాయి కుమార్ మెడి మరియు జయ వేణు బాబు వ్యవహరిస్తున్నారు. ఈ సినిమా ఆగష్టులో విడుదలకు సన్నాహాలకు ప్లాన్ చేస్తున్నారు . సంగీతాన్ని ప్రముఖ సంగీత దర్శకుడు జి.వి. మరియు పవన్ చరణ్ అందిస్తున్నారు. అలాగే పవన్ చరణ్‌కి మ్యూజిక్ డైరెక్టర్‌గా మొదటి సినిమా కావటం విశేషం. సినిమాటోగ్రఫిని దిలీప్ కుమార్ చిన్నయ్య పని చేస్తున్నారు. ఈ చిత్రానికి

డిఒపి :దిలీప్ కుమార్ చిన్నయ్య, ఎడిటర్ :దిలీప్ కుమార్, కో డైరెక్టర్ :స్రవంతి, కో ప్రొడ్యూసర్స్ :శ్రీకాంత్ వేంపరాల విక్రమ్, గార్లపాటి,విశ్వనాథ్ మంచి కలపతి,వెంకట్ చిలకాల,మహీంద్ర అరవపల్లి,స్వాతి.వై, రామ్ భూపతి, దిలీప్ కుమార్ చిన్నయ్య, ప్రొడ్యూసర్స్ :సాయికుమార్ మేడి, జయ వేణు బాబు, రైటర్ , డైరెక్టర్ :ఘంటసాల నాగ విశ్వ నాథ్.

## 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ'

# కాన్సెప్ట్ కొత్తగా ఉంది

నిర్మాత దిల్ రాజు



ప్రదీప్ రంగనాథన్ హీరోగా, విఘ్నేష్ శివన్ దర్శకత్వంలో రూపొందిన క్రేజీ లవ్ స్టోరీ 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ'. ఈ చిత్రాన్ని నయనతార నిర్మించగా, కృతి శెట్టి హీరోయిన్‌గా నటించారు. ఈ చిత్రంలో ఎస్.జె. సూర్య, యోగి బాబు కీలక పాత్రలు పోషించారు. శ్రీ పద్మిని సినిమాస్ ద్వారా ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఏప్రిల్ 10న ఈ చిత్రం విడుదల కానుంది. ఈ సందర్భంగా ప్రి–రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. డైరెక్టర్ అనిల్ రావిపూడి మాట్లాడుతూ మా దిల్ రాజు ఇచ్చిన ఆఫర్ నాకు చాలా నచ్చింది. అయితే ప్రదీప్ హీరోగా ఆయన నిర్మాణంలో సినిమా చేస్తే నేను కచ్చితంగా చేస్తాను. ప్రస్తుతం అలాంటి ప్లాన్స్ లేవు, హ్యాపీగా డైరెక్షన్ చేసుకుంటున్నాం. ఈ సినిమా ప్రొడ్యూసర్ నయనతార . మేము రీసెంట్ శంకర్ వరప్రసాద్ సినిమా కోసం వర్క్ చేశాం. ఆమె చాలా హంబుల్ పర్సన్. విగ్నేష్ నయన్ చూపించిన ప్రేమ, ఆప్యాయత ఎప్పటికీ మర్చిపోలేను. ఈ సినిమా ఏప్రిల్ 10న రిలీజ్ అవుతోంది. విగ్నేష్ ఈ సినిమా తెలుగు డబ్బింగ్ నాకు ప్రత్యేకంగా చూపించారు. డబ్బింగ్ గురించి మర్చిపోయి సినిమా ఎంజాయ్ చేశాను.

ఏప్రిల్ 10న సినిమా రిలీజ్ అవుతోంది. ప్రేక్షకులు ఆదరించి సక్సెస్ చేయాలని కోరుకుంటున్నాను. హీరో ప్రదీప్ రంగనాథన్ మాట్లాడుతూ మన రిలేషన్‌షిప్స్, ఎమోషన్స్, ఆరోగ్యం— అన్నింటికీ ఫోన్ మీదే ఆధారపడుతున్నాంకార్యక్రమంలో ఎస్.జె. సూర్య, హీరోయిన్ కృతి శెట్టి, డైరెక్టర్ విగ్నేష్ శివ, డిస్ట్రిబ్యూటర్ శివప్రసాద్ పాల్గొన్నారు.

# 5 భాషల్లో 'ఎం4ఎం'



ఉత్కంఠభరిత హత్యా కథాంశంతో తెరకెక్కిన సస్పెన్స్ థ్రిల్లర్ 'ఎం4ఎం (మోటివ్ ఫర్ మర్డర్). ఈ చిత్రం మే 8న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు కాబోతోంది. అమెరికన్ నటి జో శర్మా, సాంబీత్ ఆచార్య ప్రధాన పాత్రల్లో నటించారు. పాన్ ఇండియా సినిమాగా ఐదు భాషల్లో విడుదల కానుంది. ఈ చిత్రాన్ని దర్శకుడు మోహన్ వడ్లపట్ల స్వీయ నిర్మాణంలో మోహన్ మీడియా క్రియేషన్స్ బ్యానర్‌పై, అమెరికాలోని ఎంసి విన్ గ్రూప్ సహకారంతో రూపొందించారు. ఈ చిత్రాన్ని పివిఆర్ ఐనాక్స్ సంస్థ సంస్థ తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల చేయనుంది. అమెరికాలో విడుదల బాధ్యతలను టెక్ ఫ్లిక్స్ ఎంటర్టైన్మెంట్ సంస్థ విడుదల చేస్తోంది. ఉత్తర భారత విడుదలను జీ వి ఈ ఎల్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థలు నిర్వహిస్తున్నాయి. థియేటర్లలో విడుదలకు ముందే ఈ చిత్రం అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు పొందింది. ప్రముఖ కాన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ సందర్భంగా ప్రైవేట్ స్క్రీనింగ్ నిర్వహించగా, ముంబైలోనిలో ప్రత్యేక ప్రదర్శన జరిగింది. ఈ ప్రదర్శనలకు సినీ వర్గాల నుంచి మంచి స్పందన లభించింది. ఇక హీరోయిన్ జో శర్మా అమెరికా, భారత్‌లో విస్తృతంగా నిర్వహించిన ప్రమోషన్ టూర్ చిత్రానికి మరింత ప్రచారం తీసుకువచ్చింది .ఈ సందర్భంగా దర్శకుడునిర్మాత మోహన్ వడ్లపట్ల మాట్లాడుతూ, మే 8న ఈ సినిమాను పాన్ ఇండియా మూవీగా ఐదు భాషల్లో విడుదల చేయబోతున్నాం. విడుదలకు ముందే మా సినిమా కాన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శించబడటం గర్వకారణమని తెలిపారు. సినిమా ప్రీమియర్‌కు అద్భుతమైన స్పందన లభించిందని, థ్రిల్లింగ్ కథనం, సంగీతం, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రేక్షకులను ఆకట్టుకుంటాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

# రిస్కీ యాక్షన్ స్టంట్స్ చేశాను : మృణాల్ ఠాకూర్



అడివి శేష్ , మృణాల్ ఠాకూర్ హీరో, హీరోయిన్‌లుగా షానియల్ డియో దర్శకత్వంలో తెరకెక్కిన్న సినిమా డెకాయిట్. ఇందులో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించారు. ఈ సినిమా ఏప్రిల్ 10న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ మృణాల్ ఠాకూర్ మీడియాతో జరిపిన చిట్ చాట్ విశేషాలు ... డెకాయిట్ సినిమాలో సరస్వతి క్యారెక్టర్ చాలా డిఫికల్ట్. ఒక యాక్టర్‌కు ఛాలెంజ్ ఉన్న క్యారెక్టర్ చేయడం ఎప్పుడూ ఆనందాన్ని ఇస్తుంది. సరస్వతి క్యారెక్టర్ చేయడం నాకు చాలా సంతోషాన్ని ఇచ్చింది.నా కెరీర్‌లో ఇది చాలా డిఫరెంట్ రోల్. ఇప్పటివరకు నేను చేయని కొత్త బ్యానర్ ఇది. ఈ సినిమాలో కొన్ని స్టంట్స్ కూడా చేశాను. చేజింగ్ సన్నివేశాలు, డ్రైవింగ్ సీన్స్ చాలా ఎంజాయ్ చేశాను. సీతారామం, హాయ్ నాన్న, ఫ్యామిలీ స్టార్ చిత్రాలతో తెలుగు ఆడియన్స్ నన్ను ఒక తెలుగు అమ్మాయి లాగా అంగీకరించారు.

## 'గాయపడ్డ సింహం'లో జె.డి చక్రవర్తి



ప్రముఖ నటుడు కమల్ హాసన్ యాక్టింగ్ ముందు మనం ఆయన కాళ్ళ గూటికి కూడా సరిపోము. గాయపడ్డ సింహం సినిమాలో నేను చేసిన రోల్ బహుశా కమల్ హాస్సన్ కూడా చేసి ఉండదు. ఆయనకు లేని రాని అదృష్టం నాకు వచ్చింది. ఈ రోల్ చెయ్యడం నిజంగా నా అదృష్టం అని నటుడు జె.డి చక్రవర్తి వ్యాఖ్యానించారు.

గాయపడ్డ సింహం సినిమాలో అత్యంత కీలకమైన రోల్ పోషించిన జెడి చక్రవర్తికి సంబంధించిన టీజర్‌ను ప్రసాద్ ల్యాబ్‌లో విడుదల చేశారు.

ఈ సందర్భంగా జె.డి చక్రవర్తి మాట్లాడుతూ ఇంతవరకు తాను చేసిన పాత్రల్లో ఇది మాత్రం చాలా డిఫరెంట్ రోల్ అని అన్నారు. ఒక్కో క్యారెక్టర్‌కు ఒక్కో ప్రత్యేకత ఉంటుందని చెప్పారు. పవన్ సాదినేనితో ఇంతకు ముందు చేసిన దయ సినిమా కంటే కూడా ఈ క్యారెక్టర్ చాలా గొప్పగా ఉంటుందని చెప్పారు. ఈ క్యారెక్టర్‌లో వేరియేషన్స్ ఉంటాయి. నిర్మాత భాను కిరణ్ ప్రతాప కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 'విచిత్ర' ఫస్ట్ లుక్ విడుదల




సిస్ ఫిలిమ్స్ బ్యానర్‌పై సైఫుద్దీన్ మాలిక్ దర్శకుడిగా నిర్మాతగా రూపొందించిన 'విచిత్ర' సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ దర్శకుల సంఘం అధ్యక్షులు వి.ఎన్ ఆదిత్య చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దర్శకుడు, నిర్మాత సైఫుద్దీన్ మాలిక్ మాట్లాడుతూ పోస్టర్ రిలీజ్‌కు విచ్చేసిన దర్శకులు వి.ఎన్ ఆదిత్యకి ప్రత్యేక ధన్యవాదాలు, మా విచిత్ర సినీమా చాలా బాగా వచ్చింది..వచ్చే నెల ప్రేక్షకుల ముందుకు వస్తుంది అని చెప్పారు. దర్శకులు వి.ఎఎన్ ఆదిత్య మాట్లాడుతూ విచిత్ర సినిమా టైటిల్ చాలా ఇంట్రెస్ట్‌గా ఉంది ..ఇంతకు ముందే ట్రయిలర్ చూసాను చాలా బాగుంది..ధనుంజయ్ రావ్ ఇలపండ లాంటి టెక్నీషియన్ పెట్టుకొని అద్భుతంగా తెరకెక్కించారని అన్నారు. జ్యోతి అపూర్వజ్, రవి , శ్రేయ తివారి, బేబీ శ్రీ హర్షిణి, రవి ప్రకాష్, సూర్య, ఛత్రపతికి శేఖర్, జబర్దస్త్ ఉద్ధండులు అప్పారావు, త్రినాథ్, సత్తిపండు, బాబీ తదితరులు నటించారు.

## ప్రజలకు సుస్థిరమైన జీవనోపాధిని కల్పించడంలో

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం: ఈ.టి.నరసింహ

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ప్రజలకు స్థిరమైన జీవనోపాధిని కల్పించడంలో, జీవన నాణ్యతను మెరుగుపర్చడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ.టి.నరసింహ విమర్శించారు. సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు 'ఇంటింటికి సిపిఐ' కార్యక్రమాన్ని సోమవారం హైదరాబాద్ ఐఎస్ సదన్ డివిజన్‌లో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి ప్రజల నుంచి విరాళాలను సేకరించారు. సందర్భంగా ఈ.టి.నరసింహ మాట్లాడుతూ హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలలో సిపిఐ అనేక భూపోరాటాలు చేసి ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇప్పించిందని, సిపిఐతో పాటు పార్టీ అగ్ర నేతల పేర్లతో చాలా బస్తీలు, కాలనీలు వెలిశాయని గుర్తు చేశారు. ప్రజాసమస్యలపై సిపిఐ నిరంతరం పోరాటాలు చేస్తూనే ఉంటుందని తెలిపారు.




ప్రజల హక్కులను కాలరాసే, మత సామరస్యాన్ని దెబ్బతీసే పార్టీల కుట్రలను భగ్నం చేయాలని అన్నారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, లౌకికవాదం రక్షణ కోసం పీడన, దోపిడీ లేని సామ్యవాద సమాజ స్థాపన కోసం చేస్తున్న సిపిఐ పోరాటాలలో ప్రజలు భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.ఛాయాదేవి, సిపిఐ హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కమతం యాదగిరి, కౌన్సిల్ సభ్యులు శక్రి బాయి, మహ్మద్, చెట్టుకింది శ్రీనివాస్, కళ్యాణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో

# మంత్రి శ్రీధర్‌బాబు సుడిగాలి పర్యటన



**ప్రజాపక్షం/హైదరాబాద్:**కేరళ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ మంతి శ్రీధర్‌బాబు సోమవారం సుడిగాలి పర్యటన చేశారు. ఎర్నాకులం, త్రిస్సూర్ జిల్లాల్లో ఎఐసిసి ఇన్‌ఛార్జిగా అక్కడి కాంగ్రెస్ అభ్యర్థులకు ప్రచారం నిర్వహించారు. బూత్ లేవల్ ఇన్‌ఛార్జిలతో వరుస సమావేశాలు నిర్వహిస్తూ శ్రేణులను ఉత్తేజపర్చడంలో గత వారం రోజులుగా శ్రీధర్‌బాబు కేరళంలో బిజిబిజిగా ఉన్నారు. కేరళం రాష్ట్రంలోని త్రిస్సూర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో శ్రీధర్ బాబుతో నాగపూర్ పశ్చిమ ఎమ్మెల్సీ వికాస్ ఠాక్రే , త్రిస్సూర్ డిసిసి అధ్యక్షుడు జోసెఫ్ తాజెట్ లను సైతం కలిశారు.కోచ్చిలో ఇందిరా క్యాంటీన్ ను సందర్శించిన మంత్రి శ్రీధర్ బాబుకు క్యాంటిన్ నిర్వాహకులు, స్థానిక కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు సాదరంగా స్వాగతం పలికారు.

# కోహెడ పండ్ల మార్కెట్‌పై బిఆర్‌ఎస్ నాయకులది దుష్ప్రచారం

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ప్రజాపక్షం/హైదరాబాద్:**కోహెడ ఫ్రూట్ మార్కెట్ భూముల అంశంపై మాజీ మంత్రి హరీశ్ రావు చేసిన ఆరోపణలు పూర్తిగా అసత్యమని, రాజకీయ స్వార్థం కోసం రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకుంటోందని మంత్రి తెలిపారు. కోహెడలో ప్రతిపాదిత ఫ్రూట్ మార్కెట్‌కు సంబంధించిన భూములను అమ్మే ఎలాంటి నిర్ణయం ప్రభుత్వం తీసుకోలేదని స్పష్టం చేశారు. అంతర్జాతీయ ప్రమాణాలతో అన్ని ఆధునిక సదుపాయాలతో మార్కెట్ నిర్మాణానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోబోమని అన్నారు. ఈ మార్కెట్ అభివృద్ధికి రూ.



3087 కోట్ల అంచనా వ్యయంతో సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డిపిఆర్) సిద్ధం చేశామని, గత బిఆర్‌ఎస్ ప్రభుత్వ కాలంలో అది కేవలం రూ. 399.96 కోట్లకు మాత్రమే పరిమితమైందని గుర్తు చేశారు. 2011లో కాంగ్రెస్ ప్రభుత్వం కోహెడలో సర్వే నంబర్లు 507/2, 548/2లలో ఉన్న 178.09 ఎకరాల భూమిని పండ్ల మార్కెట్ కోసం కేటాయించినప్పటికీ, గత పదేళ్లలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి చేయలేదని మంత్రి విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కోహెడ మార్కెట్‌ను సమీకృతంగా, అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయడానికి చర్యలు ప్రారంభించిందన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడం, పండ్ల సాగును ప్రోత్సహించడం, అంతర్జాతీయ మార్కెట్లతో అనుసంధానం కల్పించడం – ఇవే ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

## ప్రైవేటు మెడికల్ కళాశాల అక్రమ

# అధిక ఫీజు వసూళ్ళను అరికట్టాలి: జాన్‌వెస్లీ

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్రంలోని ప్రైవేటు మెడికల్ కాలేజీలలో యాజమాన్యాల అక్రమ అధిక ఫీజు వసూళ్ళను ప్రభుత్వం అరికట్టాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు. ప్రైవేటు మెడికల్ కాలేజీలలో విద్యార్థుల నుండి నాలుగున్నర ఏళ్లకు బదులుగా 5ఏళ్లకుగాను అక్రమంగా 2091 మంది బి కేటగిరీ విద్యార్థుల నుండి రూ. 11.50 లక్షలు , 872 మంది సి కేటగిరీకి చెందిన విద్యార్థుల నుండి రూ.26 లక్షల వరకు అధిక ఫీజులు వసూలు చేయడం ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులపై రూ.209 కోట్ల రూపాయల అదనపు భారాన్ని మోపాయన్నారు. కెఎన్ఆర్ఎహెచ్ఎస్ రిజిస్ట్రార్ ప్రైవేటు మెడికల్ కాలేజీల ప్రిన్సిపాల్స్ అధిక ఫీజులు వసూలు చేయరాదని సర్క్యులర్ జారీ చేసినా, ప్రయివేటు యాజమాన్యాలు ఏమాత్రం ఖాతరు చేయకుండా పైగా విద్యార్థులను మార్కులు తక్కువగా వేసి ఫెయిల్ చేస్తామని బెదిరిస్తున్నట్లు సమాచారముందన్నారు. రాజకీయ పలుకుబడిన ఉన్న ప్రైవేటు మెడికల్ కాలేజీ యాజమాన్యాలకు తమ రాజకీయ ప్రాబల్యంతో, అధికార పార్టీ అండదండలతో బెదిరింపులకు దిగుతున్నారని, ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకున్ని అక్రమ ఫీజు వసూళ్ల దందాను అరికట్టాలనిజాన్‌వెస్లీ డిమాండ్ చేశారు.

## ఉరిశిక్ష

(మొదటి పేజీ తరువాయి)

ఆగ్రహావేశాలకు దారితీశాయి. వ్యాపార సంఘాలు స్వచ్ఛందంగా షాపులు మూసివేసి పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టాయి.

**సిబిఐ విచారణ**

ఈ కేసుపై సుమోటోగా విచారణ చేపట్టిన మద్రాస్ హైకోర్టు దర్యాప్తు చేపట్టాలని సిబిఐని ఆదేశించింది. ఆనాటి సత్తాంకుళం ఇన్‌స్పెక్టర్ శ్రీధర్, సబ్ ఇన్‌స్పెక్టర్లు బాలకృష్ణన్, రఘు గణేశ్‌లతో సహా మొత్తం 10 మంది పోలీసులపై సిబిఐ కేసు నమోదు చేసింది. విచారణ సమయంలో ఒక పోలీసు అధికారి కొవిడ్ కారణంగా మృతిచెందారు. బాధితులు లాక్‌డౌన్ నిబంధనలను ఉల్లంఘించలేదని, వారిపై పోలీసులు తప్పుడు కేసు నమోదు చేశారని సిబిఐ దర్యాప్తులో తేలింది. బాధితుల గాయాల నుంచి కారుతున్న రక్తాన్ని వారితోనే తుడిపించినట్లు విచారణలో వెల్లడైంది. 2020 సెప్టెంబరులో సిబిఐ ఛార్జిషీట్ దాఖలు చేసింది. 2022లో అదనపు ఛార్జిషీట్‌ను కోర్టుకు సమర్పించింది. తొలుత రాష్ట్ర పోలీసులు ఈ కేసును విచారణ చేశారు. అనంతరం హైకోర్టు ఆదేశాల మేరకు ఈ కేసును సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ)కు బదిలీ చేశారు. సిబిఐ అధికారులు సమగ్ర విచారణ జరిపి 2500 పేజీల ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. మధురై జిల్లా మొదటి అదనపు సెషన్స్ కోర్టులో ఐదేళ్లకు పైగా ఈ కేసు విచారణ జరిగింది. వాటి ఆధారంగా దర్యాప్తు చేపట్టిన మధురై జిల్లా కోర్టు గతనెల 23న 9 మంది పోలీసులను దోషులుగా తేల్చింది. శిక్ష వివరాలను మార్చి 30న వెల్లడిస్తామని హైకోర్టు తెలిపింది. అయితే మార్చి 30న విచారణ సందర్భంగా, దోషులకు విధించాల్సిన శిక్షపై నివేదికలు సమర్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను న్యాయమూర్తి ఆదేశించారు. కాగా, ఏప్రిల్ 2న సిబిఐ తన వాదనలు వినిపిస్తూ దోషులకు మరణశిక్ష విధించాలని కోరింది. జయరాజ్, బెనిక్స్ కుటుంబ సభ్యులు కూడా దోషులకు మరణశిక్ష లేదా డబుల్ లైఫ్ ఇంప్రిజన్‌మెంట్ (జీవిత ఖైదు) వంటి కఠిన శిక్ష వేయాలని విన్నవించారు. దీంతో న్యాయమూర్తి ముత్తుకుమారన్ ఈ రోజు( ఏప్రిల్ 6న) నిందితులైన తొమ్మిది మంది పోలీసులను దోషులుగా నిర్ధరిస్తూ తీర్పునిచ్చారు. వాస్తవానికి మొత్తం 10 మంది పోలీసులపై హత్య కేసు నమోదు కాగా, వారిలో ఎస్ఎస్ఐ పాల్‌దురై కొవిడ్19తో మరణించారు. మిగిలిన 9 మందిపై మధురై కోర్టు తాజాగా మరణశిక్ష విధించింది.

**ఇలాంటి కష్టం మరెవరికీ రాకూడదు!**

బాధితుల కుటుంబ సభ్యురాలైన పెర్సీ కోర్టు తీర్పుపై హర్షం వ్యక్తం చేశారు. 'ఈ కేసులో కోర్టు మాకు న్యాయం చేసింది. మేము న్యాయస్థానంపై పూర్తి నమ్మకంతో ఉన్నాం. ఇకపై మేము అనుభవించినటువంటి బాధను మరెవరూ అనుభవించకూడదు. ఇందుకోసమే మేము ఇంతకాలం పోరాడాం. ఇలాంటి ఘటనలు మరెప్పుడూ పునరావృతం కావని మేము ఆశిస్తున్నాం' అని అన్నారు.

## చీకట్లో ఉంచారు

(మొదటి పేజీ తరువాయి)

అవసరం అని ఆయన నొక్కి చెప్పారు. 'మెరుగైన భవిష్యత్తును నిర్మించుకోవడానికి మన డేటాను సొంతం చేసుకుని దానిని ఉపయోగించుకునే హక్కు మనకు ఉంది' అని గాంధీ అన్నారు. ఏప్రిల్ 1న లోక్‌సభలో ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిని అడిగిన తన ప్రశ్నోత్తరాలలో, డిజిటల్ వాణిజ్యానికి అడ్డంకులను తగ్గించడానికి అమెరికాభారత సంయుక్త ప్రకటన కింద ప్రభుత్వం ఇచ్చిన హామీని డేటా స్థానికీకరణ నియమాలు, సరిహద్దు డేటా నిబంధనలు, విస్తృత డిజిటల్ ఫ్రేమ్ వర్క్‌తో ఏ విధంగా సమన్వయం చేస్తుందని ఆయన ప్రశ్నించారు. ఆ ప్రకటనకు తన లిఖిత పూర్వక సమాధానంలో ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ సహాయమంత్రి జితిన్ ప్రసాద మాట్లాడుతూ 20242025 ఆర్థిక సంవత్సరంలో 280 బిలియన్ డాలర్లకు పైగా ఆదాయం, 225 బిలియన్ డాలర్ల ఎగుమతులతో శక్తివంతమైన ఐటి పర్యావరణ వ్యవస్థను కలిగి ఉందన్నారు. ఇది 60లక్షల మందికి పైగా ఉపాధిని కలిగిస్తోందని, అందువల్ల డిజిటల్ రవాణా భారతదేశ ఆర్థిక వ్యవస్థలలో ఒక ముఖ్యమైన భాగమని ఆయన చెప్పారు. ఒప్పందాల ద్వారా భారత్ మార్కెట్ ప్రాప్యతను పొందుతూనే, తన ప్రయోజనాలను సమర్థవంతంగా కాపాడుకుందని జితిన్ ప్రసాద తెలిపారు. భారతదేశం అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను ప్రోత్సహించడం, సరిహద్దు సహకారాన్ని పెంపొందించడం మధ్య జాగ్రత్తగా సమతుల్యం పాటిస్తూనే డేటా పాలనలో తన నియంత్రణ స్వయం ప్రతిపత్తిని కాపాడుకుందని మంత్రి వివరించారు.

## బేస్ క్యాంపుకు

(మొదటి పేజీ తరువాయి)

సైకిల్ తొక్కారు. సాధారణంగా ట్రెక్కింగ్ చేసేవారికే సవాలుగా నిలిచే ఈ మార్గంలో... సైకిల్ తొక్కుతూ... వీలుకాని చోట సైకిల్‌ను భుజాన మోస్తూ ఆమె సాగించిన ప్రయాణం... భారతీయ మహిళా శక్తికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది. ఈ ప్రయాణం దివ్య సింగ్‌కి అంత సాఫీగా సాగలేదు. కొన్ని చోట్ల కొండ చరియలు విరిగిపడి దారులు మూసుకుపోయాయి. అయినా వెరువక తన సైకిల్‌ను భుజాన వేసుకుని నడుస్తూ ముందుకు సాగింది. అకుంఠిత దీక్ష, అంకితభావంతో చివరకు తాను అనుకున్న లక్ష్యాన్ని సాధించింది. సుమారు 5,364 మీటర్ల ఎత్తులో ఉన్న ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌కు చేరుకోవడమే చాలా మంది సాహస యాత్రికులకు ఒక సవాలుతో కూడిన యాత్ర. అలాంటిది సైకిల్‌పై ఆ మార్గాన్ని అధిగమించిన దివ్య సింగ్ ప్రతిభను చూసి నెటిజన్లు, సాహస క్రీడాకారులు ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. భారతీయ మహిళా శక్తిని ప్రపంచ దేశాల ముందు మరోసారి చాటిచెప్పిన ఈమె ప్రయాణం ఎంతో మంది యువతకు స్ఫూర్తినిస్తోంది.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Plot No 302, Venkata Sai Towers, Nehrunagar, KHAMMAM 507 002 Telangana State. RNI TELTEL /2018/76759, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com